
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

మణిపు
నాట్యా

16.12.'59.2




10 వ తేది విడుదల
ఆంధ్రప్రదేశ్ అంతటా
హనుమాన్ పాతాళవిజయం
(అహి మహిరావణుల వధ)
తెలుగు
ఆఖరు ఘట్టం
గేవాకలర్‌లో
మాటలు పాటలు
శ్రీశ్రీ
డైరెక్షన్
బాబూభాయ్ మిస్త్రీ
మ్యూజిక్
విజయభాస్కర్
వాడియా బ్రదర్స్ ప్రొడక్షన్స్ చిత్రం
STUDIO
FLOODLIGHT
ఆంధ్రా, సీడెడ్... పూర్ణా రిలీజ్... నైజాం... చిత్రా రిలీజ్...

ఆంధ్రపత్రిక
వారపత్రిక

Founder
K. Nageswara Rao

[illegible]

16-12-59
బుధవారం

వికారి మార్గశిర బహుళ [illegible]

★

విలంబి [illegible]
సంవత్సర [illegible]

★

ఆంధ్రపత్రిక కార్యాలయం
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'మొదటి ఉత్తరం'—చిత్రకారుడు : బాపు.

ఉత్తరాలు

(క) విట్‌మన్ పద్యం

అయ్యా,

ప్రెసిడెంటు ఐసెన్ హోవర్ గారికి వ్రాయ్యా "ఎ పోయెట్ టు ఇండియా" వ్రాసిన వాల్ట్ విట్ మన్ [illegible] భారతీయ [illegible] [illegible] ప్రతిధ్వనిస్తుంది [illegible] "ఎ పోయెట్ టు ఇండియా" [illegible] [illegible] [illegible]

[illegible]

* * *

విట్‌మన్ వ్రాసింది పద్యం. [illegible] వ్రాసింది వచనం. రెంటికీ [illegible]

* * *

ప్రాజెక్టులు-పరిశ్రమలు

'ప్రాజెక్టులు-పరిశ్రమలు' (2-12-59) అన్న వ్యాసం చాలా విజ్ఞానదాయకంగాను ఆహ్లాదకరంగాను ఉంది. మన దేశంలోని ప్రాజెక్టులను గురించి పరిశ్రమలను గురించి సులభశైలిలో అద్భుతంగా వ్రాసేరు. ఇటువంటి విజ్ఞాన వ్యాసాలు ఆంధ్రపత్రికలో ప్రచురించబడితే, పత్రిక చాలా ప్రయోజనకారి కాగలదు.

వి. [illegible]
[illegible]

స్వరలహరి

స్వరలహరి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎందరో [illegible] [illegible] గూడ పరిచయం చేస్తారని ఆశిస్తాను.

అంబటి [illegible]
[illegible]
[illegible]

● తెలుగుదనం ఉట్టిపడుతుంది మరి!

బి. ఎన్. రెడ్డి

వారం వారం ఎదురు చూస్తున్న బి. యన్. రెడ్డి గారిని గురించిన వ్యాసభాగం ఇన్నాళ్లకు వచ్చింది. కాని బొమ్మ ఉన్నంత అద్భుతంగా లేదు వ్యాసభాగం. చలనచిత్ర దర్శకత్వంలో, రచనలో, కవిత్వంలో, శిల్పంలో, సంగీతంలో, నటనలో, నాట్యశాస్త్రంలో యీయన పాండిత్యం ఇండియాలో ఎంతెవరూ చూపినట్లు కనబడదు. మానవత్వపు గొప్పదనం చూపటంలో యీయన పట్టిన శిల్పాన్ని ఎవరూ ప్రయత్నించలేరు కూడా.

ఎ. కె. ఆచారి, ఖరగ్‌పూరు.

తెలుగు వెలుగులు

తెలుగు వెలుగులు శీర్షిక చాల బాగున్నది. కాని (18-11-59) చంద్రమౌళి గారిని గురించి వ్రాసిన దానిలో విమర్శ లేకపోయినది. తెలుగు వెలుగులు అని పేరుపెట్టి ఆయా వ్యక్తులను విమర్శించ దగినది ఏమీ రాయలేదు.

వి. శాస్త్రి, భువనేశ్వరం

(65 వ పేజీ చూడండి)

పదేళ్లునిండిన రాజ్యాంగం

గురజాడ వర్ధంతి సభలు

సెక్రటేరియట్ భవనంలో గతవారం ఒక విచిత్రమైన సమావేశం జరిగింది నవంబర్ 26 వ తేదీకి రాజ్యాంగాన్ని రాజ్యాంగసభ ఆమోదించి పదేళ్లు బంది కనుక, ఒక చక్కని ఉత్సవం ఏర్పాటుచేశారు లా శాఖ కార్యదర్శి శ్రీ సూర్యనారాయణస్వామి

రాజ్యాంగానికీ ఎక్కడ కోసం వస్తుందో అన్నట్లు 'ఆంధ్రమాత' ను ఒత్తులు పలకకుండా ఇద్దరమ్మాయిలు ప్రార్థించేసిన తరువాత కార్యక్రమం ప్రారంభమైంది శ్రీ స్వామి ప్రాథమిక హక్కుల్ని గురించి ప్రసంగించారు ఇంకా చాలా చెప్పాగ శ్రీయుతులు కె వి రంగారెడ్డి, అయ్యదేవర మాడపాటి న్యాయమూర్తి శ్రీ ఉమామహేశం, అడ్వకేట్ జనరల్ శ్రీ నరస రాజు ప్రసంగించారు

తాము చెప్పదలచుకున్న విషయం గీటు దాటకుండా, చక్కగా స్పష్టంగా మాటాడినవారు శ్రీ ఉమామహేశం 'కేసులుతొందరగా పరిష్కరించాలంటూంటారు. ఇట్టి ప్రకటనల వల్ల చాలా ప్రమాదాలకు అవకాశం ఉంది రెండుపక్షాల వాదనలు పూర్తిగా విని, న్యాయం చేయడం న్యాయమూర్తుల విధి అలక్ష్యంగా న్యాయ నిర్ణయం కొన్ని పరిస్థితుల్లో అన్యాయానికే దారి తీసినా, తొందరపాటు తగదు' అన్నారు న్యాయమూర్తి. న్యాయమూర్తులు సభల్లో, సమావేశాల్లో, క్లబ్బుల్లో తిరగడం మంచిది కాదని అన్నారు శ్రీ ఉమామహేశం.

వారు అభిప్రాయాన్ని వెలిబుచ్చిన అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించడం కష్టం. రాజకీయవాదులతోను, వ్యాపారస్తులతోను భుజాలు రాసుకు తిరగడం మంచిది కాకపోయినా దూరంగా కూచుంటే సంఘంలోని పరిణామాలకే దూరం ఐపోతారు న్యాయమూర్తులు (ఈ సువ్యనే ఒక గావ్యరింలో పదవీ స్వీకారం చేసిన న్యాయమూర్తి తొలినాటి స్వాగత సమావేశంలో తమ నా పదవికి సూచించిన ముఖ్యమంత్రికీ, ప్రధాన కార్యదర్శికీ ధన్యవాదాలు తెలిపారు!)

రాజ్యాంగానికి పదేళ్ళు నిండకుండానే ఎన్నిమార్లు శస్త్రచికిత్స జరిగిందో, వివరంగా ఆంగ్లభాషలో అడ్వకేట్ జనరల్ వివరించారు. శ్రీ నరసరాజు క్లిష్టమైన భావాలు సరళమైన భాషలోనికి అనువదించి, సదస్యులకు ఆహ్లాదం చేకూర్చగల కొద్దిమందిలో ఒకరు. మరో సమావేశంలో, వారు చేసిన ఉపన్యాసాన్ని వచ్చేవారం ప్రస్తావిద్దాం

సమావేశం 'జనగణమన అధినాయక జయహే' అన్న జాతీయ గీతాలాపనతో అంతమైంది.

నీళ్ళకార్పే శాఖ

రాజధాని పౌరుల్ని ముప్పతిప్పలూ పెట్టి, [హిమాయత్ సాగరాది] మూడు చెరువుల నీళ్లు త్రాగించే వాటర్ వర్క్స్ శాఖ కొన్ని నెలలక్రితం ఒక ప్రకటన చేసింది ఫలానా ఫలానా వీధుల్లో అంతా బాగుచేశాం, ఇదివరకు అక్కడ ఇరవైనాలుగు గంటలు నీళ్లు వచ్చేవి, ఇప్పుడు పొద్దున్న, సాయంత్రం మాత్రం నీళ్లు వస్తాయ్, ఖబడ్దార్!'' అంటూ.

ఈ ప్రకటన చదివిన ఆ వీధుల్లో వాళ్ళంతా, వీధుల్లో వరసగా నిలబడి బావురుమని ఏడ్చారంటే, మనం ఆశ్చర్యపడకూడదు. మనంకూడా కన్నీరు కారుస్తూ 'మా వీధుల్లో పైపు లైను బాగుచెయ్యొద్దంటే, మా వీధుల్లో వద్దు' అని మహజర్లు పెట్టుకున్నారంటే, మనం ఆశ్చర్యపడకూడదు. పడకండి, మరి!

ఒడీచావడీ పోలీస్ స్టేషనుకు ఎదురుగా ఉన్న సందులో ఉన్న ఒక పైపు రోడ్డు పక్కన నిలబడి, రాత్రింబవళ్ళు కంటికి మంటికి ఏకధారగా ఏడుస్తూంటుంది. ఈ





అఖిలభారత కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ పదవి నలంకరించిన తెలుగువారిలో ఈయన మూడవవారు

మూడేళ్లుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వుండి, కాంగ్రెసు సంస్థకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో అధికార త్యాగం చేస్తున్నారు శ్రీ రెడ్డి. 1951 లో కూడా ఇలాగే మంత్రి పదవి వదలి ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులైనారు

కాంగ్రెసు అధ్యక్ష పదవికి పోటీ చేసిన మరి ముగ్గురు - శ్రీ సేఠ్ గోవిందదాస్, మహేంద్ర మోహన్ చౌదరి, శ్రీ హాను మంతయ్యగారలు తమ అభ్యర్థిత్వాలు ఉపసంహరించుకోగా, శ్రీ సంజీవ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

...న్నాయిలు లేవు ఇంటికి వస్తుందిట మన ఫ్లారికి టపాబంట్రోతు అవి తేటయ్యా అని పట్టుకు బయల్దేరేసరికి—"

"భళ్ ఏమిటే అపోకిరీ మాటలూ నువ్వూను, నాన్నతో చెబుతా" అంది భానుమతి.

"మిగతాదికూడా వినేసి అంతా ఒకసారి చెప్పెయ్యి—ఏం. వాడు బయల్దేరేసరికి పదిన్నరట. తరవాత దారిలో ఒకప్పు కాఫీ తాగి కోర్టుకెళ్ళేసరికి పదిమ్ముప్పావు అంచేత పాప నిన్ను కాలేజీకి సెలవుపెట్టి—అబ్బా-పోజనొక్క ప్రావేం-సెలవుపెట్టి గుమ్మంలో కూచోమన్నాడు—ఈ సావిట్లో కాదట—వరండాలో అయితే నీమీద ఎండపడి అతని బుగ్గలు కందిపోతాయట—అమ్మో! అమ్మో! ఇటు చూడు ఇది నన్ను రక్క—పుట్టినరోజు కానుక పంపిస్తున్నాట్ట. నువ్వు తప్పకుండా టపావేళకి ఇంటిదగ్గర ఉండాలని చెప్తున్నాడు నాకేం" అంది ఇందిర.

పావుగంట తరవాత ఇల్లంతా రాజకీయ పార్టీల లోపాయకారి మీటింగులా గంద్రగోళం అయిపోయింది. అందరూ తలో రకంగా ఊహాగానసభలు చేసేస్తున్నారు— కానుక ఏమైవుంటుందీ అని.

"కొంపదీసి తనే తలుదిగిరాడుగదా—" అన్నాడు గృహయజమాని ఇల్లాలి కేసి ఓరకంగా ఓరకంట చూసి.

భానుమతి,పండడి ఇవతలకు జరిగి మెల్లిగా అవతలకు జారుకుని తనగదిలోకివెళ్ళి పడుకుని తేపిల్లలా ఏడ్చేసింది. ఇంట్లోజనం సర్ది చాలించారు.

* * *

"రేపు సెలవుపెట్టవే అమ్మాయి నీ పుట్టిన రోజుగదా"అని డిసెంబరు 13న అమ్మయూ కీగా ధైర్యం చెప్పినమీదట భానుమతి సిగ్గుతగ్గించుకు తమాయించుకుసరేననబోయినా చేసింది.

ఆయన పుట్టినరోజు కానుక అన్నాడు గాని ఏ పుట్టినరోజుకో తెలీలేదు తను పుట్టిన తేదీ 14, వాడిది 15

సాధారణంగా బర్త్ డే ప్రెజెంట్ అనేది పుట్టినరోజు చేసకునే వాళ్లిస్తారా; వాళ్ళకి అందరూ ఇస్తారాఅని సందేహం వచ్చింది. సమాధానం తెలిసినా, సందేహం తీరలేదు. ఏకాంతికంగాఅని దూసింది రాత్రి భోజనాలవేళ

"ఏమైనవ్వా నువ్వు 14 న పుడితే అతను 15 న పుట్టాడు మరి నీకన్న నీమొగుడే ఓ రోజు చిన్నవాడుగాదా అసలు-చిన్నవాళ్ళు పెద్దవాళ్ళకి—"



ముఖపత్ర చిత్రం

"నేను వాసంగతి కాదుఅడుగుతా." అంది భానుమతి చిరాగ్గా.

14 వ తేదీ ఉదయం 9 వరకూ భానుమతికి సెలవు సమస్య తీరలేదు. మర్నాడు—ఆయన పుట్టినరోజని సెలవుపెడితే ఇంట్లో అంతా ఏడపించేస్తారు. పెట్టకపోతే—తీరా ఆ రోజే నే ఓపా వాడొచ్చి పిలిస్తే? 14 న సెలవుపెట్టినా ఏమీ రాకపోతే 15 న తప్పకుండా పెట్టాలి భానుమతికి చిరాకేసింది ఇంత అస్పష్టంగా కబుర్లుపెడితే ఎలాగ? అని.

9.45 వరకు ఇందిర రాయబారులా హైరాణపెట్టి, పడి, కాలేజీకి బయల్దేరి "నువ్వూ పద"అంది.

అప్పుడు హఠాత్తుగా జ్ఞాపకం వచ్చింది భానుమతికి-రికార్డుబుక్కు కనబడటంలేదని.

"నేను వెతికిపెడతాను నువ్వెళ్ళు అది దొరక్కపోతేరాను పదిన్నరదాకా చూచి దొరకపోతే లీవు లెటరు ఇచ్చెయ్యి" అంది సాధ్యమైనంత గంభీరంగా

"సెభాష్ బ్రైట్ స్టూడెంట్ వని ఊరికే అన్నారా నిన్ను" అంటూ బయల్దేరింది ఇందిర.

పదినిముషాలపాటు పరధ్యానంగా కూర్చున్న మీదట ఉలిక్కిపడి లేచింది భానుమతి ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. పంపక్కా వచ్చినప్పుడు ఆయన తనతో "పుట్టిన రోజునాడు నీకో కానుక వస్తుంది. కాలేజీ పిల్లవి అయితే అయ్యావుగాని ఆ రోజున కాళ్ళకు పట్టాలూ, మీ అమ్మనడిగి తీసుకుని జడలో నాగరమూ పెట్టుకో తలంటుకుని ఇవాళ మల్లె పెద్ద కుంకుమబొట్టు పెట్టి అలికేసి కాటికకూడా అందంగా పెరిపేసుకుర రెడీగా ఉండు" అన్నారు. ఆ వేళ ఇంది సందిదంతా. లేకపోతే నిన్న దానికి హఠాత్తుగా ఎలా తెలిసిందది? ఎవరూ అడగలేదు. నీకెవరు చెప్పారే అంటే నే మన్నా ఉత్తరం రాశాడా అని అదే బుకాయించి పారేసి అల్లరి పెట్టింది.

* * *

"అదేమిటి నీలోనవ్వు నవ్వుకుంటున్నావు ఎవరన్నా నవ్విపోయ్యేరునవ్వు నాలుగందాల చేటట"

భానుమతి జవాబు చెప్పకుండా, మాట మార్చి అమ్మనడిగి నాగరం తీసుకుంది. పట్టాలు పెట్టుకుంది

పోస్టుమన్ నోరెత్తి పిలవబోయేలోగానే "నేనే" అంటూ అతనిచేతులో ఉన్నది లాక్కుని పరుగెత్తింది భానుమతి

తలుపువేసి,స్థిమితపడి ఆయాసం తీర్చుకుని నెమ్మదిగా నాస్త్రిక్తంగా కవరు చింపుతూ ఉండగా తల్లిమాట వినబడింది సావిట్లోంచి "వచ్చామే ఇంకా, చిన్నది కాలేజీకిపోబట్టి బతికాం" అని.

కవరు చింపి ఉత్తరంతీసి మడతవిప్పిన తరవాత భానుమతి ఒళ్ళు ఝల్లుమంది పుట్టిన రోజు కానుకకి బంగీలేవి రాలేదనీ, వచ్చినది ఉత్తరమనీ అప్పుడే గ్రహించిందినూతన్యబుద్ధి కాబట్టి.

అది ఆమెకు లేక లేకవచ్చిన మొదటిలేఖ. అంతకుముందు మాటాడ్డమేగాని ఆయన ఉత్తరాలు ఎన్నడూ రాయలేదు-పెళ్ళయి ఏడాదికావచ్చినా.

చదవబోయేముందు చుట్టూఓసారి చూసుకొని, నెమ్మదిగా భయంగా చూపులు మొదటివాక్యంమీద నిలిపింది...

ఆమె చూపు రెండోవాక్యంమీదికి సాగి మూడోపంక్తిలోకి జారిన తరువాత ఆమె చెంపలలో వెలగబోయే కెంపుల కాంతి రంగులలో ఇముడకపోవచ్చు; వాక్యాలలో అమరకపోవచ్చు మనం ఒప్పుకున్నామనినా భానుమతి భర్త నమ్మకం అదే అందుకే చిత్రకారుడు 'బాపు' ఓ క్షణం ముందరే, తొలి వాక్యం చూడగానే తొలి మందహాసం వెలిగే క్షణాన్నే బొమ్మ వేయడానికి శుభముహూర్తంగా ఎన్నుకున్నాడు. ★

★ రాజధాని కబుర్లు ★

దుఃఖం నిరంతరం పంచుకు బాధపడే నీటి గొట్టాలు నగరమంతా మీకు కనుపిస్తూనే ఉంటాయ్. బాటసారులు—బాటసారులు అనుకూడదు. రోడ్లు నీళ్ళమయమై పోతున్నప్పుడు, అవి 'బాటలు' ఎలా ఔతాయ్? 'నదీపారులు' కొందరు ఈ నల్లలు బంధు చేయాలని యత్నించకపోలేదు కాని, వాటి వల్ల ప్రయోజనం లేకపోయింది.

ఆ వీధుల్లో వాళ్ళ అధికారులకు మహాజరు పెట్టుకుందామంటే-ఒకవేళ అధికార్లు వచ్చి ప్రవిధంగా 'బాగు' చేస్తారేమోనని భయం. బాగెంబాగు? బాగు బాగు!

రాజధాని నగరం జనాభా బలిచక్రవర్తి

(55-వ పేజీ చూడండి)

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

పార్లమెంటుకు పేకమిషన్ నివేదిక సమర్పణ ★ ★

ఉద్యోగుల అసంతృప్తి: అధికారుల పాతపాట

ఓట్లలెక్కింపు లోపాలపై సభలో తర్జనభర్జనలు

చైనా వ్యవహారం ప్రస్తుతానికి వెనకబడింది.

హిమాలయ పర్వతప్రాంత మంతటా దట్టంగా, దిట్టంగా మంచుకురుస్తోంది. భారత సరిహద్దులలో చైనా చెర్లాటం తగ్గుముఖం పట్టడం హిమ మహిమవల్లనే కావచ్చు. ప్రధానమంత్రి వ్రాసిన లేఖకు చైనా ప్రధాని ఇంకా జవాబివ్వలేదు. ఈలోగా, ప్రధానమంత్రి చైనా విధానాన్ని లోక్‌సభ ఆమోదించింది.

దీనితర్వాత కుతూహలం కలిగించిన వ్యవహారం మరొకటి ఉంది. షెడ్యూల్డు కులసులకు రిజర్వేషన్ పద్ధతిని మరొక పదేళ్ళపాటూ పొడిగించేందుకు రాజ్యాంగం సవరించడంపై లోక్‌సభలో రభస చెలరేగింది. అసలు షెడ్యూల్డు కులాలకు రిజర్వేషన్ అంటూ కల్పించిన డా॥ భీమారావ్ అంబేద్కర్ అనుయాయులే రిజర్వేషన్ పొడిగింపును వ్యతిరేకించారు. అంటే కులభేదవాదులు జాతీయవాదులు, జాతీయవాదులు కులభేదవాదులు (శ్రీ జగ్జీవనరాం వాయకత్వాన) అయ్యారు. ఇలాగ మరో పదేళ్ళపాటు షెడ్యూల్డుకులసులకు రక్షణ ఇవ్వడం వలన వారిని కాంగ్రెసుపార్టీ తన జేబులో వేసుకోవాలని ఆశిస్తోందని సులభంగా గ్రహించవచ్చు. అంతేకాదు. ఈ కొత్త సవరణవల్ల ద్విసభ్య నియోజకవర్గాలు రద్దవుతున్నాయి. ఇవి ఉన్నంతకాలం సవర్ణుడైన అభ్యర్థి తనతో పాటు నిలబడుతున్న షెడ్యూల్డు కులం అభ్యర్థికి ఆర్థికంగా సహాయం చేస్తూఉండేవాడు. ఇప్పుడు ఏకసభ్య నియోజకవర్గం పద్ధతిక్రింద షెడ్యూల్డు కులం అభ్యర్థి తన ఎన్నికకు తన ఆర్థికబలం చేకూర్చుకోవలసివస్తుంది.

ఈ 'బలం' అంబేద్కర్ వర్గంకన్న కాంగ్రెసుకే పుష్కలంగా వుంది. అందువల్ల షెడ్యూల్డ్ కులాల సభ్యులను 'బల'పరచగల అవకాశమూ కాంగ్రెసుకే వుంటుంది. పోతే మరొకవిషయం. షెడ్యూల్డ్ కులాలకు చేసే సదుపాయాలకు, కల్పించే రక్షణలకూ ప్రాతిపదిక సాంఘిక సమతి నిలబెట్టడం. వెనుకబడ్డవారు ముందుకురావడానికి ప్రత్యేక దోహదం చేయడం. సవరణ ఒప్పుకోవలసిందని చెబుతూ పండిట్ పంత్ ఈ ప్రాతిపదికమీదనే నిలబడి, సభవారు సహృదయంతో దీన్ని ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఇది నిజమైతే ఈ సాంఘిక సమతా ప్రాతిపదిక సూత్రాన్ని షెడ్యూల్డు కులాలలో క్రైస్తవ, ఇస్లాం, బౌద్ధమతాలవారికి కూడా పట్టించి, ఈ ధర్మంప్రకారం వారికీ పై సదుపాయాలన్నీ చేయడం న్యాయం. కాని, ఆచరణలో ఆ న్యాయం కనబడదు. రాజ్యాంగం హిందూ, సిక్కు మతస్థులకు ఇచ్చే సదుపాయాలు ఇస్లాం క్రైస్తవాదిమతస్థులకు లభించటంలేదు. వారిని మాత్రం కాదంటున్నారు. దీన్నిబట్టి చూస్తే, షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్ అనేది కేవలంవారు వెనకబడినవారు కావడం కారణంగానే ఇవ్వటంలేదన్న మాట. వారు ఫలానామతంవారా? కారా? అనికూడా ఆలోచిస్తున్నారన్న మాట. కులాల సమస్యలో మతప్రసక్తి ఎలావస్తుంది? దీనికి వినబడుతున్న సమాధానం: క్రైస్తవమతం, ఇస్లాం, బౌద్ధం కులాలను అసలు గుర్తించవు కాబట్టి వాటిలో షెడ్యూల్డ్ కులాలుఅంటూ వేరే ఏముంటాయిగనక? అని.

ఇదే నిజమైన కారణం అయితే, రిజర్వేషన్ వ్యవహారాలకు ప్రాతిపదిక ఒక కులం వెనుకబడ్డది అయివుండడం కాదన్నమాట. దాన్ని త్రోసివేసి అక్కడ మతాన్ని ముఖ్యాంశంగా నిలబెడుతున్నారన్నమాట. పోనీ పైనచెప్పిన సూత్రాన్ని మన్నించినా ఆప్రకారం కూడా ఈవ్యవహారంలో సబబు ఏమంత సబబుగా ఉన్నట్లు కనబడదు. ఇస్లామ్ క్రైస్తవ బౌద్ధాలలో కులాలు లేవు అని వాదిస్తే సిక్కుమతంలో మటుకు ఏమున్నాయి గనక? కులరహితమైన సమాజాన్ని నెలకొల్పడమే సిక్కు మతానికి ముఖ్య లక్ష్యం. ఇపుడు వీరు సిక్కులను షెడ్యూలు కులాల్లో వేసుకుంటే, సిక్కుమతాన్నే ఖండించినట్లు అవుతుంది. ఇదీ కథ.

ఇంతకీ, షెడ్యూల్డ్ కులాలకు రక్షణను మరికొంతకాలం పెంచాలన్న ఈ సవరణ విషయంలో, కాంగ్రెసు పార్టీలోనే ఏకాభిప్రాయం కుదరలేదన్నది తెలిసిన విషయమే. అభిజ్ఞవర్గాలలో వాకబు చేస్తే, యాభైమందిసభ్యులూ ముక్తకంఠంతో దీన్ని



75 వ జన్మదినోత్సవం జరుపుకొన్న రాష్ట్రపతి



అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఈ వారం మన దేశం వచ్చారు. స్నేహ సద్భావాలు పెంపొందించడం లక్ష్యంగా ప్రపంచం పర్యటించిన అమెరికన్ అధ్యక్షులందరికన్న ఎక్కువగా యాత్రచేసిన ఘనత—ఈ డిసెంబరు పర్యటనతో ఈయనకే దక్కుతుంది. ఈ చిత్రంలో కోడలు, మనుమలతో కబుర్లు చెబుతున్న ఐసెన్‌హోవర్ దంపతులను చూడవచ్చు. ఐక్ ఒళ్లో మనుమడు రెండవ డ్వైట్ (ఐక్) డేవిడ్, ఆయన ప్రక్కను కోడలు శ్రీమతి జాన్ ఐసెన్‌హోవర్; ఆమె ఒడిలో కుమారి సూసన్ ఎలెయిన్; ప్రక్కన అధ్యక్షుని ముని మనుమరాలు బార్బారా ఏన్; చివర శ్రీమతి మామీ ఐసెన్‌హోవర్

★ న్యూఢిల్లీ లేఖ ★

బలపరచటం లేదని చెబుతున్నారు. మాట వరసకు మాజీమంత్రి మహావీర్ త్యాగి, ఈ సంగతి పార్టీ సమావేశంలోను ఇటు సభలోనూ కూడా త్రోసి రాజనేలాగే మాట్లాడారు. ఒక పక్క పార్టీ సభ్యులందరినీ ఆదేశించి ఉన్నప్పటికీ దీనికి తగుపాటి మెజారిటీ బలం పొసగలేదూ అంటే, సభ్యులం దీన్ని గురించి ఏమనుకుంటున్నారో ఏపాటి సమర్థిస్తున్నారో ఊహించుకోవచ్చు.

కనీ వినీ ఎరగని కథ

ఈ విలేఖరి 1924 మార్చి నెలనుండీ పార్లమెంటరీ రిపోర్టరుగా ఉంటూ మంచిచెడ్డలు వింటూ వస్తున్నాడు. నాటికీ నేటికీ ఏనాడూ సభలో ఒక తీర్మానంపై రెండుసార్లు ఓటింగ్ జరగడం కనీ వినీ ఎరగడు. నాటికీ నేటికీ ఏనాడూ, ఒక తీర్మానానికి ఎడాపెడా కూడా ఓట్లు వచ్చినపుడు ఎన్ని వచ్చాయో చెప్పకుండా దాచిపెట్టడం అనేది కనీ వినీ ఎరగడు. ఇలాటి సందర్భాలలో మీమాంసలకు అవకాశం లేదు. ఫలితం ఏమిటో వెంటనే వెల్లడిచేయడం విధాయకం.

ఈ దృష్ట్యా పార్లమెంటు డిబేట్‌లో నవంబరు 30 తారీఖు తలూకు కథ స్పష్టంగా కనిపిస్తుంది. రాజ్యాంగం సవరణ తలపెట్టిన ఆరోజు మధ్యాహ్నంపూట సభకు హాజరైనవారు సభ్యులు రెండువందలఅరవై మంది. వారిలో పదుగురు ఓటు చేయడం తమకల్ల సాధ్యపడలేదన్నారు. ఇద్దరు, తమకు ఓటు వెయ్యడం ఇష్టంలేదన్నారు. మరిపదకొండుగురు సవరణబిల్లుకిష్టం లేదంటూ ఓటు చేశారు. దానాదీనా చివరకు బిల్లు బలపరచిన ఓట్లు 242 అని విశదంగా లెక్కతేలింది.

రాజ్యాంగాన్ని సవరించడానికి నిర్దిష్టమైన పద్ధతి ఉంది. అది రాజ్యాంగంలోనే స్పష్టంగా వ్రాసిఉంది. సవరణ తలపెట్టినప్పుడు అంగీకారం కోసం ఒక బిల్లును సభలో (లోక్‌సభగాని రాజ్యసభగాని) ప్రతిపాదించాలి. ఆ బిల్లుకు ఆ సభల సభ్యుల మొత్తం సంఖ్యలో మెజారిటీబలం, అనగా సభకు హాజరై ఓటుచేస్తున్నవారిలో మూడింట రెండువంతులమంది ఓట్లు లభించి అది ఆమోదం పొందాలి. అప్పుడే సవరణను ఉపక్రమించాలి. ఇదీ పద్ధతి. ఈ ప్రకారం నవంబరు 30 న వచ్చిన బిల్లుకు అనుకూలంగా రావలసిన ఓటు కనీసం 253 (లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్య 50) ఉండాలి. ఈ దృష్ట్యా ఆనాడు పదకొండుగురు ప్రతికూలంగా ఓటుచేయగా, ఇద్దరు తటస్థంగా ఊరుకోగా, పదుగురు ఓటుచేయలేకపోగా బిల్లును బలపరచినవి 242 ఓట్లు అయ్యాయి.

అంటే, బిల్లుకు విధిగా ఉండవలసిన కనీసపు ఓట్లనుకూడా ప్రభుత్వం ఆనాడు జమచేసుకోలేకపోయిందన్నమాట...

ఈ విషయమై, ఢిల్లీ నుంచి వచ్చే ఒక ప్రముఖపత్రిక వార్త ఇది.

"ఓటింగు రెండుసార్లు జరిగింది. మొదట ఆటోమాటిక్ సిస్టమ్ (విద్యుచ్ఛక్తితో ఓటు రికార్డుచేసే యంత్రం) ద్వారా జరిగింది. తరవాత లాబీలలో చేరి ఒక్కొక్కరి ఓటు ఏటో తెలుసుకొని పేర్లు వ్రాసుకునే పాత పద్ధతిలో మళ్ళీ లెక్కించారు. ఈ రెండూ అయ్యాక, ఫలితం రేపు చెబుతామని వాయిదా వేశారు.

కారణాలు: ఆటోమాటిక్ యంత్రాలు సరిగ్గా పనిచేయలేదు; లాబీలలో ఓట్ల లెక్కింపు గందరగోళంగా ఉంది!"

ఆచారంగా వస్తున్న మామూలు పద్ధతితో సంబంధం లేకపోవడం మూలాన ప్రతికూలంగా ఓట్లు వేయడమనేది సభ్యులకు చాలా కష్టంగా ఉంటున్నదని చెప్పుకున్నారు. ఓటు లెక్కింపుదార్లు సరిగా ప్రకటన చేయలేకపోయారు.

లోపాయికారీగా ఓట్ల సంగతి, విచారించుకోవడానికి స్పీకరుగారికి అవకాశం ఇవ్వకుండా ఒక పావుగంట తరవాత అంతా సమాలోచనలు జరిపాక సాయంత్రం అయిదుగంటలకు ఏర్పాటయిన ఓటింగు కార్యక్రమం ఒకానొక కారణంగా ఇరవై నిముషాలు ఆలస్యంగా జరిగిందని శ్రీ ఫిరోజ్ గాంధి వెల్లడించారు. మరునాటిదాకా ఓటింగు వాయిదా వేయవలసిందని ఆయన సూచించారు. లోపాయికారీగా

భార్య (భర్తతో). నన్ను పెళ్ళి చేసుకోముందు నన్ను గూర్చి చూపిన ఆదుర్దా, ప్రేమా అన్నీ ఏమయినాయో.

భర్త: పెట్టెలో ఎక్కిన తరువాత కూడా రైలు అందదేమో అని ఆదుర్దాపడేవాళ్లు ఎవరైనా ఉంటారా పిచ్చిగాని—

ఇలా ఓటుచేయడం శాసనసభ చరిత్రలో మొదటిసారి అని, చాలా గజిబిజిగా ఉందని శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్ అన్నారు. కాబట్టి మంగళవారంనాడు ఓటింగు జరగడం యుక్తమని ఆయన కూడా సూచించారు. అనుకోకుండా ఓటింగు యంత్రంలో లోపం కలిగినందున లాబీవర్గాలకు ఓటు లెక్కింపుదార్లకు తేడాలు వచ్చాయని స్పీకరు శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ చెప్పారు.

సరిగా ఎన్నిక జరిగేటందుకు వీలుగా మరునాటికి సభను వాయిదా వేశారు స్పీకర్.

మంగళవారంనాటి సమావేశంలో రాజ్యాంగ నిబంధనలు సరిగా ఆచరణలోనికి రావడం లేదని, ఈ అక్రమం పనికిరాదని కమ్యూనిస్టులతో సహా ప్రతిపక్షాలన్నీ ప్రతిఘటించారు. ప్రతిఘటనవాదం ప్రతిపక్షాలకు మిగలగా, ఓట్లు అన్నీ కాంగ్రెసుచేతులలో ఉండడం మూలాన ఆ రోజు అలాగ గడచిపోయింది. కాంగ్రెసు తరువాత మరోపార్టీ ఏదైనా అధికారంలోకి వస్తే ఇది చాలా శోచనీయమైన ఉదాహరణ కాగలదు. ముఖ్యసచేతక్ (చీఫ్ విప్) అసమర్థతకు ఇది నిదర్శనం. కోరం సాధించలేక పోవటమే గాక, సభలో బిల్లు ఆమోదానికి కావలసిన మెజారిటీ ఆయన సమకూర్చలేకపోయారు. స్వతంత్రం రాకముందు కాంగ్రెసుపార్టీ మైనారిటీ వర్గంగా ఉండగా కూడా ఇంత క్లిష్టపరిస్థితులలో ప్రభుత్వాన్ని ఓడించిన ప్రతిభ కాంగ్రెసుపార్టీ మాజీ ముఖ్యసచేతక్ శ్రీ జోగేందర్ సింగ్‌కు చెందుతుంది. ఎప్పుడు ఏ విషయంమీద ఓటింగు వచ్చినా ఆయన పరాజయం ఎరగడు.

ప్రభుత్వోద్యోగుల వేతన పరిశీలన సంఘం (పే కమిషన్) నివేదిక గత వారం వెలువడింది. ఈ సంఘాన్ని ఎవరికోసం వేశారో, వారు నివేదికలో అంకాలు చూసి సంతోషంతో ఉప్పొంగిపోలేదు...ఈ దృష్ట్యా ఉద్యోగుల స్థితిగతులపై ఈ కమిషన్ సిఫార్సుల ప్రభావం, దాని పర్యవసానాలూ చాలాదూరం వెళ్తాయని చెప్పుకోవాలి. రాష్ట్రప్రభుత్వోద్యోగులపైనా పురపాలక సంఘాలు మొదలైన స్థానికసంస్థలలో పనిచేసేవారిపైనా దీని ప్రభావం పనిచేస్తుంది.

ఫ్రెంచివాళ్ళొక మంచి సామెత చెబుతారు - ఎంత చక్కని చిన్నదైనా సరె [illegible] - అని దేనికైనా హద్దులుంటాయి అని తాత్పర్యం. దేశానికి అంతే. ఈ సామెతను భేషుగ్గా పట్టించి మాట్లాడుకోవచ్చు.

భారత ప్రభుత్వానికి సిబ్బంది తలకి మించిన బరువైపోయిందన్న సంగతి అందరికీ తెలుసు. దీన్ని సామెతలలోకి ఎక్కించాలని కూడా చూస్తున్నారు కొందరు. పూర్వకాలం - అనగా క్రీస్తుశకం 1948లో ప్రభుత్వోద్యోగుల సంఖ్య 14.50,050 ఉండేదట. పదేళ్లు తిరక్కుండా 1957 నాటికిది 17,78.897 కు పెరిగింది. ఇది 1959 డిసెంబరు. గత చరిత్ర ప్రకారం, అంచనాలు కడితే ఈనాటికి ఈ సంఖ్య 18 లక్షలు పైబడి ఉండాలి. పోతే, ఇందులో ఎంతమంది తప్పనిసరిగా ఉండాలీ అన్న ప్రశ్నకు జవాబుగా కట్టిన ఒక అంచనా ప్రకారం హీనపక్షం నూటికి 88 గురు ఉద్యోగులు అవసరాలకు మించి అదనంగా ఉన్నారని తేలింది.

ఉద్యోగుల కథ :—ఈ ఉద్యోగుల సంఘాలు, అన్నా కావాలి ఇన్నా కావాలి అన్న ధోరణిలో వ్యవహారం చేస్తున్నాయి

(53 వ పేజీ చూడండి)

దేశభాషా పత్రికల చరిత్రలో అపూర్వ విశేషం

పైవారంనుంచి కొత్త సీరియల్

"త్యాగం"

రచన: పి. దేవయ్య

యావజ్జీవ ఖైదీ వ్రాసిన నాటకం

[మానవులలో దానవులూ ఉంటారు, దేవతలూ ఉంటారు. కామక్రోధాలతో కన్నుమిన్నుగానక దుష్కృత్యాలకు ఒడిగట్టేవారూ, తాము నమ్మిన ఆదర్శంకోసం విధిలేక నేరంచేసి, స్వేచ్ఛను త్యాగంచేసేవారూ ఉంటారు. చక్కని సన్నివేశాలతో ప్రదర్శనానుకూలమైన ఈ చిన్ననాటకం ఆంధ్రప్రదేశ్ లోని ఒక కారాగారంలో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న ఒకఖైదీ రచించాడు. కరుణ రసభరితమైన ఈ చిన్న సీరియల్ నాటకం ఆంధ్రసచిత్ర వారపత్రికలో వచ్చేసంచికనుంచి చదవండి.]



మిత్రత్రయం

వల్లంపాటి వెంకటసుబ్బయ్య

"మేము అంటే మిత్రత్రయమని ప్రసిద్ధులైన సత్యం, శివం, సుందరం ఇకమీదట స్త్రీలజాలంలో పడకుండా మా జీవితాలను దేశసేవకు అంటే మగవారి సేవకు అంకితం చేస్తాం." ఇది అమ్మాయిలకు నోట్సులు అరువిచ్చి, వారి టెన్నిస్ బాల్ చింతమానులో చిక్కుకుంటే మా నెక్కి తీసిచ్చి, వారి చిరునవ్వుకు ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురు చూచి, అందుకోలేక నిరాశపడి, సకలవిధాలుగా వారిని ఆకర్షించడానికి ప్రయత్నించి విఫలులైన మిత్రత్రయం చేసిన భీకరప్రతిజ్ఞ!

ప్రతిజ్ఞా నిర్వహణం మాత్రం చాల శాస్త్రోక్తంగానే జరిగింది. సభాప్రారంభంలో మిత్రత్రయ వీయవిద్వాంసుడైన సత్యం ఆంజనేయదండకం చదివాడు. తరువాత తమ పాతజీవితాలకు నిప్పంటిస్తున్నట్లుగా సిగరెట్లు ముట్టించారు.

"చేతిలో ఎలాగూ అగ్ని వుంది. అందువల్ల 'అగ్నిసాక్షిగా ప్రమాణం చేద్దాం." సవరణ ప్రతిపాదించాడు శివం. "వివాహ సమయంలో భార్యను స్వీకరించబోయే భర్త అగ్నిసాక్షిగా స్వీకరిస్తాడు. ఆడగాలిసైతం పీల్చడానికి నిరాకరించే మనం అగ్నిసాక్షిగా ప్రమాణం చెయ్యడం అసబబు" అభ్యంతరం లేవదీశాడు సుందరం.

అలా కాస్సేపు చర్చించుకున్న తరువాత ఆత్మసాక్షిగా ప్రమాణం చెయ్యాలన్న సత్యం అభిప్రాయానుగుణంగా కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.

మిత్రత్రయం అత్యవసర సమావేశం అసాధారణంగా సమావేశమై పై తీర్మానాల నామోదించి క్రింది ప్రతిజ్ఞ చేశారు:

1. మనం బ్రతికినన్ని దినాలూ అవివాహితులుగా వుండాలి.

2. మనం మంచి మంచి సూట్లూ, నిగనిగలాడే సిల్కులాల్చీలు ధరించడంద్వారా, స్త్రీలచేత ఆకర్షింపబడి ప్రతిజ్ఞకు ప్రమాదం సంభవించగల ప్రమాదం వుంది. అందువల్ల మానెయ్యాలి.

3. ఈలోగా అమ్మాయిలు ఎక్కువగా సిగరెట్లు త్రాగే అబ్బాయిలనే ప్రేమిస్తున్నట్లు లాటీవర్గాల విశ్వసనీయవార్త. కాబట్టి మనం ధూమపానం తక్షణం మానెయ్యాలి.

వరా : చివరిసారిగా ప్రతిజ్ఞా సమయములో త్రాగడానికి అనుమతించబడుతుంది.

4. 'మిత్రత్రయం'లో ఎవరైనా ఏ అమ్మాయినైనా ప్రేమిస్తున్నట్లు అనుమానం కలిగితే చాలు (ఆ "ప్రేయసి" ప్రేమించకపోయినా సరే) వాడు మిగిలిన ఇద్దరూ విధించగల శిక్షకు బాధ్యుడు.

ఈ తీర్మానాల ప్రతిజ్ఞల అనంతరం సమావేశం కాలనిర్ణయం లేకుండా వాయిదా పడింది.

ఈ అపూర్వవ్యక్తులను చూసి కాలేజిలో అందరూ విరగబడి నవ్వారు. "వీరు ప్రేమించిన ఏ అమ్మాయేనా వీరికి కడగంటిచూపు ప్రసాదిస్తేనా!" అన్నాడు స్థానికపత్రికలో కథ అచ్చేయించుకున్న ఒక రచయిత.

కానీ మిత్రత్రయం తమ నిష్ఠాగరిష్ఠతను నిలుపుకోవడంలో వెనుకంజ వేయలేదు. వెనకనుండి ఎవరైనా పిలిస్తే కళ్ళకు చెయ్యి అడ్డంపుంచుకొని "ఆడా? మగా?" అని ప్రశ్నించి, "మగ" అని ధ్రువపరచుకున్న తర్వాతగాని మాట్లాడేవారు గారు. ఇలా మిత్రత్రయం నిష్ఠను కాపాడుకుంటూ మగపిల్లలు ఆడపేర్లతో రాసే ప్రేమలేఖలను తిరస్కరిస్తూ వస్తున్నారు.

* * *

ఒక దినం మిత్రబృందంలో మొదటివాడైన సత్యం ఒకానొక బస్ స్టాప్ వద్ద నిల్చున్నాడు. ఒక 'హైహీల్డయువ' వచ్చి అతనివెనుకే నిలబడింది. స్త్రీవాసన పసిగట్టిన సత్యం వెనక్కు తిరిగి "హైహీల్డయువ"ను చూసి, స్త్రీని చూసిన పాపానికిపరిహారంగా ఆంజనేయ దండకం పఠించి, తక్షణం అక్కడనుండి వెళ్ళ నిశ్చయించుకున్నాడు. అలా కాలుగదుపులు వేశాడో లేదో "మిస్టర్!" అన్న కలకంఠ మాధుర్యానికి యాంత్రికంగా ఆగిపోయ్యాడు. "ఈ ఉత్తరం కొంచెం పోస్ట్ చేస్తారా?" అంది ఆ యువతి మరీ దగ్గరగా నిలబడి.

ఆవిడ రాసుకున్న అత్తరు పరిమళం సత్యం గుండెల్లోకిపోయి సుళ్ళుదిరిగింది. దానికి చలించకుండా ఉత్తరం అందుకోకుండా ఆలోచించాడు. ఎందుకైనా మంచిదని ప్రతిజ్ఞలోని పదజాలాన్ని జ్ఞాపకం చేసుకొని, యిందులో ఏమైనా 'జాలం' వుందా అని యోచించి, లేదని నిశ్చయించి,

ఆ మాటకే వ్యంగ్యంగా అనుకొని, 'పాపం' అని పశ్చాత్తాపంగా అని ఊరుకుండి పోయాడు సత్యం. ఏ తియ్యటి స్వప్నం లోనో ఆ పైపిల్ల యొక్క తీయటి స్వరం వినగానే కర్ణానందం అయిందతనికి.

"ఇంత మధురమైన కంఠస్వరం విన్నా చాలా కాలమైంది! దీనికి వర్ణనే లేదు!" అని అనుకుని, పదివేల వీణల నాదాన్ని వినగానే వేగంతో సంతోషం పుట్టించింది.

"ప్లీజ్ తొందరగా వెళ్ళండి." మళ్ళీ అంది పైపిల్లయాన ఎంతో ప్రాధేయపడుతూ.

ఆమెకు బాధకలిగించలేక వెంటనే ఉత్తరం పోస్ట్ చేసి వచ్చాడు సత్యం.

"చాలా...చాలా...థాంక్స్" అంటూ వినె కృతజ్ఞతను కళ్ళలోనుండి ప్రదర్శిం చేసింది.

ఏమనాలో తెలీక, చేతులు నలుపు కున్నాడు సత్యం.

"ఆ విధంగా నేను కనబడుతున్నానా?" అంటూ ఆ కోకిల. ఆ కోకిలగా నేను పుట్టకూడదా అనిపించింది సత్యానికి.

"ఛీ...! ఏమిటి ఆలోచన. ఈరోజు అలాంటి పిల్లో తోడుగా పుట్టలేదంటావు, రేపు నీ నూరుకుంటే అలాంటి కోకిలోడు పైపిల్లగా పుట్టలేదంటావు. ఛ...ఛ!" తన కలాంటి ఆలోచన అందించినందుకు మొదుపోద విసుక్కున్నాడు సత్యం.

ఇంతలోనే జరిగేసరికి బస్సువచ్చి వెళ్ళి పోతోంది. అందులోనుండి చేయి వూపుతూ వెళ్ళిపోయిన వనసులోని కోర్కెలా, మన్మథుని వింటి వింతనంలా వూగుతోంది. తనకు తెలీకుండానే గిరుక్కున వెనక్కి, చెయ్యి వూపే వాడు సత్యం.

* * *

కాలేజీ వదిలి గంటయింది. కాని యింకా యిల్లు చేరలేదు శివం. అలా రోడ్డున నడుస్తూ నడుస్తున్నాడు.

సూర్యుడు ఇండియాలో అస్తమించి, మరో దేశంలో వుదయించే కార్యక్రమానికి మాటా మళ్ళీ వస్తుంటున్నాడు. ఉన్నట్లుండి సుదూరాన కనబడ్డ ఒక ఆకారాన్ని చూచి ఆశ్చర్య పోయాడు శివం. ఎవరో ఒక కర్పూరగంధి ఒయ్యారం ఒలక బోస్తూ వస్తోంది.

"రెప్పలు వాల్చకుండిన, భూమిని పాదము అంటకుండినచో, తప్పక రంభయో, ఊర్వశియో, మేనకయో యుటుంచు భ్రమ కల్గకపోవునా...యీ కర్పూరగంధి పట్ల." అని సంతోషం కలిగింది శివానికి. హృదయంలో కలిగిన యీ రసానుభూతిని మరింత బాగా అనుభవించాలంటే సిగరెట్టు చాలా ముఖ్యమనిపించింది. తక్షణం సిగరెట్టు కొని, ముట్టించి, పెదవుల్ని గుండ్రంగా ముణ్చాలా చుట్టి పొగ వదిలాడు. "అబ్బ ఎంతటి ఆనందం!" అనుకున్నాడు శివం. అతని హృదయంలోని ఆనందం వ్యక్తి చే పొంగుతుండగా పేజీలు నిండుతాయి.

ఏమైనా ఉన్నట్లుండి ఆ ధుర్య సుడిలో ఒక కొట్టు వచ్చాడు. చేతిలోని సిగరెట్టు కిందపోయింది. కాదేమన్న మనం లోపల వ్యాపించింది. శివం అందరి దొలుతున్న సిగరెట్టును తీసుకుంటా మూ అంటే అసలి (కర్పూరగంధి) మరీ దగ్గరగా వచ్చేసింది. శివంలో కోపం ప్రజ్వలించింది.

"ఏయ్ నిలు!" గర్జించాడు.

ఆ గూడ్సువాగన్ కెవ్వుమని నిలిచింది.

"కళ్ళు నెత్తిన పెట్టుకు నడుస్తావా! ఇది పబ్లిక్ బజారనుకున్నావా మీ పెదనాన్న గారి వుద్యానవనమనుకున్నావా?"

"ఛీ కొట్టిన గూడ్సువాగన్ ముత్యాలు నవ్వినట్లుగా గలగలా డింది.

"అయ్యో! పొరపాటైంది పావం! క్షమార్హు న్నా మీరు నేను." వారించింది కర్పూరగంధి.

అది కొంచెం వగలుపోవడం ఇష్టంలేనట్లుగా నడుగెత్తాడు ఆ గూడ్సు వాగన్.

శివం చల్లబడాడు గానీ, కర్పూరగంధి పాన్నిధ్యంలో మళ్ళీ రక్తం వుడుకెక్కింది.

"నే వస్తానండి" అన్నట్లుగా చూసి నడక సాగించిందా పిడ పైపిల్ల హృదయం విప్పవంతో.

"వస్తానన్నట్లు చూచి వెళ్ళిపోతోందేం?" అనుకున్నాడు శివం.

"ఆగొద్దు నడిచేటి ఎలనాగ సోయలు మింటిపై పరుగెత్తు అందాల మెయిలు" అటికి ఇంటికి మధ్యవున్న దూరం చేరిపోతూ చేసుకుంటూ రూమాన్యుడయాడు శివం.

* * *

సుందరానికి పకోడీలంటే భలే యిష్టం. అరోజు సాయంకాలం సూర్యోదయాన్ని చేసుకుంటూ దుకాణంవద్ద పకోడీలు కొంటున్నాడు. నిప్పు భక్ష్యాల సువాసనలు కడుపుపొవ్వాత తెంచ విచ్చిన్నమైన పరిమళాలతో అంగడి ముందున్న బెంచీలు ప్రక్కరికి వున్నాయి.

"పకోడీల కొంగుకు దేవుడు వ్యక్తం చాడు." అని ప్రశ్నించడానికి గిరాకీ ఇంక చాలాంలా తనకో "ప్యూరిస్ట్" లేకపోయి నందుకు విచారిస్తూ పకోడీలను చూస్తున్నాడు.

"ఓ పావుకేజీ కోవా కట్టియ్యండి" అంది వెనుకనుంచి ఒక కలకంఠి కంఠం.

ఆ కంఠం వినగానే అసలి మల్లెలు విరిసినట్లు, కోయిలలు కూసినట్లు తన హృదయంలో, "వృందావనలు మా కెరంద ఝుగాలుఫ్పొంగి"నట్లు అట్లు, ఇట్లు, ఎట్లో అనిపించింది సుందరానికి.

సేటు కోవాపొట్లం కట్టిచ్చాడు అకలంకంకంతి రూపాయి యిచ్చబోయి నేలమీద జారవిడుచుకుంది.

"ఇంత సుకుమారి మటిలో చెయ్యి పెట్టి వెదుకుతుందేమో!" అని భయపడి వెది కిచ్చాడు సుందరం.



ఆంధ్రసచిత్రవారపత్రిక

సంక్రాంతి ప్రత్యేక సంచిక

ఆంధ్ర సచిత్రవారపత్రిక 13-1-60 తేదీ సంచిక సంక్రాంతి ప్రత్యేకసంచికగా వెలువడుతుంది.
దసరా, దీపావళి సంచికలవలెనే సంక్రాంతిసంచిక కూడా మా అసంఖ్యాక పాఠకలోకానికి
ఉల్లాసోత్సాహాలు కలిగించే కానుకగా సమర్పించాలని మా ఆశయం.

సంక్రాంతి సంచికకు ప్రత్యేకంగా వ్యాసాలు, కథలు, పద్యాలు, గేయాలు, రేఖాచిత్రాలు, ఫోటోలు,
పంపించగోరువారు డిసెంబరు 20 వ తేదీలోగా మాకు అందేటట్లు పంపించ మనవి.
వాటిపై "సంక్రాంతి సంచికకు" అని కూడా వ్రాయాలి.

★ మిత్రత్రయం ★

"థాంక్స్" అంది కలకంఠ కంఠి.

ఆకంఠంలో ప్రణయ వీణానాదం వినిపించింది సుందరానికి.

*　　*　　*

మిత్రత్రయం రూము చేరారు. భోజనానంతరం పడుకున్నారు. (అంటే గదపలేదని వేరుగా చెప్పడం అనవసరమనుకుంటాను.) నిద్రరాలేదు. వారి వారి ప్రేయసి (వారు ప్రేమించినట్లు నిశ్చయించేశారు) కళ్ళ ఎదుట ప్రత్యక్షమవుతోంది. విరహగీతాలు పాడలేకపోయినందుకు చాల విచారపడ్డారు. ప్రతిజ్ఞ చేసినందుకు కూడ తమ్ము తాము నిందించుకున్నారు. "ప్రతిజ్ఞ మండ"! అని తిట్టారు ఒకరికి వినబడకుండా ఒకరు.

సత్యం తన "హైహీల్డుయూన" తాలూకు హైహీల్సు మందం అంచనా వేసి ఎగసి ఎగసి పగిలిపోదునో!" అనిమానంగా గానం చేశాడు.

శివం తన కప్పురగంధి యొక్క వయ్యారం తలచి రేఖాచిత్రం మనసులో గీసుకొని, ఎవరికీ తెలీకుండా త్రివర్ణ చిత్రాన్ని గీచి ప్రపంచ పోటీకి పంపాలనుకున్నాడు.

సుందరం తన కలకంఠకంఠియొక్క స్వరమార్దవాన్ని గూర్చి తెల్లవారితే ఏదైనా రాసేదో, గీచేదో చెయ్యాలనుకున్నాడు.

మరుసటి దినం కాలేజీనుండి రాగానే తీర్మానాలను వుల్లంఘిస్తూ ఒకరిని మించి మరొకరు డ్రస్ చేసుకున్నారు. "ఎందుకు?" అని ప్రశ్నించడానికి ఎవరికీ వీలు లేకపోయింది.

తమ తమ సంకేత స్థలాల్లో (కాని అన్నీ బహిరంగస్థలాలే) తమ ప్రేయసులని మాట్లాడించి, వారి వాగమృత వర్షధారలతో పులకించి పోయ్యారు. ఇలా జ్యోత్స్నకళ్ళు పెరిగే వేగంతో వారి ప్రేమ గిన దిన ప్రవర్ధమానమైంది.

కథానాయకుడు కష్టాల్లో వుంటే స్వర్గం నుండి అమృతం యిత్యాదులు తెలుగు జానపదచిత్రాలలో వచ్చే వేగంతో ఆదివారం వస్తోంది. ఆ ఆదివారాన్ని ఎన్. జీ. వో. జీతంలా సార్థకం చేసుకోదలచిన మిత్రత్రయం, ఆ ఆదివారం నాడు తమ తమ ప్రేమల్ని బహిర్గతం చేసి మిగిలిన యిద్దరూ యిచ్చే కక్షమిటో చూడాలనుకున్నారు.

ఇటువంటి సమయాలు, సమస్యలూ సంఘటిల్లినప్పుడు మిత్రత్రయానికి శ్రీ పురందర్ గారే శరణ్యం. "అన్యథాశరణం నాస్తి" అని భావించి శ్రీ పురంధర్ దగ్గరకు వెళ్ళి (ఒకరికి తెలీకుండా మరొకరు) "త్వమేవ శరణం మమ" అన్నారు.

శ్రీమాన్ పురంధర్ గారు ధీరగంభీరుడు. శాంతిధూమ పానాసక్తుడు, నిరంతర అపరాధ పరిశోధకనవలా పఠనాసక్తుడు. ఎడు భుజములవాడు. ప్రఖ్యాత డిటెక్టివ్ యుగంధర్ కు తనకూ పేర్లలో సామ్యంతో బాటు సామీప్యం వుంటేబాగుండు, తొందరలో తనకు లేడీ స్క్రెటరీ కావలి విచారించినా అంతటివాడనుకున్నవాడు. అతను వీరి కరుణామయ ప్రేమగాథలను విని, సిగరెట్టు ముట్టించి, తల తాటించి, ఒక "ప్లాన్" యిచ్చాడు.

"ఆదివారంనాడు మీ మీ హృదయేశ్వరుల్ని "టీ"కి పిలవండి. తర్వాత నేను చూచుకుంటాను." అన్నాడు అందరితోనూ విడివిడిగా.........

అందరూ ఎదురు చూచిన ఆదివారం రానే వచ్చింది. సాయంకాలం నాలుగు గంటల వేళకు తమ హృదయేశ్వరుల రాకకు మిత్రత్రయం ఎదురు చూస్తూ కూచున్నారు.

"ఏం అలా చూస్తున్నావ్?" ప్రశ్నించాడు సత్యం.

"నీలాగే!" శివసుందరాల కంఠాలు ఏకమయ్యాయి.

తమ గుండెల్లో ఎవరో నడిచినట్లుగా మేడమెట్లమీద చప్పుడయింది. ఊపిరి బిగబట్టి చూశారు. కాలర్ సర్దుకుంటూ గడియారం చూసుకుంటూ పొగవిడుస్తూ వచ్చిన వాడు పురందర్.

మిత్రత్రయం నిరాశగా కూలబడ్డారు. గంభీరమైన అంటే భరించలేని నిశ్శబ్దం ఆ

(13 వ పేజీ చూడుడు)


లంకె బిందెలు
బాపు
బొమ్మల కథ
7
అబ్బా! చెయ్యి
శివశివా! అప్రాచ్యుడు చేతబడి చేస్తున్నాడండి!
రాజు బాధతో మెలి తిరిగి పోయి విలవిలాతన్నుకున్నాడు
ఆగండి - వాడి ఆగడం నేకడతా
అంటూ తావేదు తీసి, కళ్ళకద్దుకుని రాజు చేతికి కట్టాడు—
ఒక్క క్షణం - ఓపిక - ఆఁ-ఆఁ
భయమేమీ లేదుగాని ఆ బొమ్మ మీద ప్రతిష్ఠ చేయించి దాన్ని విరక్కొట్టాలి
నేను తన్ని లాక్కుంటా
అయితే పద
ఆగండి బాబూ - నెమ్మది
వాళ్ళు ముత్తాతలనాటి లంకె బిందెల కోసం ఇదంతా చేస్తున్నారు అవెక్కడున్నాయో తెలీక— ఆ అమ్మాయి మాణిక్యం ముత్తాత గారి పాతు తెండి అది
అంచేత వారిని ఈ పిల్ల మీద ఆవేశింపచేసి ఆ చూకీ తీస్తున్నారు
నాన్సెన్స్ — పాతరా లేదు జాతరా లేదు -
నువ్వు లేదంటే పోదు నాయనా - కొంచెం నెమ్మది - అదుగో అటు చూడు
అక్కడ —
ఊఁ చెప్పు! దక్షిణ పోలాని కావలం!
రాస్తోంది — బాబుగారూ
కాలవగట్టున మర్రి కింద పాతాను రా!
అక్కడ మర్రి లేదే బాబూ!



మణిపురి నాట్యంలో పాల్గొంటున్న నర్తకీమణులతో శ్రీ కామినీకుమార్ సిన్హా. ఆయన చేతులో 'కోల్' వాద్యం కూడా చూడవచ్చును.

నాట్యకళారీతులు

రసానంద తుషారంలో పురివిప్పిన మణిపురి

కామినీకుమార్ సిన్హా

భారత దేశపు నాట్యకళా రీతులన్నిటిలోను మణిపురి నాట్యరీతి అత్యంత ప్రాచీనమైనది. భరతముని, నందికేశ్వరుడు మున్నగు ప్రాచీన నాట్యాచార్యులచే ప్రపంచింపబడిన సూత్రాలననుసరించి ఈ నాట్యరీతి సృష్టించబడింది. మణిపురి నాట్యం పూర్తిగా అంగవిన్యాస ప్రధానమైనది. హస్తాభినయంలోని అతిసూక్ష్మమైన అంగుళీవిన్యాసం ఈ నాట్యరీతిలోని ముఖ్య విశేషం. జీవనగమన సౌందర్యమూ, ప్రణయ భావనావివశత్వమూ, మత సంప్రదాయాల సంస్కారమూ, స్వాదుత్వమూ, తీయందనమూ—ఇట్టి మధురిమలను పుణికి పుచ్చుకొని అంగచాలనం మణిపురి నాట్యానికి ప్రాణవాయువు. వివిధ అంగాభినయ మేళనం ద్వారా రస, భావాలు అభివ్యక్తీకరించబడతాయి

'రాసలీల'

ఈ నృత్యము ప్రతి సంవత్సరము మణిపురిలోని శ్రీ వేణుగోపాలుని ఆలయంలో ప్రదర్శింపబడుతుంది. సర్వసాధారణంగా ఈ నృత్యోత్సవం 'రాసపూర్ణిమ' నాడూ 'లక్ష్మీపూర్ణిమ' నాడూ ఏర్పాటు చేస్తారు. ఇది ఒక మతవిషయికమైన ఉత్సవం. దీనిని తిలకించడానికి దూర దూరాల నుండి జనం తరలి తండోపతండాలుగా వస్తారు. ఈ నాట్యమహోత్సవానికి వేదికగా ఆలయ మంటపం రకరకాల పూలతో తరుశాఖలతో అలంకరిస్తారు. ఆలయ గోపురద్వారముంగు నృత్తాకారంలో అరటి చెట్లు నాటుతారు. బృందావనం స్ఫురించేటందుకు ఈ ఏర్పాటు చేస్తారు. 'రాసలీల' నృత్యం రాత్రి తొమ్మిది గంటల వేళకు గాని ప్రారంభం కాదు. ఈ 'రాస

లీల'లో పాల్గొనే యువతులు సామాన్యంగా పెళ్ళిగానివారో, కొత్తగా పెళ్లిఅయినవారో అయివుంటారు. వీరంతా చుట్టుపట్టుల పల్లె పట్టులనుంచి వచ్చిన పల్లె పడుచులే. వీరు చక్కగా ఆహార్యం సంతరించుకుంటారు. రంగరంగేళిగా రంగురంగుల దుస్తులు ధరిస్తారు. ముద్దుముద్దుగా ముస్తాబులు చేసుకుంటారు.

రాత్రి ఎనిమిది గంటలకు అంతా సిద్ధమౌతుంది. అన్ని వైపులనుండీ అప్పుడే అలవోకగా మంజుల సంగీతాలు వినిపిస్తాయి. నర్తకీమణుల కంకణ ఝణుఝణుక్వాణాలు చెలరేగి అందెల సందడులతో శ్రుతికలిపి వీనులవిందు చేస్తాయి. ఆ వెన్నెల రేయిలో అభినేత్రులు ధరించిన అందాల దుస్తులు, నగలు ధగధగా మెరిసి ప్రేక్షకులకు ఎంతో ఆనందం కలిగిస్తాయి.

ఆహార్యంలో అందం

నర్తకీమణుల శిరోజాలు నడినెత్తిన జారీ చెంబుల ఆకారంలో ముడిచి, నగలుపెట్టి ముస్తాబు చేస్తారు. తల, ముఖము ఒక తెల్లి ఉలిపురి (పారదర్శక) వస్త్రంతో కప్పుకుంటారు. ఈ వస్త్రం పేరు 'ముఖంబీ', మెడకు కొన్ని బంగారు నగలు ఉంచుకుంటారు. శరీరమంతా తగిన నగలు అలంకరించుకుంటారు. చేతులకు రంగుగా జాలు వేసుకుంటారు. 'బాజూబాంద్' తొడుక్కుంటారు. మెరమెరా మెరిసే జరీ వేసిన వెల్వెట్ చోళీలు వీరు ధరిస్తారు. 'సాటిన్' చోళీలూ ధరిస్తారు. వక్షస్థలంనుండి కటిప్రదేశంవరకూ కడుపుచుట్టూ తెల్లటి మెరిసే వస్త్రం బిగించి చుట్టుకుంటారుకూడా. సక్రమంగా కృశోదరం అభినయానుకూలంగా కనిపించడానికి ఈ 'చుట్టు కట్టు' పనికి వస్తుంది.

నడుమునుంచి అందమైన పరికిణీ కట్టుకుంటారు. 'కామీరీ' అని వీరు దీనిని పిలుస్తారు. ఈ పరికిణీ కటిప్రదేశానికి చుట్టూ బాగా బిగువుగా చుట్టుకుంటారు. పరికిణీలకు జలతారు హంగులన్నీ ఉంటాయి. రంగు రంగుల జరీ నేతలు ఉంటాయి. అద్దాలు పొదిగిన 'ఎంబ్రాయిడరీ' కుట్టుపని ఈ పరికిణీలకొక సొగసు. బంగారు, వెండిజరీపతకాలు అతికిన పనితనం ఈ పరికిణీపై ఎంతో ముచ్చటగొలుపుతుంది. పరికిణీ క్రిందిఅంచుపైగా మరో రంగురంగుల అంచు విడిగా కుట్టబడి రెండు పరికిణీలా అన్నట్లు ఉంటాయి. కాగా పరికిణీపై కుచ్చులుపోసి మరో పరికిణీ జారవిడుస్తారు. వెడల్పైన జరీ అంచులు చెక్కల్లా మడత పడకుండా కుడతారు. రెండు పరికిణీలు పూర్తిగా పాదాలవరకూ నిండుగా ఉంటాయి. పరికిణీ కట్టుకున్న నడుము చుట్టూ మరో అందాల 'పటకా' అమరుస్తారు.

నృత్యం ప్రారంభించడానికిముందు అభినేత్రులు శ్రీ వేణుగోపాలునికి పూజలు చేస్తారు. పూజ పూర్తికాగానే సంగీత రచయితలు మంటపంలో తమ తమ స్థానాలలో ఆసీనులౌతారు. ఇరువురు 'ఖోల్' వాద్యం వాయిస్తారు. ఇద్దరు స్త్రీలు నేపథ్య గానం చేస్తారు. కంచుతాళాలు ఒకడు వాయిస్తాడు. మరొకడు మురళి పలికిస్తాడు. నేపథ్య గాయనులు గజ్జెలు మ్రోగించిగాని, చిన్న భజన తాళాలు మ్రోగించిగాని గానం ఆరంభిస్తారు.

'ఖోల్' వాద్యగాడు అప్పుడు ఘూర్జ ఘోషలు రప్పిస్తాడు. ఇతరులు తమరీతిని సంగీత పరికరాలు పలికిస్తారు. పాటపూర్తి అయ్యేవేళకు మంటపద్వారంవద్ద రెండు వరసలలో బారులుతీరి గోపికలతో రాధాకృష్ణులు నిలబడి ఉంటారు. తిరిగి సంగీతం వినేసరికి ఆ బృందావన ప్రాంతం శుద్ధి చేసేటందుకు బృంద-దండనంతోను, దీపంతోను ప్రవేశిస్తుంది. బృంద నిష్క్రమించగానే సుందర మందహాస వికాస ముఖారవిందుడై గోవిందుడు 'త్రిభంగి' భంగిమలో ఆనందంగా నాట్యం చేస్తూ ప్రవేశిస్తాడు.

అష్టసఖులూ - ఇష్టసఖులూ

ఇంతలోనే మరోవైపునుండి రాధ, తన అష్టసఖులతో ప్రవేశిస్తుంది. బృందావనంలో అడుగు పెడుతూనే తాను సుదూరం నడిచి పూర్తిగా అలసిపోయానని అడుగైనా ముందుకు వేయలేనని దీనయై రాధిక తన చెలికత్తెలకు చెబుతుంది. 'బృందావనం వచ్చింది. అయినా నా ప్రియతముడు కృష్ణుడున్న జాడయినా లేదు. ఎవరికోసం నేనింత దూరం వచ్చానో వాడు కానరాడ'ని వాపోతుంది.

చెలికత్తెలు రాధనుపట్టి మరికొన్ని అడుగులు నడిపిస్తారు. అలసియై ఆమె నాలుగు అడుగులు అలాగే సాగుతుంది. ఉన్నట్టుండి శ్రీకృష్ణభగవానుడు వారిముందు సాక్షాత్కరిస్తాడు. నందకిశోరుడి ఎడమ ప్రక్కన రాధను నిలబెడతారు ఇష్టులైన అష్టసఖులు.

అంతట ఈ గోపికలంతా రెండు బృందాలుగా చీలిపోతారు. ఒక బృందంలో గోపికలు కృష్ణుడిని, మరొక బృందం రాధికనీ స్తుతిస్తారు. ఈ రెండు బృందాలుగా చీలిన అష్టసఖుల మధ్య ఇక్కడ ఒక రసవత్తరమైన పోటీ నృత్యం జరుగుతుంది. ఈ నృత్యం జరుగుతుండగానే మరికొందరు గోపికలు రంగంలో ప్రవేశిస్తారు. వీరంతా కలిసి(హాల్లీసకంగా నిలబడి) పెద్ద వర్తులాకారంలో నృత్యం ప్రారంభిస్తారు. ఆమండలం మధ్యలో రాధాకృష్ణులు నిలబడతారు.

ఈ నృత్యవిశేషం చాలా అందంగా, ఆనందంగా ఉంటుంది. నేపథ్యగాయనులు ఒక్కొక్క చరణం పాడటం, గోపికలం లయబద్ధంగా అంగభంగిమలు మార్చ చాలా ముచ్చటగా ఉంటుంది. తిరిగి గో లంతా ఆదిచరణం పాడుతూ భావ సో కంగా ముఖభంగిమలు మారుస్తూ అ విన్యాసంతో నృత్యం చేస్తారు. ఇల 'రాస లీల' కథ అంతా నృత్యంలో ప్ర ర్శిస్తారు.

కృష్ణ మాయ


ఆ మధ్యే నిశిధిలో హఠాత్తుగా కృష్ణు మాయమౌతాడు. రాధ, గోపికలు బృం వనమంతా కలయజూస్తారు. అన్వేషిస్తా కాని అదంతా వృధాశ్రమ.

రాధ ఉద్వేగంతో విలపిస్తుంది. ఆ వి పం అత్యంత విషాదం కలిగిస్తుంది. ప్రేక లోకం ఆ పట్టున కంట నీరు పెట్టుకుంటార 'నా ప్రాణబంధు డెక్కడ' అంటూ రా తన ఇష్టసఖులైన అష్ట సఖులనూ అడు తుంది. 'నా ప్రియతము డేడీ' అని ఆ పలవరిస్తుంది. శ్రీకృష్ణుని అన్వేషించడంల ఆమె పిచ్చిగా అటూ, ఇటూ పరుగులు పె ట్టుకు మూర్ఛపోతుంది. గోపికలు ఆమె అనునయిస్తారు. శైత్యోపచారాలు చేస్తార ఓపిక పట్టమని, ఆవేశపడవద్దని హిత చెబుతారు.

మళ్లీ ఉన్నట్టుండి శ్రీకృష్ణుడు ప్రత్యక్ష మౌతాడు. రాధ సేదతీరుతుంది. కా కృష్ణునిపై ఆమెకు కోపంవస్తుంది. తగద ఆమెను గోపికలు వారిస్తారు.

రాధాకృష్ణులు అప్పుడు 'సంధి నృత్యం చేస్తారు. గోపికలు రెండు బృందాలుగ బారులుతీరి కూర్చుని ఆంగికాభినయ చేస్తారు.

తెలతెలవారుతుండగా రాధాకృష్ణు 'యుగళ రూపం' ప్రదర్శిస్తారు. అప్పుడ గోపికలు మంగళహారతి పడతారు. అం టితో 'రాస లీలా' నృత్య నాటకం సమా మౌతుంది. కథకంచికి మన మింటికీ అన్నట్ల కళాకారులు, ప్రేక్షకులు ఎవరియిళ్ల వారు పోతారు.



రసానంద తుషారంలో పురివిప్పిన మణిపురి

శ్రీ రవీంద్రనాథ్ టాగూర్

ఒకప్పుడు శ్రీ రవీంద్రనాథ్ టాగూర్ త్రిపురా సంస్థానం దర్శించారు. అప్పుడు ఠారా ఠాకూర్ కుటుంబంవారు ఆయనను 'అగ్రతల'కు ఆహ్వానించారు. భోజనాదికాలు ముగిసిన తరువాత ఠాకూర్ గారి చిన్నపిల్లలు యిద్దరు మణిపురి నృత్యం ప్రదర్శించారు. మృదువైన మణిపురీ నృత్యాభినయపు కదలికలకు, చక్కని భావవ్యక్తీకరణకు శ్రీ టాగూర్ పొంగిపోయి 'అద్భుతంగా' ఉన్నదని కొనియాడారు.

'అగ్రతల'నుండి ఆయన సిల్హెట్ కు పయనమై వెళ్లారు. అక్కడనుండి మగ్రామమైన మణిపూర్ వెళ్ళి అక్కడ కన్యలు ప్రదర్శించిన 'రాసలీలా' నృత్యం చూసి ఆనందించారు. ఆ నృత్యం ఆయన నెంతగానో ఆకర్షించింది. ప్రాక్ పశ్చిమ ఖండాలకు మణిపురి నాట్యకళారీతులు చూపి దిగ్భ్రాంతులను చేయాలనే అభినివేశం ఆయనకు కలిగింది.

ఇందుకు మొదట ఆయన చేసినపని ఒక్కటే. స్వాధీన త్రిపురాక్షీనుండి ప్రఖ్యాత మణిపురీ నాట్యకళా విశారదుడైన నాభాకుమార్ ఠాకూర్ ను పిలిపించి శాంతినికేతనంలో బాలబాలికలకు శిక్షణ నిప్పించారు. మణిపురి రాజవంశానికి చెందిన బుధీమంతే సిన్హా అనే కళాకారుణ్ణి కూడా శ్రీ టాగూర్ రప్పించి పిల్లలకు శిక్షణ నిప్పించారు. తరువాత అస్సాం రాష్ట్రంలోని కాజర్ జిల్లాకు చెందిన సిలోచార్ నుండి రాజకుమార్ సెనారిక్ సింగ్, మహామ్ సింగ్ అనే కళాకారులను పిలిపించారు శ్రీ టాగూర్. అప్పటికే శాంతినికేతనంలో మణిపురి నాట్యం ప్రసిద్ధమైపోయింది.

తరువాత కొన్నాళ్ళు గడిచింది. అప్పుడు నేనూ, నీలాశిరి ముఖర్జీకూడా శ్రీ టాగూర్ పిలుపుపై శాంతినికేతన్ కు వెళ్ళాము.

మణిపురి నాట్యం శాంతినికేతనంలో నెలకొల్పిన తరువాత శ్రీ రవీంద్రులు చాలా సంగీత నాటికలు రచించారు కూడా. అందులో 'నటిర పూజా', 'ఋతురంగ', 'శాపమోచన్', 'చిత్రాంగద', 'చండాలిక', ప్రసిద్ధమైనవి. పై నాట్యాచార్యుల దర్శకత్వంలో స్వచ్ఛమైన మణిపురి రీతిలో ఈ నాటికలు వేదికలపై ప్రదర్శించేవారు. ఇవి భారత దేశంలోనూ, విదేశాలలో కూడా ఆబాలగోపాలం అభిమానం చూరగొన్నాయి. జనం ఆనందించారు.

శ్రీ గౌరాంగ మహాప్రభు

శ్రీ గౌరాంగ మహాప్రభువు తన ధర్మబోధలతో మణిపుర సంస్థానం ప్రవేశించటంతో మణిపురి నాట్యరీతికి కొత్త యుగం ప్రారంభమైనది. నాటినుండి పాలకులచేత ఈ నాట్యకళ అభిమానింపబడి, ప్రభుత్వ సహాయం పొందింది. ఆవిధంగా ఈ నాట్యకళకు నవజీవనాన్ని ప్రసాదించిన గురు గౌరాంగునికీ, మణిపూర్ మహారాజులకూ మేమెంతో కృతజ్ఞతాబద్ధులమై ఉన్నాము.

అనుపమానమైన నాట్యశాస్త్ర రచన ద్వారా, రామాయణ మహాభారతాలు, పురాణాలు, పదాలు అభినయించడానికి అవకాశం కల్పించిన ఋషితుల్యులయిన శాస్త్రకారులకు శతసహస్ర ప్రణామాలు.

మేము బర్మా, కనోజ్, చాంపే, జావా, బలిద్వీపం పర్యటించి అక్కడి నాట్యరీతులు తిలకించాము. మన నాట్యరీతులకు, వాటికీ ఎంతో సామ్యం ఉంది. సారూప్యం ఉంది. కనుక అక్కడ వర్ధిల్లుతున్న నాట్యకళకు కూడా భరతముని నాట్యశాస్త్రమే మూలమని తోస్తుంది. లేకపోతే భరతముని కుమారులో, శిష్యులో ఈ నాట్యరీతులు సృష్టించి ఉండాలి. ★

14



అన్ని దానాలలోకి నిదానం పెద్దదన్నారు పెద్దలు. ఈ రెండుపదాలకీ యమకంలో తప్ప, పదార్థంలో సాన్నిహిత్యమూ, సంబం

ఉపకారకమో, నిదానం కూడా అంత ఉపకారకము అని చెప్పాలి.

ఒకమనిషి సద్గుణాలను వర్ణించేటప్పుడు

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి ఈ నిదానం అనేది ప్రధానలక్షణం. అధికారంలో ఉన్నవారికి ప్రతిష్ఠాప్రతిష్ఠలను ఈ లక్షణం ప్రసాదించినట్లు మరేదీ ప్రసాదించదు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆగ్రహావేశాలకు లోనై మాట్లాడినట్లు సాధారణంగా కనబడరు. శాసనసభలో ప్రతిపక్షులు ప్రభుత్వాన్ని అతి ఆవేశంతో విమర్శిస్తూవుంటే, మంత్రులు, వారిపార్టీ సభ్యులు అంతగటిగానూ, అంత ఆవేశంతోనూ జవాబులు చెబుతూ ఉంటారు. కాని బ్రహ్మానందరెడ్డిగారి పంథా దీనికిభిన్నం. తొందర, ఉద్రేకం అనేదిలేకుండా, నిదానంగా, తాపీగా సమాధానం చెబుతారు. "ప్రతిపక్షులు నిందలు వేయవచ్చు. కాని ఇలాంటి నిందలు వేయవచ్చా? మేమంత చెడ్డవారమా? అలాంటిపనులు ఎవ్వరూచేయరు, మేమసలు చేయము, చేయలేము," అని నిరపరాధిని అపరాధిగా ఎంచినపుడు చెప్పే ధోరణిలో సమాధానం ఇస్తారు. ఈ పద్ధతి బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుంది.

మంత్రిపదవి అనేమహాభారం మోస్తున్నాననేభావం ఆయన నడకలో గాని, నడతలో గాని కనబడదు. వేషభాషలలో మంత్రి కాక పూర్వము ఎలాఉన్నారో, అయిన తరువాత కూడా అలాగే ఉన్నారు. బ్రహ్మానందం అనేపేరుకు తగ్గట్లుగా మొహంలో చిరునవ్వు తొణికిసలాడుతూ ఉంటుంది. అయితే నోరుమూస్తూ, నొసలు చూడకుండా ఉంటే ప్రమాదం. లాయరుకు అవసరమైన విస్పష్టయోచన, ఊహా ఉన్నాయి. జాతీయోద్యమంలో దిగక న్యాయవాదవృత్తిని గట్టిగా చేబట్టియుంటే, ఆరంగంలో ఉన్నతస్థాయికి వచ్చేవారు. కాని ఆవృత్తిరుచించలేదు. పరీక్షమాత్రం ప్యాసయి, అప్రెంటిస్ చేశారు. అదిచేసినన్నాళ్ళు ఈయన మొహం సీనియరు చూడలేదు; సీనియరు మొహం ఈయన చూడలేదు. 1930 లో ప్రథమంగా రాజకీయాలలో ప్రవేశించి సత్యాగ్రహోద్యమంలో జైలుకు వెళ్ళారు. అప్పటినుంచి సాగిన స్వాతంత్ర్యోద్యమా లన్నిటిలోనూ పాల్గొన్నారు. జిల్లాబోర్డు అధ్యక్షులైనారు. రాష్ట్రకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిత్వాన్ని నిర్వహించారు. విశాలాంధ్ర ప్రథమ మంత్రివర్గంలో స్థానిక పరిపాలనా మంత్రి అయినారు. తరువాత ఆర్థికమంత్రి అయినారు.

ఈయన కాంగ్రెసులో చేరిన కొత్తరోజుల్లో అప్పటికి కాంగ్రెసులో పాతకాపు అయిన మంతెన వెంకటరాజు గారు శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఆనాడు కాంగ్రెసులో పెద్దనాయకుడుగా ఉన్న ఒకరికి పరిచయం చేశారట. "కుర్రాడి ముక్కు చాలా పెద్దది. పైకొస్తాడు" అన్నారట ఆ కాంగ్రెసుపెద్ద. ఆయన జోస్యం నిజమైంది. కుర్రవాడు పైకివచ్చాడు. పైకి రావటమేగాక, బాగా పైకివచ్చాడు. ఇంకా పైకివెళ్ళే అవకాశం వచ్చింది. శ్రీ సంజీవరెడ్డిగారిస్థానే ముఖ్యమంత్రి పదవిని వీరే

కథ కాని కథ

(మొదటి బహుమతి రూ. 10)

ఆరోజు తిరుచ్చిరాపల్లి నుంచి తిరిగివస్తున్న మా మిత్ర బృందం కలకత్తా మెయిల్లో విజయవాడ వైపు బయలుదేరాం. నాకు విజయవాడకు [illegible] ప్రక్క ఊళ్ళనుండి తిరుచ్చిరాపల్లికి టెలిగ్రాఫ్ ట్రెయినింగ్ కి వెళ్లి, అక్కడ ఆరునెలల గడిపి ట్రెయినింగ్ విజయవంతంగా పూర్తిచేసుకుని తిరిగి ఇంటికి బయలుదేరాం. నాకు విజయవాడలో పోస్టింగువచ్చింది. అది పూర్తిచేసుకున్న నాలుగు [illegible], ఎలాగా మిత్రుల అందరూ [illegible] బయలుదేరాం కదా [illegible] కదా అని నాతో [illegible].

అందరం సెకండుక్లాసులో కూర్చున్నాం, బండి [illegible] కదిలినప్పటినుంచి [illegible] ఆదరా బాదరా [illegible], ఒక మంగళాయన [illegible] కంపార్టుమెంటులోకి వచ్చారు. అంతకుముందే [illegible] మా మిత్రులు [illegible] చూసిగానే అగిపోయారు. ఎవరికి తోచిన విధంగా వాళ్లు [illegible] మొదలెట్టారు.

ఆ అమ్మాయిలు, మునలాయనా మాకు ఎదురుగావున్న బెంచీమీద కూర్చున్నారు. ఆ అమ్మాయిలగురించి ఆ ముసలాయనకు [illegible] తెలియనివిధంగా [illegible] వాళ్లు! ఎలా! ఉన్నటుండి మా మిత్రుడొకడు [illegible] ఆలోచన [illegible] గబగబా [illegible] తీశాడు (విజయంగా [illegible] కాగితాలు [illegible] వుంటుంది, కానీ [illegible]) తీసి 'కట్టు గడగడ' అని టెలిగ్రాఫ్ మొదలెట్టాడు. "ఓ కే ఆ ఎర్ర [illegible] బాగుంది కానీ, ఆ [illegible] రెండోపిల్ల కుంచి [illegible] వుంది. మన [illegible] ఎలా చూస్తుందో చూడు" అని [illegible] మొదలెట్టారు. టెలిగ్రాఫ్ తెలిసిన మేమంతా వాడి ప్రకారానికి నవ్వులు మొదలెట్టాం. టెలిగ్రాఫ్ లో [illegible] అల్లరి, రభస. ఆ పిల్లలు ఏమీ [illegible] చెయ్యలేక కిటికీలోంచి [illegible]. ఆ ముసలాయన [illegible] పిల్లగారి [illegible] తలుపు [illegible] తీసి, [illegible] టెలిగ్రాఫ్ [illegible] పెన్సిల్ తో కొట్టటం మొదలెట్టాడు.

"ఒరే [illegible]! [illegible] మాటలు [illegible] మొన్నటి. ఇంతలో మా అల్లరి [illegible]! సరే సరి. [illegible] నిజమైన అర్థం [illegible]. [illegible] ఇది [illegible]. [illegible] ఒక్క మాటలో [illegible], [illegible] కంపార్టుమెంటులో [illegible].

టి. ఆర్. [illegible], మద్రాసు.

* * *

దంతగబేరం

(రెండవ బహుమతి రూ. 5)

విజయనగరంలో మా ఇంటికి కొంచెం దూరంలో ఒక [illegible] ఉంటేది. [illegible] పరిచయం ఉండటం వల్ల [illegible] అక్కడ కూర్చుంటూ ఉంటేవాడిని. ఒకరోజున సాయంత్రం ఒక ఆసామీవచ్చి "మా కొట్లో [illegible] చెయ్యగలరా?" అని అడిగాడు. వెంటనే కొట్టుకు [illegible] వచ్చి [illegible] చూపించి "దీనికి రిపేరు [illegible]" అన్నాడు. "ఎక్కడ [illegible]?" అడిగాడు ఆసామీ. "కానీ [illegible]" అన్నాడు కొట్టతను. "అదేమిటి, అకొట్లో [illegible] [illegible]" అన్నాడు ఆసామీ. "[illegible] ఈ కొట్లో [illegible] కొంటాను. ఎక్కడ [illegible] రోజుల్లో [illegible] ఎక్కడ [illegible]?" [illegible] చెప్పాడు. వెంటనే ఆ వచ్చిన ఆసామీ చేతి సంచిలోంచి [illegible], "మీకు కొండి [illegible]" అని బల్లమీదపెట్టాడు. ఆ కొట్టువాడు [illegible], [illegible], డబ్బు ఇచ్చేసి, [illegible] తీసుకున్నాడు. ఆ [illegible] అతను [illegible] తెలిసింది. అప్పటినుంచి ఆ కొట్టు యజమాని ప్రతిమాట [illegible] మాటాడుతుంటాడు.

[illegible]. యస్. సత్యనారాయణమూర్తి, హైదరాబాదు.

ప్రభాత్ సర్కస్

(రెండవ బహుమతి రూ. 5)

ఆరోజు ఆదివారం. నేను [illegible] తిరిగి జట్కాలో వస్తున్నాను.

ఇంతలో [illegible] అమ్మాయొకరు [illegible] "వారికి పేపరిస్తారండీ" అని అడిగాడు. ఆ అమ్మాయి ఏం అడుగుతున్నాడో నాకు అర్థం కాలేదు. ఆ అమ్మాయి మళ్ళీ "వారికి పేపరిస్తారండి సార్," అని గట్టిగా అడిగేడు. జట్కా పోతూ ఉంది. ఆ అమ్మాయి ఏమడుగుతున్నాడో అర్థంకాక, వాడివైపే చూస్తున్నాను. ఆ ధోరణి చూసి ఆ అమ్మాయి కోపంతో, "పేపరడిగితే ఏమిటి చెప్పరు? మీరెందుకు బయలుదేరారో మహా బాగా తెలుస్తోంది" అని గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు. అది చూస్తున్న [illegible] 'అరే వాడికి [illegible] అప్పగించారు, ఇలా అయితే వారికి డబ్బు వచ్చినట్టే" అని వాళ్లలో వారే అనుకొంటూ నవ్వుకుంటున్నారు. నాకు వారిమాటలు వినటంతోటే తలకాయ తిరిగినంత పనయింది. ఇంతలో "బాబూ! టెక్కలి వచ్చింది." అన్న జట్కావాని మాట విని నేను బండిదిగాను, జట్కావాడికి డబ్బులిద్దామని జేబులో చెయ్యిపెట్టి, పూర్తిగా ఒకసారి బండిని పరికించి చూశాను. దానిమీద "ప్రభాత్ సర్కస్! టెక్కలి వస్తున్నాం," అని పెద్ద అక్షరాలతో వ్రాసిన బోర్డు కట్టబడి ఉన్నది. అప్పుడు నాకు అర్థమయింది ఆ అమ్మాయి ఏమిటని పేపరడిగాడో. జట్కా వాళ్ళు [illegible] ప్రభాత్ సర్కస్ వాళ్లు ఆ జట్కా మీదనే ఎవ్వరికైనా [illegible], [illegible] పంచుతున్నారని చెప్పాను. నేను తొందరపడి జట్కా మాడకుండా దానిలో కూర్చున్నందుకు నాలో నేనే సిగ్గుపడ్డాను. ★

ఎం. కె. విశ్వనాథం, టెక్కలి.



హరివంశము

హారీత శివశర్మ

(గతవారం తరువాయి)

అవతారపర్వము-5

దేవకి యష్టమ గర్భము
దేవోత్తముడైన విష్ణుదేవుని యంశం
బావిష్కృతమయ్యె నిఖిల
దేవహితార్థంబు దీప్త దివ్యవిభూతిన్.

—హరివంశము

బ్రహ్మ శాపంవల్ల బ్రహ్మర్షి కశ్యపుడు వసుదేవుడై యదువంశంలో వృష్ణి కులంలో రెండు యుగాలకు అనుసంధానం కుదురుస్తూ జన్మించాడు. ఆయన పుట్టగా కృతయుగంవచ్చి ద్వాపరంలో ప్రవేశించినట్లుగావుంది. అప్పుడు దేవతలు ఆకాశంలోనిల్చి ఆనక దుందుభులు మ్రోగించారు. పువ్వుల వానలు కురిపించారు. తండ్రి శూరసేనుడు, బంధువులు అంతా ఆయన్ను ఆనకదుందుభి అన్నారు. ఆ ఆనకదుందుభి శరీరకాంతి పూర్ణిమనాటి చంద్రుణ్ణిపోలి, పదారువన్నె బంగారంలాగా వున్నందువల్ల, ఆయన అందరకు బంగారు దేవుడు—వసుదేవుడు అయినాడు. ఇట్లా ఆ బ్రహ్మర్షి జన్మాంతరం చెంది అవతరించగా స్థావర జంగమాత్మకమైన జగత్తు సకలమూ సంతోషించింది. ఆనందించింది. వసుదేవుని పేర చంద్రుణ్ణి చూచి సముద్రమై పొంగింది.

కశ్యపర్షి భార్యలు అదితి, సురభి కూడా శాపంగుని తిట్టుపడి, భూలోకంలో అవతరించారు. సురభి రోహిణియై పురువంశంలో బాహ్లికుని తనయయై ఉద్భవించింది. అదితి దేవకియై అంధక వంశంలో భోజకులంలో ఉగ్రసేనుని అన్నగారు దేవకుని పట్టియై జన్మించింది. ఈ అంధక వంశాన్నే కుకుర వంశం అని కూడా అంటారు. ఇటు ఈ కుకురవంశమేమి, అటు ఆ పురువంశమేమి, ఈ వృష్ణివంశమేమి అన్నీ యయాతిరాజు సంతానం వల్లనే ఉద్భవం చెందాయి.

యయాతి కృతయుగంనాటి రాజు. చంద్రుని వంశంలోని వాడు. శుక్రుని కుమార్తె దేవయానిని, వృషపర్వుని కూతురు శ ను పెండ్లియాడినాడు. శర్మిష్ఠకు ఆయనవలన కల్గిన సంతానం చంద్ర వంశపు రాజులలో పురువంశము, దేవయానికి కలిగిన సం నము వలన యదు వంశము ప్రవర్తిల్లాయి.

యయాతికి దేవయానివలన యదువు, తుర్వసుడు, ఇ పుత్రులు కల్గారు. అందులో యదువుకొక తామర తంపరగా వ అయింది. హైహయులు, మాధవులు, చైద్యులు మొదలైన ర వంశాలన్నీ ఈయన సంతానంవల్లనే సముద్భవం చెందాం అట్లాగే సాత్వతులు కూడాను. ఈ సాత్వతవంశమే యా వృష్ణి, భోజ, అంధక వంశాలుగా అనంతరకాలంలో అభివ పొందింది.

యదువుకు ఐదుగురు పుత్రులు. మొదటివాడు సహ జదుడు. అతనివల్ల హైహయ రాజులు ఉద్భవించారు. వరోదు రెండవవాడు. క్రోష్టుడు, నీలుడు, అంజనుడు, తర్వాతివా ఇందులో క్రోష్టుని సంతతిలోనే సాత్వతులు, చైద్యులు ఏర్పడ్డా

క్రోష్టుని అనంతరం పదియవతరంలో పరజిత్తు అనే యాదవు రుక్మ, పృథురుక్మ, జ్యామఘ, పలిత, హరులు ఐదుగురు పుత్రులు. వీరిల జ్యామఘుడు విచిత్రమైన రాజు. ఆయన తొలుత నాకు ఈ రాజ్య వద్దంటూ, రాజ్యం అంతా తన సోదరులకు వదిలివేసి, భార్యయై శైబ్యతో వయస్సులోనే వానప్రస్థుడై వనాలకు పోయినాడ ఋషులకు, బ్రాహ్మణులకు అది నవ్వుగా తోచింది. వయస్సుల వున్న రాజు భోగాలను అనుభవించి, సంతానాన్ని కని, వృద్ధు వానప్రస్థంలోకి దిగాలిగాని, అప్పుడే ఇదేమిటి! అని వా అనుకున్నారు. కాని ఎవ్వరూ ఆయనకు ఆ పని తగదు అ చెప్పలేదు.

ఒక్క బ్రాహ్మణుడు తెగించి ఒక్క దినాన, జ్యామఘుని వద్దకు వెళ్ళి "అయ్యా! ఇది నీతి కాదు. రాజులకు దండమే గా తపము పద్ధతి కాదు. అరణ్యకమైన జీవిత వర్తనం బ్రాహ్మణు జరిపించుకోవలసింది. మీరు రాజ్యాలు ఏలాలి. పుత్రులను కనా ధర్మాన్ని రక్షించాలి" అని పెయివిధముల బోధించి నచ చెప్పగా, ఆయన ఆ అరణ్యక వర్తనాన్ని వదిలి, తిరిగి లోకంలో వచ్చాడు.


GOKUL
SANTOL
TOILET POWDER
T.S.R & Co.
GOKUL
SANDAL WOOD
TOILET POWDER
ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని కొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!
గోకుల్ శాంటోల్ టాయిలెట్ పౌడరు :
గోకుల్ శాండల్‌వుడ్ టాయిలెట్ పౌడరు
గోకుల్ ట్యాల్ పౌడరు :
టి.యస్.ఆర్ & కో, కుంబకోణమ్
C.L. Mani

★ హరివంశం ★

ఆయనకు తిరిగి తన పూర్వపు రాజ్యంమీద ఆశ పుట్టలేదు. ఆ రాజ్యాన్ని అట్లాగే వదిలివేసి, ఋక్షపర్వత ప్రాంతంలో శుక్తిమతి అనే పట్టణాన్ని ఆక్రమించుకొని, అక్కడ కుటుంబాధివాసం ఏర్పాటు చేసుకున్నాడు. ఒక్కడు రథం ఎక్కి, కొంత సైన్యాన్ని వెంటబెట్టుకుపోయి, నర్మద, మృత్తికావతి నదులమధ్య వున్న అంతర్వేదిలో రాజులను అదిమి, ఆ రాజ్యాలను ఆక్రమించుకున్నాడు.

ఆ రాజులు అతనిముందు నిల్వలేక, అతని ధాటికి ఆగలేక, నానా దిక్కులకు పారిపోయారు. పసిబిడ్డ బాలాదిని వెంటబెట్టుకొని నానా దిక్కులలో చెల్లాచెదరై పోయారు.


ఆ సమయంలో—ఒక పిల్ల. వయస్సులో వుంది. కొటుక పెట్టుకున్న కళ్ళనుంచి జారిన దుఃఖ బిందువులు ఆమె కపోలాలలో కస్తూరికా పత్ర కాంతులను వెదజల్లుతున్నాయి. ముడివీడిన తలకట్టు నుండి పూవులు జారుతున్నాయి. పయ్యెద తూగాడుతోంది. ఆ తూగాటం మన్మథ వైజయంతికా మహిమలాగా వుంది. శరీరం గరుపారి, క్రొత్తగావచ్చిన చైత్రమాసంలో కోరకించిన నును లేత లతలాగా వుంది. శత్రురాజు ఎవడో తనమీదకు రాగా, తండ్రులు, తల్లులు, అన్నలు, బంధువులు అంతా పారిపోగా, ఆమె ఒక్కర్తే మిగిలిపోయింది. భయంచేత అల్లాడిపోతున్నది. అది గూడా ఆమెకు శోభనే చేకూరుస్తున్నది.

అట్టి ఆమెను జ్యామఘుడు రథంమీద వస్తూ చూచాడు. అతనికి ఒక ఆలోచన వచ్చింది. ఈ పిల్ల ఏకాకియైనట్లుగావుంది. ఈమెను నేను శుక్తిమతికి తీసుకుపోతాను. శైబ్య అనుమతిస్తే, పెండ్లి చేసుకుంటాను. శైబ్య ఇందుకు తప్పకుండా అనుమతిస్తుంది. అనుకొని, ఆమెను చేరదీసి, భయంలేదని ఆశ్వాసించి, రథంమీద ఎక్కించుకొని ఇంటికి తీసుకుపోయినాడు.

శైబ్య గడుసరి. మేడలమీదవుండి అంత దూరంలో నవయువతీ ద్వితీయుడై వస్తున్న భర్తను రథంమీద చూసింది. అవిడకు అరికాలిమంట నెత్తికెక్కింది. కాని ఇది విజయోత్సవ సమయం. తాను కైసేసుకోవాలి. సుదతులను కైసేయాలి. సేసలు పెట్టాలి. శైబ్య ఈపనులన్నీ చేసింది. ఉల్లాసంతో భర్తను ఎదుర్కొన్నది. "స్వామీ! తాము దండుపోయారు. వచ్చారు. అమ్మాయి యెవరు? అనువుగా రథంమీద ఎక్కించుకు దక్కొనవచ్చారు. రాజులు సామాన్యులా! నవరక్తులు" అంటూ లోపలి ఆలుకను, ఈసును, బయటికి తోచనీయకుండా అన్నది.

జ్యామఘుడు ఒక్క నవ్వు నవ్వాడు. "స్వామినీ! ఇది నీకోడలే. రాజకుమారి" అన్నాడు. శైబ్యకు ఏడవాలో, నవ్వాలో తెలియలేదు ఆమె ముఖం గంటు పెట్టుకొన్నది. అప్పుడు జ్యామఘుడు ఇలా అన్నాడు: "శైబ్యా! శైబ్యా! నువ్వు నామాటనమ్ము. భవిష్యద్భావం నిర్ణయించి దీన్ని తెచ్చాను. నీకా మగపిల్లలు లేరు. నాకా ఆడపిల్లలు లేరు. ఇంట్లో కోడలు లేదు. ఇప్పుడు దీన్ని కోడలనుకుందాము. అనుకుంటే తప్పేమిటో చెప్పు". శైబ్య ఏమీ మాట్లాడలేకపోయింది. ఆ అమ్మాయిని చేరదీయక తప్పలేదు.

జ్యామఘుడు ఏ ముహూర్తంలో ఆమాటలు అన్నాడోగాని, శైబ్య కొంతకాలానికి నీళ్ళుపోసుకున్నది. ఆమెకు మగపిల్లవాడు పుట్టినాడు. రాజు ఆకుఱ్ఱవానికి విదర్భుడు అని నామకరణం చేయించాడు. ఆ కుఱ్ఱవాడు పెద్దవాడయ్యేదాకా, ఆ పిల్ల కుమారీ భావంతోనే ఉంది. అంతా అది ఆమె పూర్వజన్మ తపోగౌరవం అనుకున్నారు. స్నుష అని ఆమెను అన్నారు. విదర్భునికి యుక్తవయస్సు రాగానే, స్నుషను ఇచ్చి పెళ్ళిచేశారు.



చిత్రం : భానుహరనాథ్, రాజ్‌కోట్.

విదర్భుడు వంశకరుడు. ఇతని వంశంలోనే సత్వతుడు జన్మించాడు. ఆ సత్వతునికి ఐదుగురు పుత్రులు—భజమానుడు, దేవావృధుడు, అంధకుడు, మహాభోజుడు, వృష్ణి. భజమానునికి క్రిమి, క్రమణుడు, కృష్ణుడు, దశజిత్తు, శతజిత్తు, సహస్రజిత్తు, అయుతజిత్తు మొదలైన పుత్రులు జన్మించారు.

దేవావృధుని వంశంలో బభ్రుడుపుట్టాడు. ఈతండ్రి కొడుకులు ఇద్దరు మహాతపస్సంపన్నులు. దేవతలుగూడా వారిని కీర్తించారు.

మూడవవాడైన అంధకునివంశంలో కుకుర మొదలైన రాజులు అవతరించారు. దేవకుడు, ఉగ్రసేనుడు, ఈవంశంలోనే అహుకుని సంతతిగా జన్మించారు. వీరిని భోజులనిగూడా అన్నారు.

మహాభోజుని సంతానాన్నిగూడా భోజులనే అన్నారు. ఈ వంశంలో శ్వఫల్కుడు మహామహస్సంపన్నుడు. ఆయనకు అక్రూరుడు సుతుడై ఉదయించాడు.

వృష్ణికి ఇద్దరుభార్యలు. గాంధారి, మాద్రి. గాంధారికి ఒక్కడే కొడుకు, వాడు సుమిత్రుడు. మాద్రికి ముగ్గురు పుత్రులు. యుధాజిత్తు పెద్దవాడు. దేవమీఢుడు మధ్యముడు. అనమిత్రుడు చివరివాడు. దేవమీఢుడు మారిషను పెండ్లిచేసుకున్నాడు. అతనికి శూరసేనుడు జన్మించాడు. వసుదేవుడు ఈశూరసేనుని సంతానము.

శూరసేనునికి వసుదేవుడు గాక, మరియు పదిమంది మగపిల్లలు, నలుగురు ఆడపిల్లలు. శ్రుతదేవ, శ్రుతశ్రీవ, పృథ, రాజాధిదేవి. పృథను శూరసేనుడు కుంతిభోజునకు పెంపు ఇచ్చాడు. అక్కడ ఆమెకుంతియై పాండురాజును పెండ్లిచేసుకున్నది.

వసుదేవుడు పెద్దవాడై ముందు బాహ్లికుని కూతురు రోహిణిని పెండ్లి అయినాడు. తరువాత దేవకుని కూతుండ్ర నందరను వివాహమైనాడు. త్రిగర్త దేశాధీశునికూతురు వృకదేవిని చేపట్టినాడు. ఆయనకు మొత్తము పదునాలుగురుభార్యలు. పండ్రెండుగురు క్షత్రియలు, ఇద్దరు పరిచారికలు. రోహిణి పెద్దభార్య. ఇందిరా, వైశాఖి,

★ హరివంశం

...ద్ర, సుదామ్ని, సహదేవ, శాంతిదేవ, శ్రీదేవ, దేవరక్షిత, వృకదేవి, ...పదేవి, దేవకి తక్కినభార్యలు. సుతనువు, వడవా భోగినులు.

వీరిలో దేవకియందు వసుదేవుడు సదా అనురక్తుడు. కంసునకు కూడ దేవకియందు సోదరీ ప్రేమ మెండు. కంసునకు ఒక గర్భవాసన పుట్టిన చెల్లెండ్రు లేకపోలేదు. కంస, కంసవతి, సుతనువు, రాష్ట్రపాలిక, సుహ్యా, ఐదుగురు చెల్లెండ్రు వున్నారు. కాని పెద్ద ...ండ్రికుమార్తెయైన దేవకియందే అతని సోదర్యం సుధామధురమౌ ...ది. నారదుడువచ్చి ఆమె అష్టమగర్భంమాట చెప్పేవరకు ఆ ...సుడు, ఆ దేవకిని చూచినట్లు మరి ఒక్కరిని చూడలేదు. వసుదే ...నియందు ఆకంసుడు చూపిన మర్యాదలకు అంతులేదు. నారదుని ...వరహస్యవృత్తాంతంతో ఈ ప్రేమఅంతా విషం క్రింద, ద్వేషం క్రింద మారిపోయింది. అప్పటినుండి ఆమెను ఏమిచేయడమా అనే ఆలో ...నలు చేశాడు కంసుడు.

తన మిత్రులతో ఆలోచనలు చేశాడు కంసుడు.

నారదుడు ఏమో తన్ను పరమ అల్పష్టి మానవుని క్రింద పరిగణి ...స్తున్నాడన్న భావం అతనిలో కుదురుకుపోయింది. ఈ ఋషి అంటే ...సుడు—తాను ఎప్పుడు స్నేహాన్ని పాటించాడు.

ఇప్పుడు ఆ ఋషి కూళయై, తన్ను హాస్యంచేస్తున్నాడని కూడా అనుకున్నాడు కంసుడు.

"నేను ఏ దేవతలను లెక్కచేశాను! బ్రహ్మను లెక్కచేశానా! ...ష్ణువును లెక్కచేశానా! చిల్లరగాళ్ళ సంగతి చెప్పడం దేనికి! నాకు ...పం వచ్చిందంటే ఏమనుకున్నాడో! భూమిని త్రొక్కేస్తాను. వృథముష్టిహతితో దిక్కులు ప్రక్కలుచేస్తాను. ఒక్కసారి "హుం" అన్నానంటే, ఈ గాలి ఈ వెలుతురు, ఈ అగ్ని, అంతా దిక్కు లేనివాళ్లై ఉక్కచెడిపోతారు. ఇంతకీ యదుకులంవల్ల నాకు ఆపద వుందిఅనిగదా నారదుడు అంటున్నాడు. ఇప్పుడు ఆ సంగతి చూద్దాం. ఇందులో నాపక్షం కానివాళ్ళెవరో మీరు తెలుసు కోవాలి. తెలుసుకొనివారిని ప్రహరించాలి. అంతేకాదు. గర్భస్థ శిశువుల సంగతిగూడా కాస్త చూస్తూవుండాలి సుమా! దేవకి సంగతి అంటారా, అది నేనుగూడా కొంచెం చూసుకుంటూ వుంటాను." అని తనలోని రాక్షసమైన ఆత్మ పైకి ఉబికగా తన అనుచరులకు ఆజ్ఞ ఇచ్చాడు కంసుడు.

భగవంతుడు, విష్ణువు, సర్వాంతర్యామి, కంసుని ఈ మాటలు తిరోధానుడై వుండి విన్నాడు. ఇప్పుడు ఈ కంసుడు దేవకి సంతానాన్ని పుట్టినది పుట్టినట్లు సంహరిస్తాడు. అందులో అనుమానంలేదు. నేను రెండుఅంశాలుగా అవతారం ఎత్త వలసివుంది గనుక తగు ప్రయత్నం చేసుకో వలసివుంది" అనుకొని, తన్ను ఆశ్రయించి, తనలో ఎప్పుడూ విలీనమైవుండే నిద్రను, యోగమాయను, ఆవిష్కరించి, "తల్లీ! నీవుసిద్ధివి. ధృతివి. కీర్తివి. ఆర్యవు కాత్యాయనివి. సర్వదేవతలకు ఆరాధనీయవు. ఇదిగో ఇప్పుడు ఈ దేవతలకు, లోకాలకు, ఈ ఉపద్రవం కలుగుతున్నది. ఈ కంసుడు పరమనీచుడై లోకాలనుగాసి చెందిస్తున్నాడు. నీవుగూడా నాతో పుట్టాలి. నందగోపుడువున్నాడే, ఆయనభార్య యశోద. ఆమెకు నీవుపుట్టు. నేను దేవకి గర్భంలో ప్రవేశిస్తాను." అని ఆజ్ఞాపించాడు,


దేవకి ఏడుకాన్పులు కాసింది. ఏడోకాన్పు వృథా అయి పోయిందనుకున్నారు. దేవకి ఆ గర్భాన్ని భగవంతుడు యోగమాయచేత రోహిణి గర్భంలో ప్రవేశపెట్టించినట్లు, ఒక్క దేవతలకు, ఋషులకు తప్ప మరి యింకొక కంటివానికి తెలియదు. ఆ తర్వాత ఒక పుష్యమాసంలో దేవకికి నెల తప్పింది. పదునాల్గు భువనాలు తనలోగల స్వామిని, కృశించివున్న తన ఉదరంలో దేవకి ధరించగల్గడం సుపర్వులకు, ఋషులకు ఆశ్చర్యమై పోయింది. అది ఆమె భాగ్యయోగమని వాళ్లు అనుకున్నారు. దేవకికి నెలలు వస్తున్నాయి: పొక్కిట పుత్తమ్మిగల దేవుణ్ణి ప్రసవించనున్న దన్నట్లు దేవకిబొడ్డు తనరారింది. ఆమె గర్భంలో వున్న వాడు, నల్లని మేనివాడు కాబోలు నన్నట్లు, దేవకి స్తనాగ్రాలు నల్లబడినాయి. గర్భస్థశిశువు కన్నులు తామరపువ్వులో అన్నట్లు, దేవకి కన్నులకాంతి తెల్లపెక్కింది. ఈమెకు పుట్టబోయే బిడ్డడు అధికనిద్రాళువు అన్నట్లు, దేవకిలో జడభావం మితిమీరింది. తనువు తెల్లనయింది. కోర్కెలు హెచ్చాయి. కాను, పొదలింది. నడుము విరిసాయి. ఖేదం ఎక్కువైంది. అనుపమానమైన ఆగర్భాన్ని ధరించలేక, ఆమె శ్రమపడిపోయింది.

ఏ రోజున దేవకి నీళ్లుపోసుకుని ఈ అష్టమ గర్భాన్ని ధరించిందో, ఆ రోజుననే యశోదగూడ నీళ్లు పోసుకున్నది. ఆ రోజుననే చూలు దాల్చింది.

ఇట్లా ఎనిమిది నెలలు గడిచాయి. శ్రావణ మాసం. మేఘ కాష్టమి. అర్ధరాత్రి. అభిజిన్నక్షత్రం. విజయ ముహూర్తం. అప్పుడు సర్వగ్రహాలు స్వోచ్చగ్రహాల్లో విభ్రాజిల్లుతున్నాయి. అప్పుడు దేవతోపమయైన దేవకి విష్ణువును ప్రభవించింది. అవ్యక్తుడు, శాశ్వతుడు, సూక్ష్ముడు, హరి, నారాయణుడు, లీలామానుష విగ్రహం ధరించి భూమిమీద అవతరించాడు. కన్నులకు మోహం పుట్టిస్తూ భగవంతుడు ఉదయించాడు. విశ్వ జగదాధారోదయుడు, ధర్మ నిర్వహణ ఆరంభ ధురీణుడు నిత్యాని భూతాత్ముడు, విష్ణుడు, కృష్ణుడై జన్మ ఎత్తాడు.

అప్పుడు బహు అద్భుతాలు విశ్వమంతటా సంఘటిల్లాయి. ప్రాణాలు లేచివచ్చినట్లు ఆకాశంలో దేవతలు దుందుభులు మ్రోగించారు. మధుసూదనుణ్ణి మంగళకీర్తనలచేత స్తుతించారు. ఋషులుజనార్దనుని మంగళావతారాలను స్మరించారు. గంధర్వులు వాసుదేవునిగూర్చి గానంచేశారు. అప్సరసలు ఆడారు. సకల చరాచర ప్రపంచము ప్రమోదభరితమై పోయింది. సమీరుడు సౌరభాలు విరజిమ్మరించాడు. తాపసాగ్ని హోత్రాలు ప్రదక్షిణ జ్వాలాజాలాలై ప్రవర్తిల్లాయి. సాగరాలు సమ్మ

(62-వ పేజీ చూడండి)



చిత్రం: ఎమ్. చంద్రశేఖర్, (హైదరాబాదు)



వేటూరి సుందరరామమూర్తి

(గతసంచిక తరువాయి)

సంయోగవియోగాలు వసంత గ్రీష్మాల వంటివి. వసంతంలో ప్రకృతి సరికొత్త చివుళ్ళు తొడిగి తొలిపూతలు విరబూసి నవీన శోభలు కూర్చుకున్నట్లే, సంయోగంలో మానవ జీవితంలోనూ కొత్త కోరికలు చివురించటం, ఆశలు పుష్పించటం సహజం. పంచమస్వరాలు పాడుతూ వసంతంలో కోకిలలు పెలరేగినట్లే, సంయోగంలో ఆత్మ కోకిలమై ఆనందమైన అనురాగ స్వరాలు ఆలపిస్తుంది.

వియోగం గ్రీష్మం వంటిది. సంయోగ వియోగాలు కలగలుపుగా పర్యాయాలుగా జీవితకాలంలో వస్తూ ఉంటాయి — గ్రీష్మ జ్వాలానిలాహతికి సర్వప్రకృతి ఎండి మోడైనట్లే ప్రియావియోగబాధాసంతప్తుడైన వాని జీవితమూ నిర్జీవమై ఎడారిగా మారిపోతుంది. అప్పుడతనికి కోకిలల అలరింపులు చిలుకల పలకరింపులు గగనకుసుమాలే — వినింగిలో చందమామసైతం దారుతెగిన పతంగంలా కనుపిస్తుంది. గ్రీష్మోపవహ్నికి నెఱ్ఱలుపడిన భూమిలాగా వియోగవ్యథితుడైన వాని గుండెలు బీటలువారి పగిలిపోతాయి.

రఘూ వయస్సులో కొంత పరిణతి గలవాడైనా మనోబాల్యంలోనే ఉన్నాడని వెంకన్న నమ్మకం. రఘూ రజనిని ఆశించాడు. తన జీవితంలో ప్రవేశించమని దాదాపు ఆహ్వానించాడు. ఆమె అపార్థంచేసుకుంది. తృణీకరించింది. లోపల ఉన్న ఆశ కమలిపోయింది. ఆమె తృణీకారం గుండెలో బాకుగా మెదలింది. ఆమెసరిగా తనను అర్థంచేసుకొనడానికి ఇంకా అవకాశం ఉందేమోననే పేరాశ అతనిలో ఉంది. అది ఎండమావులా నిజంగా అప్పుడప్పుడు నమ్మిస్తున్నది.

వెంకన్న రఘూకు రజని వివాహం విషయం చెప్పలేదు. రాజులు వచ్చి కనిపించడంలేదు. నాయకుడు ఒకటి రెండు సార్లు ఎత్తిపోతలవద్ద కనుపించినా నవ్వుతూ మునుపటిలాగునే మాట్లాడాడు. 'మా కోనకు రాకుంటివే దొరా' అని పలకరించినా దైహికంగా తాను అక్కడకు వెళ్ళలేకపోయాడు. రజని అందచందాలు, అవయవావయవాలు, ఆటలోని లయలు, ముఖకవళికల, కదలికల, కళలు, వెన్నెలవంటి సాన్నిహిత్యం — యివే తలచుకుంటాడు. ఆమెతో గడపిన ప్రదేశాలు — వట్టిపోయిన చంద్రవంక, ఎత్తిపోతలమానీ నిట్టూరుస్తూ, తనను మానీ తనే జాలిపడుతూ రఘూ అక్కడ తిరుగుతున్నాడు. వేళకూ, పాళకు తిండీ తిప్పలూ లేక తనను తనే మరచిపోతున్న రఘూ వెంకన్నకు బాధ్యతగా, బాధగా తయారైనాడు. రజని సాంగత్యం అతనిని మధుపానంలా మత్తులో ముంచింది. ఈ స్థితిలోనే కొన్నాళ్లు రఘూ ఉంటే పక్షంలో క్రమంగా రాగిణిని పూర్తిగా మరచిపోవచ్చునని వెంకన్న అనుమానించాడు. అదుర్దాపడ్డాడు. ఒకరాత్రి తీవ్రాలోచన చేసి వెంటనే మరునాడు ప్రక్కవాద్యం పద్మనాభం పేర ఒకజాబు వ్రాశాడు.

అందులో సవిస్తరంగా విషయం వ్రాయలేదు. వెంటనే రాగిణిని తీసుకుని బయలుదేరి రావటంవల్ల తన బాధ్యత తీరుతుందనీ, రఘూ వారికి దక్కగలడనీ వ్రాశాడు. టూకీగా వారికి కథ అంతా వివరించాడు. తాను రాగిణి ఉత్తరాలు చదివి అర్థంచేసుకున్నదానిని బట్టి ఆమెకు పరిపూర్ణన్యాయం జరగాలంటే వట్టిపోయిన ఆమె జీవితనందనం తిరిగి కుసుమించాలంటే ఆమె రావటం ఎంతయినా అవసరమని నొక్కి చెప్పాడు. ఎన్ని పనులున్నా 'రావలసిందని, అన్ని విషయాలు సమక్షంలో మాట్లాడగలనని, ఏ రోజున రైలుకు వస్తున్నదీ వ్రాస్తే తాను స్టేషన్‌కు వచ్చి కలుసుకోగలననీ వెంకన్న వ్రాశాడు.

* * *

ఒకనాడు నాయకుడు కొంత దండుతో మరికొన్ని సారెలతో మునుపు వెంకన్నతో కలసి పన్నిన వ్యూహం ప్రకారం వచ్చి రఘూ ఎదుట నిలబడ్డాడు. దండా అంతా కైమోడ్చి, సారెలిచ్చి నాటికి పున్నమి దాటిన ఏడోనాడనీ, మరునాడు రాజులు వివాహమనీ వాళ్ల కోరిక మన్నించి దయచేసి అయ్యవారై వధూవరులకు కోనలో పెళ్లి జరిపించాలనీ కోరారు. రఘూ ఆశ్చర్యపడ్డాడు — వాళ్లు మునుపటి ఆదరంతోనే ఉన్నారని; ఆనందపడ్డాడు తిరిగి కోనకు రమ్మన్నారని; ఉత్సాహంతో అనుమోదించాడు రాజులు పెళ్లి అనేసరికి; 'అయితే యిన్నాళ్లు కనపడకుండా రాజులు దాక్కున్నది యిందుకోసమా — పెళ్లికొడుకౌతున్నాడన్నమాట' అని హుషారించి నవ్వాడు.

వాళ్లువచ్చి పిలచిన సంఘటనతో రఘూ మనస్సులో గూడుకట్టుకున్న చిన్న చిన్న భయసందేహాలు పిట్టలై రివ్వున ఎగిరిపోయాయి. అంతా ఏదో మళ్లీ ఆనందంగా వెనుకటిలాగానే ఉన్నదనీ, తను కోల్పోయింది ఏమీ లేదనీ, అంతా తన భ్రమవల్ల కలిగిన భూభ్రమణమేనని సమాధానించుకున్నాడు.

అప్పుడతని మనస్సులో మాత్రం కేవలం ఆనందమే నిండిపోలేదు. ఒక చిన్న వెలితి చేటంత మబ్బులా మానసాకాశంలో మారుమూల కదలి క్రమేపీ అంతా ఆవరించుకుని వానకురిసినట్లు కన్నీరు జారింది. అతని గుండెలో చిరకాలంగా హార్మోనియం పలికిన జిలిబిలిపలుకులు వినిపించాయి. భాగేశ్వరీ రాగాలై విచారగీతికలైనాయి. తన ఊపిరితిత్తులతోపాటు హార్మోనియం కూడా ఒక వైపున శ్వాసక్రియ జరుపుతుందని రాగాలుపలికి తనచేత పలికించి తనకింత పేరుప్రతిష్ఠలు తెచ్చిపెట్టింది. జీవితంలో అది చెరగిపోయింది. దానివల్ల తనకు వచ్చిన పేరుప్రతిష్ఠలుమాత్రం ప్రపంచంలో చెరగిపోయేవి కావు. ఆ సాయంకాలం లోయలో వదలి వచ్చిన హార్మోనియంను ఏ నక్కలు పీకి ముక్కలుచేశాయో, ఏ రాబందులు చీల్చి చండాడాయో, ఏ అడవిజాతులవాళ్లు పట్టుకుపోయారో — ఒక దుఃఖావేశంలో రఘూ క్షణం మునిగిపోయాడు. అది ఒకరితో చెప్పుకునేది కాదు. దానికథ అంతే — అంతటితో తీరిపోయింది అనుకున్నాడు.

* * *

జీవనరాగం

ఆ క్రితరోజునే ప్రక్కవాద్యం పద్మనాభం, రాగిణీదేవి వచ్చారు. వెంకన్న మాచెర్ల స్టేషన్‌కు వెళ్ళి వారిని తీసుకు వచ్చాడు. విజయపురి నాగవన మరొక కుటీరంలో వారు దిగే యేర్పాటు ముందే వెంకన్న చేశాడు. ఏర్పాటు ప్రకారం అంతా జరిగింది. ఆ రాత్రి కొండదిగువను మైలున్నర నడచి ఎత్తిపోతల కోనవైపు నడచివెళ్లారు ముగ్గురూ. అప్పటికి కృష్ణపక్షపు చంద్రుడు బలహీనంగా కాంతినిస్తూ వారికి దారిచూపుతున్నాడు. ఏ మహా తీర్థ పర్యటనకో అహోరాత్రాలు యాత్రలు చేసే పరివ్రాజకుల్లాగా వారు నడచివెళ్లారు. ఎత్తయిన కొండనుంచి వారు చూస్తుండగా దూరాన గుబురుగున్న చెట్లలోనుంచి ఏదో విషాదరాగం అస్పష్టంగా వినిపిస్తోంది. మెల్ల మెల్లగా స్పష్టమైనంత చేరువలోకి ఆ కొండ దిగకుండానే గాలి వాలుకు వెళ్లారు వారు. కోనలో ప్రతిధ్వనులు ప్రక్కవాద్యాలై ఆ పాటకు వంత పాడుతున్నాయి. దూరపు కోనల ప్రతిధ్వనులు కొంతకొంత ఆలస్యంగా తాకి ఒక్కొక్కమాట మూడుసార్లు అంటున్నట్టు వారిలో ఒక్కొక్కరికీ ప్రత్యేకంగా ఎగసి వస్తున్నట్లున్నాయి అది రఘూను నాటకుడు పెళ్ళికిపిలిచి పెళ్ళికముందు నాటిరాత్రి.

'ఇదీ వరస—ఇలానే రోజులు గడుస్తున్నాయి' అన్నాడు వెంకన్న రాగిణిముఖంలోకి చూసి. ఆమెకంటినుంచజారిన రెండు కన్నీటిబిందువులు బలహీనపు వెన్నెల వెలుగులోచింది ఆమె నిర్మలహృదయాన్ని, హృదయబాధనీ, కన్నులగట్టించి గాలిపోయాయి. వెంకన్న వ్రాసినజాబు ఒక దృశ్యకావ్యమై రాగిణికి పద్మనాభానికి కనిపించింది. యదార్థపరిస్థితి తెలిసింది.

రఘూ ఒంటరితనానికి రాగిణిభయపడింది. అంతకుముందు వెంకన్న వివరించిన కథకు ఆమెలో ఒక చర్చ జరిగింది. రజనితో నిండిపోయిన రఘూ జీవితారామంలో తన ప్రవేశం సబబైనదేనా? ఇదివరకే ఒకసారి తాను తట్టిన రఘూ హృదయద్వారం తిరిగి ఆమె మళ్ళీ ప్రవేశించడానికి దారిఇస్తుందా? అతని అనుతాపం అంతటితో తీరుతుందా? ఇవేప్రశ్నలు.—ఆమెకు రఘూ భగవత్స్వరూపుడు. అతనికి జీవితాంతం శుశ్రూష చేయాలని ఆమె తపిస్తుంది. తననువరించి ఏవిధమైన దర్పమూ ఆమెకు లేదు తనకూడా యిష్టాను భీష్మించి రఘూను తృణీకరించాలని ఆమె తలచలేదు. తిరిగి అతని హృదయ ద్వారంముందు ప్రతీక్షించడం తక్కువ తనంగా ఆమెకు అనిపించలేదు. తనకు లేనిపోని న్యాయాలు చేసుకోవాలనే వెర్రి అభినివేశాలు ఆమెకు లేవు. చెట్టుకొకటి, పుట్ట

కొకటి అయిపోయిన తనజీవిత అనుబంధాలను చేరదీసుకుని—భవితవ్యమైనా చీకటి కాకుండా దీపం వెలిగించుకోవాలని తపించే మధురప్రకృతి రాగిణీదేవి. ఆమెకున్న విశ్వాసం ఒక్కటే. సంగీతంతో ముడిపెట్టుకున్న రఘూ జీవితానికి తాను ఒకసాధనగా ఉండగలననేదే ఆమెవిశ్వాసం. ఆవిశ్వాసమే ఆమె జీవించిఉండడానికి ఉచ్ఛ్వాసం. అదే ఆమె స్వార్థంకూడా.

అయితే రఘూ బాబు ఇక్కడ వెంకన్న చెప్పినప్రకారంగా తానుకలుసుకున్నప్పుడు ఎలా చూస్తాడు? ఆదరిస్తాడా? సరిగా అర్థం చేసుకుంటాడా? అర్థంలేని ఉద్రేకాల ఝంఝావాయువుల్లో తన చిన్ని ఆశాదీపం నిలుస్తుందా?

తిరిగి యింటికి చేరినతరువాత ఆమె వెక్కి వెక్కి యేడ్చింది. పద్మనాభం ఉద్రేకపడి రఘూ చేసింది అన్యాయమని విజయపురి ఊరిబయట నిర్జనప్రదేశంలో—తన గుడిసెలోనే ఘోషించాడు. వెంకన్న రాగిణిని అనునయించలేదు. పద్మనాభాన్ని ఆపలేదు. తీవ్రాలోచనానిమగ్నుడై తలవంచుకుని బొటనవ్రేలుతో నేలరాస్తూ కూర్చున్నాడు.

వేడి చల్లారి ఉద్వేగాలు ఉడిగిపోయిన తరువాత శాంతంగా ఆలోచించటం, చెప్పే మాట ఆలకించటం సహజం. వెంకన్న తొలికోడి కూసేవేళ కాకుండానే కుటీరం చేరాలన్నాడు. రఘూ అలా తిరిగి తిరిగి కుటీరానికి వచ్చి మెదలకుండా పడుకుంటాడని—ఈలోగానే తాను వెళ్ళి మెదలకుండా కుటీరంలో పడుకుంటే మేలనీ వెంకన్న చెప్పాడు.

సుగాలీలు స్వతంత్రులనీ, కట్టుబాటుకు నమ్మకాలకు భంగంరానీయరని చెప్పి, అటువంటివారు రఘూను ఏమీ చేయకుండా ఊరుకోవడం రాగిణీకలి అదృష్టమని జరిగిన కథ వివరించాడు వెంకన్న. ఇక జరగవలసింది జాగ్రత్తగా చెప్పాడు. చాలాసేపు సుదీర్ఘంగా తర్కించి కర్తవ్యం బోధించాడు. ధైర్యంగా ఉండమని హెచ్చరించాడు.

* * *

వెంకన్న యువకుడులాగ ఈ పనిలో నిమగ్నుడైనాడు. కడుపులో కాళ్ళుపెట్టుకొని ముడుచుకుని కూర్చోలేదు. గతం తలచుకు పలవరించే జాడ్యం విడచి ఏమిటో తెలియని అత్యుత్సాహంతో ఉరకలువేస్తూ బయటికి పరమనిదానంగా, నిర్లిప్తంగా ఉన్నట్లే ప్రవర్తించాడు. అతనికి రాగిణిని చూసినప్పుడు, ఏవిధమైన అభిప్రాయమూ కలుగలేదు. ఆమె ఒక సంస్కారవతియైన సంసారపక్షపు ఆడపిల్లలా ఉన్నది. శాంతస్వభావురాలుగా ఉన్నది. ఆమె ముఖంలో వినయం ఉన్నది. ఆమె కళ్ళలో ఆందోళన కందళిస్తున్నది. ఎందుకో ఆమెకు న్యాయం కలిగించాలనే అభినివేశం అతనికి కలిగింది. ఆమె ఛిన్నవదనయై దుఃఖభారంతో ఉన్నట్లు ఉన్నది.

ఒక బుద్ధిమంతురాలూ, అమాయికా అయిన ఆడపిల్లకు న్యాయం చేకూర్చిపెట్టడమే అతని ఆవేశం. అదే అతనిఅభినివేశం. తనకు భార్య లేదు. కూతురు ఉన్నది. కాని ఉండికూడా లేనిదే. కాదు కాదు తన కూతురుకు తాను ఉండీ లేనివాడే. అదే అతని జీవితంలో పెద్దవెలితి. ఆ వెలితి తీర్చుకోవడానికి ఇదొక సదవకాశం. తల్లిదండ్రీ లేని రాగిణి కలలు నిజం చేయడం. రఘూ, రాగిణి—వీరిద్దరి జీవితాలూ ఒకటై క్షీరనీరాలై కలిసిపోతే తను తరించినట్లు వెంకన్న తలపోస్తాడు.

తరుణవయస్క అయిన రాగిణి ఛిన్నురాలై చెన్నుతరిగి కారుమబ్బులో చందమామలా ఉన్నది. ఆమె తృప్తిగా నవ్వాలి. హాయిగా నిట్టూర్చాలి. ఆమె జీవితంలో ప్రతిష్టంభన తొలగాలి.

తనకు మతిభ్రమణం. ఆడపిల్లలను ఎక్కడయినా చూస్తే తనకూతురేనన్నట్లు చలిస్తాడు. ఎంతమంది ఆడపిల్లలు అభాగినులై అనాథశిశువులై ఉంటారు! వెంకన్న వెర్రిగాని! తనజీవితంలో అలా అనేకసార్లు ప్రబలనిదర్శనం లేకుండానే 'అమ్మాయి కాదు కదా, ఏదో ఎరుగున్న ముఖం. సరిగ్గా యిప్పటికి యింతే వయస్సు ఉండి ఉంటుంది' అనుకోవడం — వాళ్ళ పుట్టుపూర్వోత్తరాలు అడిగి తెలుసుకోవడం—ఆశ నిరాశకాగా, ఆశను భరించే హృదయం నిరాశ సహించలేకపోగా బరువుగా నిట్టూర్చడం వెంకన్నకు అలవాటయిపోయింది. సరిగ్గా రజనివిషయంలోనూ తాను అలానే భ్రమపడ్డాడు. కాదని తెలిసినప్పుడు అతని నమ్మకం పెళ్ళలు విరిగి కాలప్రవాహంలోపడి కరగి కొట్టుకుపోయింది. అది ఏదేనో కొత్తమెరక దిబ్బలు పేర్చి తన ఆలోచనా మార్గాన్నే మార్చివేసింది.

రాగిణి ఉత్తరాలు చూస్తే మళ్ళీ వెంకన్నకు ఆశలు ఆవగింజల్లా మొలకెత్తాయి. పదుగురు నడిచేచోట ఆవగింజలు అణగారిపోయినట్లే నిరంతరం మారే అతని అభిప్రాయాలక్రిందా, నమ్మకాలక్రింద ఆ అనుమానాలు తొలగిపోయాయి.

రాగిణిని తాను చూసింది తక్కువ. ఆమెను అతను అవనతముఖియై ఛిన్నురాలై ఉండగామాత్రం చూశాడు. ఆమె తన వైపు చూసినప్పుడు ఆమె ముఖాన్ని అతడు సూటిగా చూడలేకపోయాడు. ఆమె ఆర్తి తీర్చాలనేదే అతని తొందర. అతనికున్న కొండంత ఆశ.

* * *

(46 వ పేజీచూడండి)

ఎడారి పువ్వులు

ఎస్. కళ్యాణ సుందరీ జగన్నాథ్

క్రూరవరములు గలిగియుండియు
కరపీడనిచే జుంటరుడు
పట్టుబడెనని శోకించుచు
చూచి వచ్చె చిత్రముగాను.

ఎవ్వరది? ఓహో నీవా అమ్మాయి? ఏం కథ. దారితప్పి వచ్చేవు? ఇంకెవ్వరూ నీ కూడా?

....

అల్లాగా, క్రొత్త అల్లుడన్నమాట మన ఊరికి. మరి బండేది?

....

అయ్యో పాపం. ఎల్లా వేలాడిందో దాని కాలు, నోరులేని జీవి. మరి రెండో ఎద్దు కోసం ఊళ్ళోకి పంపించారా? ముందర ఇల్లా లోపలికి రండి. ఎండ. కూర్చోండి. ఇదిగో అమ్మాయి, అదీ తీర్చు, ఆ చాప ఇల్లా వెయ్యి.

....

సరి, సరి, ఈ లోపుగా నా రాగాలు వినిపించినాయి? నాటకంగాని, ఏదో పాత కాలపు చాటువు. కప్ప, పాము, తేలు, వీటి చరిత్రలమున్నాం. అసలా మాటకొస్తే ఎప్పుడు ఏది వినిపించినా, అది అప్రయత్నంగా నోటికి వస్తూనే ఉంటుంది. అదో కవిత్వ నాకు. అసలు, చిన్నతనంలో మా తండ్రి గారిని ఎదిరించి, ఇల్లు వదిలిపెట్టి, చక్కా రావడానికి కూడా, ఈ నాటకాల సరదాయే కారణం.

అబ్బబ్బ! పిల్లలూ, అల్లరి చెయ్యకండర్రా. వీళ్ళకి ఎండా లేదు వానా లేదు.

....

నిమ్మళంగా అంటారేం? మండిపోతూంటే. ఎండలు. కొత్త మజ్జిగ పుచ్చుకుంటారా?

....

అమ్మాయిలూ, ఏమిటా పాలికేకలు? అసలు వీళ్ళ అల్లరివల్లనే నిద్రలేచేను. ఓయ్ ఓయ్ అని అరవడం—ఈ స్వరం మాత్ర కొనసాగుతుందిగదూ, అప్రతిధ్వనిని అమ్మాయి వయ్యం అని పారిపోవడమూను. మళ్లా రావడం, మళ్లా అదే వరస మరీ అవిగ్రహం ఒకటి. ఆకారం కొత్త తప్పిందా. కొయ్యదారు. పోయిన సంవత్సరం వరదలకి, నాకు వళ్ళు బాగాలేక అప్పటిలో వున్నాను. విగ్రహం నీళ్లలో మునిగి ఉండిపోయి ముక్కు మొఖం చివికి చితికిపోయాయ్. ఆ ఆకారం చూచి మరీ భయపడతారు ఈ చిన్నవాళ్లు, అల్లరికీ. చూడండి ఆ పడుక్కున్న దానిని ఎల్లా లేపేస్తున్నారో. పాపం అది పెద్దదయిపోయిందా, నిద్రపోనియ్యండి. ఇల్లా వచ్చి మీరు కూడా, అల్లరి చెయ్యకుండా కూచోండి.

.................?

ఈ ప్రక్క ఊరుపిల్లలే. రత్నపాలెం వాళ్లు.

.................!

అదీ వరస, చూశారా? వీళ్ళకి 'చాత్రం' చెప్పాలట నేను. అప్పుడప్పుడా మాకు కథలు చెప్పడం తప్పనాకు వచ్చేసింది.

....

మంచివాడవే, నీవూ కలిశావూ వాళ్ళతో. చదువుకుంటున్న వాడవు. నువ్వు చెప్పు ఏదైనా కథ. నేను వింటాను. అదిగో మీ బావగారు వస్తున్నారు కూడాను.

....

బాగుందయ్యా వరస! ఇదంతా నీవు కూడా చెప్తుంటే, మానేదెలా నేను. సరే. అల్లాగే వినండి. నీవి ప్రాంతానికి క్రొత్త మరి. ఇక్కడ మంచీ చెడ్డా చెబుతాను.

నాకూ కొంచం కాలక్షేపంగా ఉంటుంది. ముందర రోజుల్లో అంటే, ఈ సత్రం వచ్చే వాళ్ళతో పోయే వాళ్ళతో నిండుగా వుండేది. ఇప్పుడు చంద్రాయి కాలువ ప్రక్క నించి రహదారి వచ్చింది. ఊళ్ళో మ్మరాళ్ళందరికీ సైకిళ్లూ, సైకిల్ రిక్షాలు గ్రామాల్లో వచ్చేస్తున్నాయి. ఆ రోజుల్లో ప్రయాణం అంటే, అదో కథని. రెండెడ్లబండి కట్టాలి, లేదా కాలినడక. ఇప్పుడూ ఏదో పెద్దతనంగా, మీ నాన్నగారు, బస్తీ సీమనుకి రెండెడ్లబండి కంటేరు గాని, ఈ రోజుల్లో ఎవ్వరు వాడుతున్నారు, ఈ బండ్లు సాధారణంగా.

ఈ ప్రాంతం అంతా, కనిచూపు మేర, ఎక్కడా పచ్చే చేమ ఉండేది కాదు గదూ. కొండలు కాల్చేసే వారా. ఈ చెరువులూ బావులూ తర్వాతరి పుట్టుకొచ్చినాయి గాని, దేశం ఎండిపోయి ఉండేది. చైత్రవైశాఖాల్లో నిప్పులు కురిసేవంటే నమ్మండి. మంచినీళ్లు కుండెడు మూడు ఈ మట్టిపట్ల. నాడుకు తోడు, పశువులు తాగడానికీ, ఒక్క బురద గుంట. రాత్రుళ్ళంతా, చెలబీటల్లోనించి— అసలే వల్లకాడేమో—గాలులు నిప్పులు చిమ్ముతుంటూ వచ్చేవి. దివారాత్రులూ, తడిగుడ్డలు మీద వేసుకుంటూ, జనం కాలక్షేపం చేసేవారు, మంచినీళ్ళకి, రెండు మైళ్ళు. చంద్రాయపాలెం నూతికి. అసలా వసంత ఋతువుల తల్చుకుంటే ఈ వేళ ఎండ దిగుతుందా, అబ్బాయి.

ఆ. ఆ, మీ ఇళ్ళ బంగారంగాను. కథ మొదలెడుతున్నాను ఇదాను.

సరి, అవూరి షావుకారుగారి పేరు రథాంగపాణి. ఈ రామగిరి పాడు బస్తీ కాపరం. పరమలోభి. ఉండడానికి మాత్రం ఒక లోగిలి. ఏం లాభం, సుఖంగా బ్రతికి ఎరగడు గదా. వడ్డీ వ్యాపారం, మహా కొరకరాని కొయ్య. ఫాలాక్షుడొచ్చి చెప్పినా, వడ్డీలో ఒక చిల్లి గవ్వ అయినా వదలడు. పిల్లా జెల్లా వస్తుల పడి అయినా వడ్డీలు చెల్లించాల్సిందే. దయాదాక్షిణ్యాలు, దానధర్మాలు, ఊహూం,





తీసేలేవు ఓసారి చలమయ్య పీఠిభాగవతం కట్టించి చందా అడిగితే, 'ఏపద్యులో వ్రాసి ఇమ్మన్నారయ్యా' అన్నాడుట ఇవ్వలే లేదు సుమా వాళ్ళకి రానురాను, ఈచుట్టు పట్ల టీకాతాత్పర్యాలకి మనిషి, సింహస్వప్నంగా తయారయాడు

కేనాయన సుమాస్థాని ఆరోజుల్లో. నేను పూరువచ్చిన కొత్తలో, నాటకాలు నా జీవనోపాధి నేటికి వుండవచ్చు లేపు వుండక పోవచ్చునని నాకు ఆయన నచ్చచెప్పారు... నీవాళ్ళందువాతో ఏం వినుకుంటావు గాని, వినకర్ర తెచ్చి ఇస్తానుండు మారోజుల్లో ఈప్రాంతమంతా. ఎంత దౌర్భాగ్యంగా వుండేదంటే, ఇంత పరమకతినుడూ రథాంగపాణి గారికే ఓనాడు జాలిపడిపోయారు ఓహా ఎందర్భంలో. పాంలోకి వెళ్ళాం, ఆయనా నేనూ ఓనాడు కళ్ళముందు ఒక గిత్త వీపుమీద తోరిగల్ని తోకతో కొట్టు కుంటోంది. అవిపోవు ఒపట్లాన. అదూసె అటూ ఇటూ పిచ్చిపట్టినట్టు తిరిగేదు తోంది "ఎక్కడైనా ఒక్క చెట్టు పొద్దయి నా ఆఖరుకి ఒక్కరాయి అయినా లేదు. చూచావూ, సుబ్బన్న గారూ. దానికి వీపు అనిరామకో దానికి చెయ్యాలేదు, నోరూ లేదు" అన్నారు రథాంగపాణి గారు

అల్లా అంటే జ్ఞాపకం వచ్చింది. వెర్రిగంగి ఈవూరు వచ్చిందికూడాను దానికి వెర్రిగిరి ఏమీ లేదు సుమండీ ఎల్లా వచ్చిందో ఆపేరు మాత్రం వచ్చింది దానికి. ఆరుమైళ్ళ అవతల వున్న పల్లె, దానిది. తల్లీతండ్రీ పోయారుట. బ్రతుకుదెరువు లేకపోయింది దానికి రెండు చేతులూ లేవు భుజాలతగువాతనా పిడుమేర, మొండికొయ్యలాగుండేవి చేతులు అంతే భుజానికి ఒక జోలి తగిలించి ఉండేది అందులో ఒకగంటకూడా వుండె అదిభోం చెయ్య దానికి భిక్షానికి వచ్చింది. "ఉప్పతింబమూ లోనూ ఉద్భవించినవాడా" అని పాడటం మొదలెట్టింది. అంటే ఉక్కస్తంభమూ లోనూ ఉద్భవించినవాడా, అన్నమాటయ్యా...

ఎండమావులు

"పుట్టకతో నే వచ్చిందా, మధ్యన కలిగిందా ఈ అనర్థకం ?" అన్నారు రథాంగపాణి గారు.

"పుట్టినప్పటినుంచీ ఇంతేనండి నేను" అంది గంగి. "అసలు బాబయ్యగారూ, ఇది మా అయ్యనించే నంటుంది. మాయయ్య దద్దన్నం మూట్లూ గట్టా గద్దలెత్తుకుపోయే యంట. ఒకనాడు దుబ్బ పక్కంగా ఒక గద్దకూసోనికుంటే, మా అయ్య ఎనికపీటుగా యెల్లి, దాన్ని పట్టుకోని, రెక్క లెత క్కరిసేసాడంటుంది. మాయమ్మ దెబ్బలాడింతంటకూడా, మాయయ్య ఇనగే...అప్పుడు నేను మాయమ్మ కడుపుల నుండానంట. అప్పటాలనుంచీ, గిట్టా పుట్టకొచ్చానంటుంది" అంది.

"మరి నీ బ్రతుకు కెల్లాగే ?" అంది రథాంగపాణిగారి భార్య శేషమ్మగారు.

"మా రాజులు ధర్మం చేత్తానే ఉండారండి. మాలాగా గడవో నోళ్ళకి గాపనీ, గీపనీ కాత్త చేత్తాను. ఆయమ్మా ఈయమ్మా తల కాయ గట్టా దువ్వి మడేత్తారు."

"నీవల్ల జరిగే పను లేముంటాయి, పాపం ?" అంది ఆవిడ.

"అదేం ? కొల్లున్నాయిగండా" అంది గంగి.

ఇవా చేసి చూపించి, అబ్బాయిలూ— మీరు నమ్మలేరు. కాలివేళ్ళతో బియ్యం ఏరిగి బాగుచేసింది. ఏది చాకచక్యమనీ! ఎంచురుకుపనీ! కాళ్ళ వేళ్ళమధ్య ఒక పుల్ల పుచ్చుకుని, మనం చేతులతో చేసే పనులన్నీ చేసేది. అందరం నిశ్చేష్టితులమైపోయాం.

ఇహను నాటినుంచీ, శేషమ్మగారు ఒక పూట దానికి భోజనం పెడుతూండేవారు. వాళ్ళ వీధి అరుగు దాని మకాం. సాయంత్రం ప్రక్క పల్లెలకి బస్తీలోనూ తెలిసిన ఇండ్లకి, అత్తయపాత్రకి వెళ్ళడం తప్ప దానికి వేరే పనిలేదు.

శేషమ్మగారు పూర్వకాలపు ఇల్లాలాయె. మంచన్నా చెడ్డన్నా ప్రపంచంలో ఆయనే, అనేవారు. ఈయనికి వెపకాయంత వెర్రి కూడా వుందని నిశ్చయించారు, ఇరుగూ పొరుగూ. అసలు చలమయ్యకి కోపతాపాలు పుట్టుకు రావడానికి, ఈ పిచ్చి ధర్మం కూడా ఒక బలీయమైన కారణమై ఊర్కుంది. చుట్టుపట్లవున్న మనలాటివాళ్ళ నోళ్ళుకొట్టి, ఏ ఊరువో, ఆ ముండ దానికి ధర్మం చేస్తావున్నాడయ్యా" అన్నాడు చలమయ్య, నలుగురులోనూ, ఓనాడు.

ఆ మాటకొస్తే, చలమయ్య మట్టుకు ఘనుడా ఏమిటి ? అతనూ ఉన్నదాంతో నడ్డీ వ్యాపారం చేసి కొద్దో గొప్పో సంపాదిం

బాడు స్వగ్రామంలో. ఏం లాభం? జూదం వగైరా వ్యసనాలు నేర్చాడు. వచ్చింది కాస్తా అయిపోతూంటేది. కులవృత్తి వ్యాసంగం చేసినా తద్వారా వచ్చిన తృణమో, పణమో, అతని ఖర్చుకే వచ్చేదిగాదు. ఏదో అతని అన్నగారు పెద్ద తలగా కాపాడే వాడు కుటుంబాన్ని. గ్రామంలో నాటకాలు నేర్పడం, వేషాలు వేయించడం, సరదా అతనికి. కర్రసామూ అదీ తెలుసు లెండి. తాలింఖానా ఒకటి ఏర్పాటు చేశాడు. కసరత్తు, కుస్తీలూ, కుర్రవాళ్లకి నేర్పటం, ఇత్యాది నిత్యకృత్యాలతో, అతని జీవితం గడుస్తూంటేది. చెప్పవచ్చిందేమిటంటే ఇతనికీ సావుకారు గారికీ, చుక్కెదురు.

కారణాలు లేకపోలేదనుకోండి.

చెలమయ్య అన్నగారిని ఎప్పుడో ఒకటి రెండుసార్లు కుక్క కరిచిందట. ఓనాడు అల్లా కరిచిన ఒక కుక్కని, చెలమయ్య చేతి క్రిందవున్న కుర్రాళ్లంతా బాణా కర్రలు పట్టుకుని, వాళ్లు రాళ్లవాలెంటించి తరుముకొచ్చాగట. ఆ కుక్క బస్తీ వేపు పట్టించింది తిన్నగా, రథాంగపాణిగారి చావిట్లోకి పరుగెట్టింది. ఇక సది కోటేదానికి. అసలు రథాంగపాణిగారి చావిడి—ఊళ్లో కుక్కలకి ఆశ్రయం లెండి. ఈ మునిసిపాలిటీ బండి వస్తుంది చూడండీ—కుక్కల్ని పట్టుకుని చంపెయ్యడానికీ—ఆ బండిని ఎంత దూరాన్నుంచి చూసినా సరే, ఒక్కొక్క కుక్కలూ, ఒక్క పరుగున, ఆయన చావిట్లోకివచ్చి పడేవి. ఆ సమయంలో, ఆయన సాక్షాత్ శిబిచక్రవర్తి. మునిసిపాలిటీ వాళ్ళని నానా తెత్తించేసేవారు. మందవండి, చెడ్డవండి ఆయనకి ఇదొక వ్యగ్రం. సరి ఇహ ఈ యువక సైన్యం, అంత క్రితం ఎవరెవర్నో కరిచిన కుక్కలన్నిటి మీద వున్న కక్ష అంతా, ఈ కుక్కని చంపి, తీర్చుకుందామన్నట్టుగా అక్కడికి వచ్చి పడ్డారు కాని అది సాగలే.. రథాంగపాణిగారు మరోకసారి దోషి అయ్యారు—చలమయ్య దృష్టిలో; తద్వారా యువకుల దృష్టిలోనూ.

ఆ యేడు దీపావళి వచ్చింది ఏదో ఆనాడు దానవత్వం అడుగంటి దైవత్వం వృద్ధిలో వుంటుంది అని పెద్దలంటారుగదా—సూత్రప్రాయంగానో, ఎల్లాగో—ఒక్కొక్కసారి, పరిస్థితులు ఎదురు తిరుగుతాయి. చూస్తూనే వుంటాంగదా.

ప్రక్కింటి వారు బాణాసంచా చేసుకుంటున్నారని సావుకారుగారి అబ్బాయి పోరేసేడు. అందుకని ఆయన బాణాసంచా ఇంట్లో కట్టిస్తున్నాడు. సరదాగా ఓనాడు ఆయనే కట్టడానికి ఆరంభించాడు. గ్రహచారం బాగుండకపోతే కర్రపామె కరిచిందని ఆ మందు సామాను కాస్తా తంచెటిలో పేలిపోయింది. ప్రక్కనే వున్న తన ఒక్క కుమారుడూ పోయాడు. వెంటనే ఆయన్ని ఆస్పత్రిలో చేర్చాం.'

"పిడి పిసినిగొట్టుతనం అధ్వాన్నం గాను" అంది లోకం.

రథాంగపాణిగారికి, రెండు ముంజేతులూ, పనికిరాకుండా పోయాయి. వంగవు. ఉపయోగం లేవు. అల్లాగే కొయ్యబారిన చేతులతో. తిరిగి తన తావాకిలి ఎక్కారు.

రోగులైనా, భోగులైనా, వాళ్లు వాళ్ల కర్మానుసారంగా జీవితయాత్ర గడపవలసిందేగదా నాయనా. ఆయన అల్లాగే 'మొండిగా' బ్రతుకుతూవచ్చారు.

ఇహ నది మొదలయ్యా. కుటుంబం క్షీణించడానికి. వ్యాపారం మారు మొహం పెట్టింది. ఎల్లాపోయిందో కర్పూరంలా అరిపోతూవచ్చింది ఆస్తి. తిరిగి పుంజుకోడానికి భగీరథప్రయత్నాలు చేసారు. ఊహు. లాభం లేకపోయింది. బంధువర్గమా అంటే 'ఏనుగ పడితే ఏనుగే లేవాలి—" గాని అన్నారు. ఇక నిల్చినవల్లా పల్లెటూళ్లలో వున్న వడ్డీ వ్యాపారాలే—అదైనా కొద్దికొద్ది మొత్తాలే

ఆ వేసవికి ఎండలు మరీవిపరీతమయిపోయాయి. వీధుల్లో ఎండలు పరిగెట్టేవి. విధిలేక పగలు, కాలినడకను ప్రయాణం చేసేవాళ్ళు. ఎంతో మంది శోషకొట్టేవారు. ఒకళ్ళిద్దరు పోయారుకూడాను మధ్యదార్లలో మంచి నీళ్లు కల్లాడుతూ.

"ఉన్నట్టుండి రథాంగపాణిగారు" రెండు చలివేంద్రాలు కట్టించండి, సుబ్బన్నగారూ" అన్నారు నాతో.

నాకుమారుడూ నేనూ, ఆ చలివేంద్రాలు చూస్తూవచ్చాం మాకూ భత్యాలు ఏర్పాటు చేశారనుకోండి ఎందుకు చెబుతారు, రాత్రి తెలవార్లూ 2 మైళ్ళువెళ్ళి, కావిళ్ళతో నీళ్ళు చేరవేసేవాళ్ళం, మా అబ్బాయీ, నేనున్నూ. పగలంతా, వచ్చేపోయే బాటసార్లకి లోటాలతో ఆనీళ్ళు పొయ్యడం, ఆది మాపని వేసవి వెళ్ళేవరకూ.

అంటే ఊరికే నీళ్ళు పోసివాళ్ళంగాదు లెండి. గిద్దెడునీళ్ళా కానీకి అమ్ముతున్నారు రథాంగపాణిగారు.

ప్రాణం పోతున్నాంటే కాని ఇవ్వక తప్పుతుందా, మంచినీళ్లకి. అల్లాగే కొనుక్కొని త్రాగేవారు, జనం.

"చెయ్యీ కాలూ తిన్నగా వున్నన్నాళ్లూ, వడ్డీలకి, వడ్డీలు కట్టి కొంపలార్పేది చాల లేదయ్యా. ప్రాణాలు చేత పట్టుకుని గుక్కెడు మంచినీళ్లడిగితే కాని డబ్బుకిగాని పొయ్యరట. భగవంతుడిచ్చిన నీళ్లు కూడా అమ్ముకుంటున్నాడయ్యా, పాపాత్ముడు" అన్నాడు చలమయ్య. పెద్దల ఎదురుంగా.

"ఈ డబ్బు నిల్చేనా?" అన్నారు పెద్దలు.

★ ఎండమావులు ★

"ఏం కట్టుకుపోతాడు?" అన్నారు విన్నవాళ్లు.

చుట్టూ గ్రామాలవాళ్లూ, వెయ్యినోళ్ల ఆయన్ను పెట్టని శాపనార్థాలు లేవు.

షావుకారుగారు ఇవన్నీ పెడచెవిని పెట్టారు. సంవత్సరాలు తిరుగుతుండేవి. ప్రతి చైత్ర వైశాఖాల్లోనూ, మామంచినీళ్ల వ్యాపారం మహోధృతంగా సాగుతూనే వుండేది. ఇచ్చే శక్తిలేనివాళ్ళు అడిగినా ఇవ్వలేడు. ఉన్నవాళ్లదగ్గర గోళ్ళూడగొట్టి వసూళ్లు చెయ్యమన్నారు మమ్మల్ని.

పైగా, ఆయన హుకుంమీదనే, రాను రాను, బాటసార్లు హుందాతనాన్ని బట్టీ, చేతిలో పైకాన్నిబట్టీ, గిద్దకునీళ్లూ, కానీనించీ, ఒక అణా రెండణాలుకూడా అయ్యేవి. అంటే బస్తీనించీ ధాన్యం అదీ అమ్మి తిరిగి వస్తూంటారు చూడండి. వాళ్ళవద్ద కాసులు మెదులుతూండేవి. వాళ్లకోసర మంచినీళ్ళు.

అల్లా తిరిగి వస్తూంటేనేగా చలమయ్య అన్నగార్కి అల్లాఅయింది. ఆవేళ, ఆవిడాదికి చలివింద్రలు ఇక ఎత్తేస్తున్నాం. మా వాడూ నేనూ కాగులన్నీ కడుగుతున్నాం. చలివింద్రబయట అంతా నీళ్లు మడుగుగా ఉన్నాయి, చలివింద్రలదగ్గర బండ్లు ఆపారు. ఎప్పటిలాగు, ఆకుంపులో వున్న చలమయ్య అన్నగారు ఆనీళ్ళు చూడంగానే పిచ్చికుక్కల్లే వెర్రికేకలెయ్యడం మొదలెట్టాడు. అతన్ని లోగడ కుక్క కరిచింది చూడండి. వాట్లల్లో దేనికైనా పిచ్చిచిహ్నాలు వుండివుంటే, ఆకాటుతిన్న మనిషికి అదిలోపలే ఎక్కువవుతూ వుంటుందారె. ఎప్పుడో ఒకసారి ప్రకోపించక మానదు. అది ఎల్లాగూ ప్రాణానికిముప్పే. అంతవరకూ వచ్చాక బ్రతకనివ్వరుగదా. దాహంమీదట నీళ్ళుచూస్తే, వెంటనే ఎక్కువవుతుంది, పోతారుకూడాను.

సరి, ఇంక చెప్పేదేముంది. అన్నగారు కాస్తా పోవడం చలమయ్యకి అగ్గిలో ఆజ్యం పోసినట్టయింది.

"ఆదిక్కుమాలిన చలివింద్రలు అక్కడ వాపకపోతే, మా అన్న కంటో ఆనీళ్ళు పడవుగదా. ఈ రత్తంగపాణియ్య, ఆకరికి మాఅన్ననికూడా మింగేశాడయ్యా బాబూ" అని ఏడ్చాడు.

ఈ ప్రచారంలో ఊళ్ళో సగంమందికి పైగా చలమయ్య ప్రక్కనే చేరారు. అందరూ కాదో గొప్ప షావుకారుగారికి బాకీ ఉన్నవాళ్ళేగా. అందులో చలమయ్యకూడా ఋణాన్నపడ్డవాడేనాయె. ఇల్లూ వాకిలీ రథాంగపాణిదగ్గరే తనఖావుంది గదా.

అతనికేగాదు, ఆచుట్టుపట్ల అందరికీ అల్లాగే గడవడం కష్టం అయిపోయింది. మరీ ఆమరుసంవత్సరం బీదాసాదా ఆకళ్లతో మాడారు. ఆమంటకొద్దీ అక్కడక్కడా, పల్లాల్లో ఉన్న ఎండిపోయిన జమ్ము అంతటికి నిప్పంటించారు. ఎర్రగా ఆకాశం ఎత్తునా మంటలు లేచినాయి-అన్నట్టూ నువ్వు చూసేవుంటావు, ఆమంటలకి ఆ కుమారుయన పైన మబ్బులుకూడా ఎర్రబారిపోతాయి. అటూ ఇటూ కొన్నిమైళ్లు ఆఎర్రటి మబ్బులు కనబడుతాయి. రథాంగపాణిగారు బస్తీలో తన మేడమీదనించీ చూచారు. జనం వాడుకోడానికీ గొడ్లు త్రాగడానికీ ఉన్న ఆ ఒక్కమడుగులో నీళ్లతోనూ కూలీలనిపెట్టి ఆర్పించడానికి ప్రయత్నించారు.

జనం దుబ్బులికి నిప్పంటించడం ఎందుకో తెలుసా? అగ్ని వేడికి తట్టుకోలేక జమ్ముల మొదళ్ళలో తలదాచుకున్న తాబేట్లు అవ్వీ బయటికి పారిపోయివస్తాయి. వాట్ని పట్టి అమ్ముతారు. అది జీవనోపాధి.

రథాంగపాణిగారు ఆమంటలార్పించబోయేవరకూ ఈజనానికి కడుపులు భగ్గుమన్నాయి.

"అదిగో మానోటిదగ్గరకూడు తీశాడురా" అని కొందరూ. "ఇప్పుడు హరహర అన్నా ఒక్క నీటిబొట్టు అందుబాట్లో లేదుగదా!" అని కొందరూ "అమ్మ పెట్టాపెట్టదు, అడుక్కుతినా నివ్వదు" అని కొందరూ, అనేశారు.

"తాగే నీళ్ళమ్మి డబ్బుగణించే కటిక పాపాత్ముణ్ణి కలియుగంకనక మోస్తావుంది" అన్నాడు చలమయ్య.

దానికి మరుసటి వేసవిలో, ఆప్రాంతం అంతా, ఏపుణ్యాత్ముల్లో బావులు త్రవ్వించడం ఆరంభించారు. ఒక పెద్ద చెరువుకూడా త్రవ్విస్తున్నారు. ఉప్పరమంగన్న ముఠావాళ్ళంతా, మండుగాడ్పుల్లో చెమటలోడ్చి మరీ త్రవ్వుతున్నారు. మంగన్న యీ ధర్మకార్యాలన్నీ కంట్రాక్టుపుచ్చుకుని చేయిస్తున్నాడు. చుట్టుపట్లంతా పుకారుపుట్టింది.

జనం అందరికీ పండుగచేసుకున్నట్టుగా అనిపించింది రథాంగపాణిగారి ఆట లిక సాగవు. ఇన్నాళ్లూ ఆడిందాట, పాడింది పాటాను. ఈయేటినుంచీ, ఆ పాపపు సంపాదన ఆగిపోవల్సిందే. వీలుంటే రెండేసి పంటలు పండించుతాం. ఇంక ఈరంతియ్యదగ్గర అప్పులకిపోతామా సప్పులకిపోతామా అనుకున్నారందరూ.

(47-వ పేజీ చూడండి)

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

'తప్పొప్పులతో నాకు సంబంధం లేదు. నీ స్నేహం నాకు అనవసరం!' అంటూ అరిచింది రాణి. కూతురును వెనుక వేసుకొస్తు రాఘవరావును యింట్లోంచి బైటికి వెడలమంది మరియమ్మ. 'ఎంత సాహసంగా మాట్లాడుతున్నారు తల్లీ కూతుళ్ళు... మునుపు చేసిన సహాయం అంతా త్రుటిలో మర్చిపోయారన్న మాట... ఆడజాతి లక్షణమే అంత!" రాఘవరావు కళ్ళల్లో నిప్పులు విరజిమ్మాడు.

"ఈ దరిద్రుడు విడకుండా మన వెంట తగిలాడేమే!" మరియమ్మ హీనంగా దీర్ఘం తీసింది.

రాఘవరావు ఆత్మగౌరవం దెబ్బతింది. ఉక్రోషంతో, ఉద్వేగంతో తల్లడిల్లిపోయాడు. మీ కృతఘ్నతకు తగిన ప్రతీకారం త్వరలోనే చూస్తారు! అంటూ రుసరుసలాడుతూ వెళ్ళిపోయాడు రాఘవరావు.

"తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదురుతాయి... యీ చవటమ్మ మనలని బెదిరిస్తున్నాడు... నా జీవితంలో సగం అనుభవాలున్నాయా వీడికి!" మరియమ్మ కూతురిని సంతోషపెట్టే వాక్యాలతో సగర్వంగా ఆత్మసంతృప్తి పొందుతూ అరిచింది.

"చాల్లే ఊరుకో!" రాణి చికాకుగా కసిరి మేడమీదకు పోయి మంచంమీద పడుకుంది.

మరియమ్మ కూతురు ఆజ్ఞ ప్రకారం మౌనం వహించి ఒంటరిగా బైబిలు గ్రంథం విప్పి, ఏసుక్రీస్తు బోధలు మననంచేసుకో సాగింది.

రెండురోజులు గడిచాక రెడ్డన్న ఒకరోజు ప్రొద్దున్నే కారులో వెతుక్కుంటూ మరియమ్మ యింటిముందు దిగాడు. రెడ్డన్నను చూసి మరియమ్మ వంది మాగధస్తోత్రం చేస్తూ పారవశ్యంతో పెండ్లి కొడుకును ఆహ్వానించినట్లు చేతులు ఊపుతూ వీధిగదిలోని కుర్చీల్లో ఆసీనుని చేసింది. రెడ్డన్నతో పాటు మరో చౌదరి కూడా లోపలికి వచ్చి కూర్చున్నాడు.

ఆఫీసుకు బయలుదేరిన రాణి ముస్తాబై వచ్చి కూర్చుంది రెడ్డన్న ముందు.

"అమ్మాయినీ మంచి హోదాలో నడిపిస్తున్నావు మంగమ్మా...ఏంచేస్తోంది. చదువుతోందా లేక మామూలు వృత్తేనా?"

రెడ్డన్న నవ్వాడు.

"మా కాలం ఎలాగ తగులడి పోయింది... యీ కాలం పిల్లలు మేం చెప్పినట్లు వింటామా...ఉద్యోగం చేస్తోంది అమ్మాయి ...ప్రస్తుతం యింటరు క్లాసుకూడా చదువుతోంది?"

రెడ్డన్న మెరిసిపోయే కళ్ళతో ఆకర్షణీయంగా రాణివైపు చూస్తున్నాడు. పేరు, అభిరుచులు వగైరా విశేషాలు ప్రశ్నిస్తూ కావాలని రాణితో సంభాషించాడు రెడ్డన్న.

"అమ్మాయికి నాటకాలంటే కూడ బాగా సరదా...చాల నాటకాల్లో వేసింది. బహుమతులు కూడా తెచ్చుకుంది...!" అంటూ మరియమ్మ పెట్లో పదిలంగా దాచిన రెండు వెండి మెడల్సు కృష్ణమూర్తి ఇచ్చిన చిన్న వెండికప్పు, పరమహంస కొనియిచ్చిన నిర్మల్ చిత్ర చెక్కడం పై కళాత్మకంగా చిత్రించిన ప్రకృతిదృశ్యం మొదలైనవి రెడ్డన్నకు చూపించింది.

"ఇంకనే అమ్మాయి తరహా వేరన్న మాట. ఏమయ్యా చౌదరి ... మన బాబుగారితో మాట్లాడి అమ్మాయిని సినిమాల్లో చేర్పిస్తే బాగుంటుందేమో?" రెడ్డన్న చౌదరివైపు ఒక నిముషం చూసి రాణిముఖం పరిశీలించాడు.

సినిమా ప్రస్తావన రాణిలో చైతన్యం కలిగించింది. ఎలాగైనా సినిమాల్లో చేరితే భగ్నమయిన తన బ్రతుకు పూర్తిగా వాతావరణం మార్చుకుని తన్ను మరోక స్థాయిలోకి తీసుకుపోగలదని ఆశ పడింది. రామవరసు యిచ్చే ఉద్యోగానికి ఆఖరిదశలు పొడసూపుతున్న యీ తరుణంలో రెడ్డన్నను ఆశ్రయించి సినిమాల్లో చేరితే రాఘవరావుకు రామవరసుకు, కూడా తన ప్రతిభ, ప్రతిష్ఠలగురించి ఒక గుణపాఠం చెప్పవచ్చునంటూ సగర్వంగా పులకించింది. తన్ను నీచంగా చూచే తోడిస్నేహితులు సినీ తారలా మారిపోయిన తన ఫోటోలు ప్రతి గోడమీద చూచి గుటకలు మ్రింగుతూ లోలోపల ఆరాధించగలరని ఊహాగానం చేసింది రాణి.

'అమ్మా! సినిమాలో చేరితే...మనకు ఎంతో మంచిది...రెడ్డన్నగారికి మరీ, చెప్పవే!" అంటూ రాణి మర్మగర్భంగా తల్లిని అడిగింది.

"ఏంపిల్లా నన్నే అడుగు...సిగ్గెందుకు! ..." నవ్వాడు రెడ్డన్న.

'ఏదో అమ్మాయి అదృష్టం మీ చేతుల్లో ఉంది." మరియమ్మ వక్రంగా నవ్వింది.

'మరో రెండువారాలనాటికి అమ్మాయి సినిమాస్టూడియోలో ఉండదూ మద్రాసులో!" రెడ్డన్న మీసందువ్వి చౌదరివైపు సరదాగా కులుకుతూ చూశాడు.

'నేను ఆఫీసుకు వెళ్ళాలండీ!" అంటూ రాణి లేచి నిలబడింది.

'ఉండుపిల్లా...కారులో వదిలేస్తా ఆఫీసు దగ్గర!" రెడ్డన్న కూడా లేచాడు.

'మంగమ్మా!...మన పాత పరిచయం మళ్ళీ పునరుద్ధరిస్తా...యీ మధ్య కలప వ్యాపారం బట్టలమిల్లుకూడ తెరిచాను... కొల్లలు లాభం...అనుభవించడానికి మరో ఒకరు కొరకాలిగా...నగరం వచ్చినప్పుడు ...నీ యింట్లోనే మకాం...ఇది నీదగ్గర ఉంచు!" రెడ్డన్న పర్సులోంచి వంద రూపాయల కాగితం తీసి మరియమ్మచేతులో పెట్టాడు.

'నీకు పుణ్యముంటుంది...నా పేరు మరియమ్మ...అలా పిలుద్దూ!" నవ్వింది మరియమ్మ వక్రంగా.

రెడ్డన్న, చౌదరి హృదయపూర్వకంగా పకపక నవ్వుకున్నారు మరియమ్మ వాలకం చూసి.

రెడ్డన్న రాణిని ఆఫీసుదగ్గర కారులో వదిలేడు. అప్పుడే ఆఫీసులోకి వడిచే రాఘవరావు మరియిద్దరు గుమస్తాలు రాణిని చూశారు. వారు చూస్తున్నారని మరీ గర్వంగా టీవిగా కారుదిగి ఒయ్యారంగా, నిర్లక్ష్యంగా నడిచింది రాణి.

'చూశావా! రాణికొప్పులో క్రొత్తరకం పూలుచేరాయి!' గుమస్తాలు గుసగుసలాడుకున్నారు.

రాఘవరావు విపరీతంగా మథనపడ్డాడు హృదయంలో రాణిగర్వం చూసి. [illegible] మేడమీద తనగది కిటికీలోంచి ర [illegible]

★ అన్వేషణ ★

బయటికి చూస్తూ రాణి ఎవరి కారులోనో దిగడం గమనించాడు. తనకు చేస్తున్న ఆకాశరామన్న ఉత్తరాల్లో నిజం లేక పోలేదని నిశ్చయించుకున్నాడు రామనరసు. రాణి ఆఫీసులో తనసీటులో కూర్చుని పని మొదలు పెట్టింది. రామనర తనను చాల సార్లు పిలవడం రాణి గమనించింది. అందంతో మానవుల సహజమనో దౌర్బల్యంను దోపిడిచేస్తూ ఆకర్షణ వెదజల్లుతూ స్వప్రయోజనాలు సాధించుకుంటూ శీలం చెడ గొట్టుకోకుండా నేర్పరితనంతో బ్రతికిన తనకు ధనంతీసికొని ఉద్యోగాల పేరుమీద శరీరమమ్ముకునే సునీత వచ్చాక, ఎక్కువ కాలం ఆమెతో ఒకే ఆఫీసులో ఉంటే అవకాశాలు తగ్గిపోవచ్చుననుకుని నిశ్చయించు కుంది. పోట్లాట జరిగాక సునీత నిర్లక్ష్యంగా రాణిని పలకరించడమూ మాని తక్కిన గుమాస్తాలతో కూర్చుని గంటల తరబడి వెకవెకలు పకపకలు సాగించేది. ఆ పకపకల వెనకాల తన్ను గూర్చి హేళనలు అర్థంచేసుకుని ఓరిమితో మౌనంగా కాలం గడుపుతోంది రాణి.

కాబోయే తన సినీతార జీవితంగురించి ఊహాగానాలు చేయసాగిందిరాణి...

రెడ్డన్న కారు మద్రాసులో పెద్ద బంగళా ముందు ఆగింది. బట్టతల మనిషితో రెడ్డన్న అరగంటసేపు తీవ్రంగా సంభాషించాడు. రాణి ఆకార సౌష్ఠవం, అందాల ముఖం ఆ బట్టతల మనిషి పరిశీలించాడు...రాణిని పిలిచి ఏదో నాటకం సంభాషణల పుస్తకం తెరచి చదవమన్నాడు ... చదువుతూ రాణి చేసే అభినయం కళ్ళజోడులోంచి చూసి, పులికి, చిరునవ్వు నవ్వి, బల్ల గుద్ది షభాష్ అన్నాడు ...తక్షణం టైపిస్టును పిలిచి కాగితం టైపు చేయించాడు...ఒక సినిమాలో నాయికకు పోటీయైన మరో స్త్రీ పాత్ర...చంచల చిత్తయైన నాగరిక స్త్రీగాథ నటించాలి ...కాగితంమీద సంతకం పెట్టింది ... పాత్రకు సరిగా జీవితంలోని అనుభవాలు కూడ సహాయంచేస్తాయి...

రెడ్డన్న మద్రాసులో చిన్న బంగళా తీసుకున్నాడు ... మరి యమ్మ, తనూ అందులో నివసించడం ... సోఫాలు ... పందిరి మంచాలు...పూలకుండీలు...నిలువుటద్దాలు ... అందాల ప్రకృతి దృశ్యాలు ఫోటోలు—గోడలకు ... నౌకర్లు...మాలీ... కారు డ్రైవరు — అన్ని హంగులతో కూడిన నివాసం...

స్టూడియోకు రోజూ కారు వచ్చి తీసుకు వెళ్ళేది ... గంటసేపు ముఖంనిండా కోటా కొట్టుకొని అందంగా తీర్చిదిద్దుకోవాలి శరీరం. మేకప్ టెంట్...క్రింద సోఫాలు... మాట్లాడుతుంటే విద్యుద్దీపాలకాంతులు ముఖం వేడెక్కి పోయేలా ... ఆ వెలుగుల్లా మీద పడడం...సంభాషణల మధ్య 'కట్' అనే అరుపులతో నటన ఆగిపోవడం...మళ్ళీ నటులంతా ఆవేశం తెచ్చుకుని రంగంలోని పాత్రల రూపాల్లో లీనమయి నటించడం... దర్శకుడు హఠాత్తుగా మధ్య ఆపి నటనలోని వివిధ భంగిమలు, ముఖ కళవళికలు ప్రదర్శించడం ... చివరకు శ్రమతో ఒక రంగం పూర్తి చేసుకుని కోటాలు కడుక్కుని బడలికతో యిల్లు చేరడం...

మొట్టమొదట నటించిన సినిమా వెలువడింది. ప్రేక్షకులు తండోపతండాలుగా సినిమా చూస్తున్నారు...రాణి చంచల చిత్తయైన నాజూకు నాగరిక స్త్రీగా చూపిన శరీర వికృతి చేష్టలు, (?) సొగసు నడకలు... ప్రేక్షకులు చూసి ఈలలు వేయసాగారు... ప్రతిచోట సినిమా శతదినోత్సవం చేసుకుంటోంది... నగరాలకు రమ్మని ఆహ్వానాలు...సినిమా థియేటరు యజమానులచే పూలహారాలు ... పత్రికాధిపతులతో యింటర్వ్యూలు...తన ఫోటోలు పత్రికల్లో పడడం...ప్రథమంగా వెండి తెరమీద విజయవంతంగా నటించి, అమోఘనటనా కౌశలం చూపిన రాణి ... చిన్న జీవిత సంగ్రహ చరిత్ర...చెప్పడంలో కొంత అబద్ధాలు కల్పించక తప్పలేదు ... గోడలమీద ప్రతిచోట తన ఫోటోలే-అనేక భంగిమల్లో రూపాల్లో...నగరాల్లో పర్యటిస్తుంటే తన కారు వెనుక పడిగాపులుపడి చూడాలనే గందరగోళం చెసే ప్రజానీకం గుంపులు...

అప్పటి తన స్థాయి. గౌరవం, ప్రతిష్ఠ, గొప్పతనం ... హు ... సునీత ముఖం డిల్ల పోవాలి...

రాణి ఊహాగానాల్లో కోపంగా సునీతను చూసి తల విసురుతో ముఖం చిట్లించుకుంది.

ఆఫీసు ముగిశాక రాణి బయటకు వచ్చింది బస్సుస్టాండు వైపు నడవడానికి. రెడ్డన్న చావర కారులో కూర్చుని ఆఫీసు కాంపౌండు ఎదుట నిలబడ్డారు. రెడ్డన్న పిలిచాడు చెయ్యి ఆడిస్తూ. రాణి ఇంతకుముందే కారు తనకోసం ఎదురు చూస్తున్నదని తెలుసున్నట్లే తిన్నగా పోయి కారులో కూర్చుంది.

"కొన్ని పనులు చూసుకొని హోటలుకు బయలుదేరాం...దారిలో మీ ఆఫీసు కనిపిస్తే నువ్వు ఆఫీసు వదిలే టైమయిందని తెలిసి ఒక నిమిషం ఆగాం...తొలోపుగా నువ్వే వచ్చేవు బయటకు!" రెడ్డన్న మీసం మెలి వేస్తూ నవ్వాడు.

డ్రైవరు తిన్నగా కారు హోటలు వైపున నడిపించాడు. హోటల్లో రాణి, చౌదరి, రెడ్డన్న సుష్టుగా ఫలహారాలు చేశారు. తిన్నగా రాణి ఇంటికి వెళ్ళారు. రాణి దుస్తులు మార్చుకుంది. రెడ్డన్న కోరిక ప్రకారం మరియమ్మతో రాణి సినిమాకు బయలుదేరింది. అంతా సినిమాలో హాయిగా గడిపి ఆనందంగా యింటికి చేరారు.

"రాణీ... రేపు ఆదివారం మీకు సెలవే కదూ... నేను గండిపేట వెడుతున్నా ను-డాలని... నువ్వు కూడా రావాలి కాల క్షేపానికి!" నవ్వాడు రెడ్డన్న.


"అటువంటివాటికి అమ్మాయి అభ్యంతరం చెప్పదండీ!... అందమైన చారిత్రక స్థలాలు చూడడమంటే అమ్మాయికి చాలా సరదా!" వక్రంగా నవ్వింది మరియమ్మ మర్యాదగా.

"అలాగే నండి!" రాణి రెడ్డన్నను సంతోషపెట్టాలనుకుంది తనభావిసినిమాతార జీవితం తల్చుకుని.

మర్నాడు మధ్యాహ్నం కారు ఒంటిగంటకు రాణి ఇంటిముందు ఆగింది. రెడ్డన్న ఒక్కడే కారులోంచి దిగాడు. 'చౌదరికి తలనొప్పి, జ్వరం వచ్చిందని డ్రైవరు సినిమాకి పోయాడని చెప్పాడు రెడ్డన్న. రాణికి కొంచెం భయం కలిగింది. ఒంటరిగా రెడ్డన్నతో వెళ్ళడమా అని. మరియమ్మ తాను కూడా వస్తానని అనదలుచుకోలేదు రెడ్డన్న ఇచ్చిన వంద రూపాయలకు, ఏదో విధంగా అతన్ని సంతోషపెట్టడం తనధర్మం కదా అని. తన మనస్సులో మరో విధంగా భయపడుతున్నట్లు రెడ్డన్నకు తెలిస్తే అసభ్యంగా ఉంటుందని, మౌనంగా మామూలుగా ముస్తాబయి, పర్సులో రెండు రూపాయిలు తీసుకుని తయారయింది ప్రయాణానికి రాణి.

రెడ్డన్న స్వయంగా కారు నడుపుతున్నాడు. కారు తీవ్రవేగంతో పరుగిడుతోంది. జనంగుంపులు, దుకాణాలు, నగర మధ్య వీధులు దాటి, నగరపాలిమేరలు విడిచి, నిర్జనప్రదేశంలో ఒంటరి బాటల మీద ప్రయాణం చేస్తోంది కారు. చుట్టూ ఏపుగా పెరిగిన రావి, చింత, నేరేడు, సీమచింత గేదు చెట్లు రివ్వున గాలిలో ఎగురుతూ రొదచేస్తున్నాయి. గాలికి రాణి ముఖంమీద శిరోజాలు ఎగురుతూ, చీర రెప రెపలాడుతూ శబ్దం చేస్తోంది. రెడ్డన్న కారులో ఉంచిన ఫలాలు, ఆపిలుపండ్లు, అరటిపండ్లు, ద్రాక్ష, రాణి నోరూరించాయి. రాణి ఒక కమలాఫలం తీసుకుని, వలుచుకుని తినసాగింది.

రెడ్డన్న హైదరాబాదు నగరవైభవం, చుట్టూ ఉన్న సుందరప్రదేశాలు, నవాబులు పొందిన అనుభవాలు, గాథలు, రాజుల జనానా గురించి గూఢంగా శృంగారరసం చిమ్ముతూ విచిత్రంగా మాట్లాడుతున్నాడు.



"...అనలే తుప్పుపట్టినకత్తి... సెప్టిక్ అవుతుందనే జాలేనా లేదా?"

కె. రామకృష్ణ రావు.

ఏమీ తెలియని అమాయకురాలిలా రాణి అన్నీ వింటూ ఆశ్చర్యం వెలిబుచ్చుతూ కిలకిల నవ్వింది.

రాణి ముఖం హఠాత్తుగా ముఖకవళికలు మార్చుకుని భయంతో నిశితంగా పరిసరాలు పరీక్షించింది. క్రిందటిసారి కృష్ణమూర్తితో గండిపేట వచ్చినదారికి యీ దారికి చాలా వ్యత్యాసం కనిపించింది. తుయ ఆస్పత్రి, కొండగుట్టలు ఎత్తుపల్లాల రోడ్డు, తుమ్మ చెట్లు... అనేక వింతప్రదేశంలా కనిపించింది.

మరో అయిదునిమిషాలలో రెడ్డన్న కారు ఆపాడు... దూరంగా శిథిలమైన బంగళా ఒకటి కనిపించింది...

"రాణీ!... అవి పురాతనపు నవాబుల బంగళాలు... చూసివద్దామా?" రెడ్డన్న మామూలుగా నవ్వుతూ ప్రశ్నించాడు.

రాణి కాదనలేక పోయింది.

ఒక నిశ్చితమైన దారిలేక ఛుట్టలు ముక్కతుప్పలు గులకరాళ్లతో నిండి పచ్చగడ్డి అల్లుకుని ఆ ప్రదేశమంతా ఉపయోగం చెయ్యని స్థలంలా ఉంది. నిల్చుకండువాలో నాల్గు పళ్ళు లేసుకుని ఊగుతూ రెడ్డన్న నడుస్తూ రాణిచెయ్యి పట్టుకుని ముక్క తుప్పలు దాటిస్తున్నాడు. ఒక ఫర్లాంగు నడవగానే ఈతచెట్లు, క్రింద కొండరాళ్లు... దుబ్బుల మధ్య సీతాఫలం చెట్లు... శిథిలమైన బంగళా ఎదురుగా పసరు ఎక్కిన కోనేరుంది... గోడలు పడిపోయి, పాలరాతిగోపురాలతో మూడు అంతస్తుల బంగళా కనిపించాయి. ఆ బంగళాలోకి ఎవరూ వచ్చిన అలికిడి లేదు. దుమ్ముధూళి, నిండి, బూజులతో అసహ్యంగా ఉంది. పైన పైభాగంలో గబ్బిలాలు తిరుగుతున్నట్లు కనిపించాయి. గోడ

రాలచివర పావురాల గుంపులు కువకువమంటూ ఎగురుతున్నాయి.

ఆ శిథిలమైన బంగళా వరండాలో దుమ్ము దులుపుకుని కూర్చున్నాడు రెడ్డన్న. తన కండువాపరచి రాణిని కూడా కూర్చో మన్నాడు.

"నాకు యిక్కడ భయమేస్తోందండి!... త్వరగా పోదాంపదండి!" రాణి అమాయకంగా అంది.

రెడ్డన్న పకపక నిర్లక్ష్యంగా నవ్వాడు.

"నడివయస్సులో నవనవలాడుతూ అందాలు విరజిమ్మే నీలాంటిపిల్లకు భయమెందుకూ?... ఎవరైనా పడితే వాడు ఆదుకుం రక్షిస్తాడు!" రెడ్డన్న మీసం దువ్వాడు.

ఆపిలుపండు కోరికి రాణిని తినమంటూ బలవంతంగా చేతుల్లో పెట్టాడు. రాణి అసహ్యం వేసింది రెడ్డన్నపైని.

"రాణి! ఎందుకు నటిస్తావు అమాయకంగా... మనం యిక్కడికి ఎందుకు వచ్చామో నీకు తెలుసనుకుంటా!" రెడ్డన్న రాణిచెయ్యి పట్టుకుని తనమీదకు లాక్కున్నాడు.

రాణి కోపంగా చెయ్యి విదలించుకుని లేచి నిలబడింది.

ఎక్కడికి పోతావు?... వెళ్లు!" రెడ్డన్న హాయిగా కాళ్ళుచాచుకుని నిర్లక్ష్యంగా పకపక నవ్వాడు.

రాణికి పరిస్థితి అర్థమయింది.

"మర్యాదగా నన్ను యింటిదగ్గర దిగబెడతారా... లేకపోతే!" రాణి బెదిరించింది లోలోపల తన బ్రతుకు ఈరోజు అభాగ్యం కాగలదని భయపడుతూ. ★

(ఇంకా ఉ

కొమరయ్య కొలత

సిరికాకుళం బంగనబయలుగా ఉంటూన్న అలనాడు, పాటిసీమను పరగణా చేసి, కోట కట్టించి అష్టభుజాలుగా పేటలు కట్టించి, వేణ్ణానది గట్టు కట్టుదిట్టము కాంగా కన్నునివంత పేర తోటలు నాటించి,— ప్రజలు తనకు తోడుంగా ప్రజలకు తాను నీడగా, ఏలికగా, ఎకిమీడుగా, ఆదరించే తండ్రిగా, కొలుచుకునే దైవంగా, సుఖపడుతూ సుఖపెడుతూ, కరువు కాటకం పొలిమేరల దరికి రాకుండా తరిమికొడుతూ, మూడు పూవులూ ఆరుకాయలూ కాయించిన రవిరాజా యిలవాసి పదునారు తరాలుగా, ఆకలిమి, అల్లంతబలిమి, యిసుమిక్కిలిగా పెంపొందంగా—

అలనాడు, ఆటు ఏడుతరములవారికీ, పేరు తెచ్చిన మనుమంచిరాజు, కోనలో తొలి కోడి కూత వినంగనే మేలుకొని 'పంచ కన్నెపులుగు కోతి! పంచు కొండమునవంగా పాహో! పావాలేయ్! పాహో!'— అని ఎలుగు ఎత్తి కులదైవం కొమరయ్యకు కైమ్రోడ్పరికలు విన్నపాలు పలికినవాడై, సీమాలు తీర్చుకొని, రవ సెల్లా కట్టి, బురుసా నీరుమాలు ముంగులుంగా తలకు చుట్టి, పట్టుధట్టీలో పైడిగేరల కైజారు మురించుకొని, పిడి బట్టు సింహతలాటరాయుడు ఈ చేత అచేత, పులివడి వాడి పెంపల బరిసె లందుకుని, —

కీకారణ్యముగా ఉన్న కోనలోనికి, కొమరయ్యాను కిరుసనుడిగెందుకు కదిలి పోగా—

జడల మర్రి క్రింద నడిచే వేళకు, కొమ్మమీదనున్న కొండముచ్చు కిచకిచమని చెక్కిరించగా, ముకో కొమ్మ నారసు పల్లటీలు కొడుతూ ధూర్తపిల్లి గుర్రుమనగా, గిజిగాడి గూడు పట్టు పెరిగిపోయి, నేలరాలగా, పెడికంటి పలుకగా, కోకిల కాకిగోల పెట్టగా—

ఇదేమా అని, ఎడమ కన్ను దరిదంత అదరిపడి కొమరయ్యాను ముమ్మారు తలచుకుని అడుగు తీసి అడుగు వేసి వేయంగనే—

చివర తీవ ముంగాలికి చుట్టుకోగా తెగ తెంపి—చీకటిమూసు పోతగా ముంపుతిరిగి, దాపటి తామరకొలనులో కాలుకడిగి కన్ను తుడిచి, వెలపలి గంగధారను ఒకసరి పుక్కిట పట్టి—

జనుల గుమూలందాటి, జేపల అడివిదాటి, అదుగో — పారువా పెక్కి నాటమూరాన, పొయ్యలు పెద్దగా మోదుగుల విద్దగా, రాలినపూవూ చెదిరొచ్చిన కకపచ్చటి పసిమిగా ఎర్రాటికెంపుగా మారెత్త కంబళిపరచినట్లు - పట్టుకట్టంగా - ఆకడ కస్తూరిపట్లు జేగుర్లువిరబోసి, మెలమెల్లగ ఊగాడుతూ జేకొట్టుతూండగా, చిక్కటి, ముదురుపచ్చ గొడుగుపట్టినట్లున్న సన్న మామిడి నీడను. బలి బల్లి పడగల వాలజాగులు పారాడుతూండగా, తనకులం నాయకులు నీమంతప్పక కొలుచుకుంటూన్న జేజే, తనకంటికి కప్పురరేక. కొమరయ్య కనుకోకాగా—

కొమరయ్యా—కిరణాన్న వాక్కు వెంబడే కొండలు దద్దరిలే హుంకారం కోనంతటా కలయజాట్టి మోగగా, లేడికమల్లే ఎగిరి, సింగపు ముమును దుమికినాడు మనుమంచి రాజు.

అయ్యపాదాలవరిని, ముమ్మొనవాలును బరాబరులుగా, పొకరలి కొలుచుకుంట ఉన్న వయసొచ్చిన పడుచూ, పరపమున్న పసరైన చిన్నవాడూ, వెరసి—వెరసి ఆ బొబ్బరింతకు ఉలికిపడి, — ఆదుముకుడు విని వినంగనే అయ్యపాదాలమీద తామర రేకలుగా ఉంచిన మాపులు పెంగుమనంగా—

తన తోడబుట్టినదాని కాళ్ళ పసుపు పారాణిచూసి — కంటికాటుక రేక చూసి, కల్యాణతిలకం చూసి, చెదరని ఆమూపు మాసి పెదవిని చిరునవ్వు చూసి, మనుమంచిరాజా — కొండమల్లారా! — అని దద్దరిల్లి, బరిసెలు త్రిప్పి, కుడిఎడమ చేలనుదిగేసి, బరిసె కొమ్మకు ఊతంగా అనుకుని, జాలజేపాటు తప్పకున్న నిప్పులు చెరిగే కనులను చెప్పతో చిక్కబట్టి—

ఏతమ్మ విదుదరాలా! నీవు, మాకూట పెరిగిన చిలకవేనా? మాతల్లి కడుపు చలువ వేనా?

దైవాని కొక్కడికే కిరుసంచిన గండరగండడు, పన్నుకన్నవాడు గారాబం చేసిన కన్నెకోమలివేనా?

నాతోడబుట్టిన మాదలదేవివేనా? — అనంగా, —

—ఆ చిన్నదాని వాలుగన్ను చిఃలిచేసిన కజ్జాల తామసాన తసుకొమనంగా, తిగవు కౌదని, తలవంచి పెదవి మునిపంటను అదిమి అన్నకు మాజాన ప్రొమొక్కి, పెసెనున్న తాళిమునిగోట రాపాడుతూ, తనలో తాను ఏమనుకున్నదీ.—

కొమరయ్యా! కోనలేలు మెంవగాడు నా నుదుటి కుంకుమ చూసి కోపగించు మన్నాడు; పన్నుచలువున్న బిడ్డ, మా తల్లి కడుపున నాకన్న ముందు పుట్టిన బిడ్డ, దండించే దర్పాన పలుకుతున్నాడు;



మల్లాది రామకృష్ణశాస్త్రి

మా కులానికి మాణిక్యం, తాళ్ళకోటనా,— మముకన్నవాడు, మిముకన్నవారి అడుగులకు మడుగు లొత్తుతూ, కొపురము సిన, ధనవాటిక అంతటికీ యింక మణిదీపిక గొక్క చేసా—! అయ్యా,— మా అన్న పరచేనా, నన్ను మరచినా — నీ సన్ని, యింతమాట విలపుట్టినయ్యా!

మా తండ్రి శివలింగ భోగం, ఫలవృక్షాలు పెంచెనే కాని, పగలు పెందలేదే— తాను, లోకానికి పెట్టని కోటగా ఉంటినని గురుతుగా కోట కట్టించెగాని, నన్ను మించిన వీరుడు లేదన్న బిరుదుకు కాదే!

పులికి పురుడుపోసి, కూనలకు అంటు మిడితోట ఆటపట్టు చేసినవాడు — జాతిగల గులు గట్టునూ పుటనూ పట్టి పోసేల ని. చందనవనం నిర్మించిన వాడు — మా తండ్రి పెంపకాన, పులులు గంగిగోవు లైనాయి, కాని పుత్రుడీ తీరాయె నేనయ్యా! —

నిలువ నీడకలదని మన పేమకు, యీ వీరుడు తరలివచ్చినాడు — మా అన్న ఆద రించినాడా! నిలువనీడలో తనకన్న ఘను డాయెనని, అతని రాసిరి తనకు తలవంపులై, అతని మగటిమి, తన పదవికి చేటౌనని. పరువు మాలి పట్టి చెరనుంచెనే! యీ దేవిరాజ వంశోద్ధారకుడు.

చెరనుంచినా, హాని వాడలేదని ఎందు ంత ఆక్కసు: నిడ నిప్పద్వరమైనా, నా హోదని వాడని ఎందుకంతపగ-మాసీములో రాగా, చిట్టెలుకనైన యింటి వరకౌన వేయదే, ధిక్ — మా అన్న మనిషిజన్మ ఎల ఎత్తె నయ్యా! —

ఈ వీరుడి తలదీయించు తలపు మా అన్న కలిగినది: ఆ పాపము, తన దొక్క డిదే కాదని, లెంక లతో, గుసగుసలు పోయినాడు. కుడెలు విరిచి, కాలు తేసేనని ఆపజాపి, బెదరించి, వారిని ఆకట్టినాడు: కాని, మా లెం కలు తల్లితోడూ కలిగినవారు, వాన్ని మరా వ ని వారు— నాకర వాపోయినారు: శివ లెంక వోడు కులాన మసలము పుట్టినమా అని అంగలార్చినారు: ఎలిన వానిమాటకు ఎదురాడ లేము: అదిరుని పాతిమార్చలేము. చెట్టుకొకర ముగా చెదరిపోయేము తల్లీ, మాకు సెలవిచ్చి పంపవమ్మా అని కంటతడి పెట్టినాగా: యింత చేటుమా కులానికి ముంగిశమా అయ్యా! —

ఆ అన్నకు తోడబుటిన దాన్ని సిగ్గేమి చేసితి నందువు అంబ పాదముల సన్నిధిని ఉన్న, మా తండ్రిని తలచుకొన్నాను. మహా దేవుని స్ఫటికహారంలో మణిపూసగా కుదురు కొన్న దేవరాజుకు కై మోడ్పు లిచ్చినాను. అయ్యా నీ పేరు పదింబదిగ గుణించుకొంటూ ఆ వీరుని చేరబోయినాను. తల తడవి కాపు చేసినాను. చేత చేయందుకొని ఈ కాపుకు తోడి తెచ్చినాను. కొమరయ్యా, నీవు కోన నంగా, అడులానికి కోడలినైనాను.

ఈ వీరుడి తలకాచి, మా అన్న తప్పు కాచినాను.

యిది-తగవు కాదా అయ్యా!

అని విని, పాము కుబుసమల్లే మెరమెరగా గిజ గిజ మనినాడు, మనుమంచిరాజా.

కొమరయ్యా-మారూట పలుక నేర్పిన చిలుక మనసు మెలివేసి దబ్బరలాడుతున్నది! -అనగా-ఆ చిన్నది,

అయ్యచేతి ముద్దుమ్మనవాలు, మొక్క పోయినదా - స్వామికి సత్తెము తప్పినా, సత్తువతప్పినా-తాను మెచ్చని మనువామాడి, అన్నా, నాతరమున్న, పెండ్లి కుమారుని, బావా అని పలుకరించి, పగ కన్ను. గప్పినా పరువుమాలిన వాడను కానని తెలియజెప్పతో శివలెంక వోడు కన్నవాడు, తే వీమాలినవాడు కాడని కొమరయ్యకు మనవిచేసుకో- చిక్కడు పసుపూ, గోరంత కుంకుమా పెట్టి, తల్లిలా క్షేమంగా పోయిరావమ్మా, అని నన్ను, సాగనంపు, అని ప్రాధేయపడింది:

మనుమంచిరాజా, నేయిపోసిన గుండ పెట్టు పగవాన్ని లీలా డు: బరికి, అందు కుని, మని తేల గిరుడుని కొత్త ఉం చి కత్తు ప్పర్ర కులపాలు చేసినాను: కొమరయ్యా, మా కు లాని కింక సిగ్గొక్క డా కే-అని రివ్వున మెక్కి విసుదిరగ గా-ఆ చిన్నది-అ న్నా! మా కులానికి సిగ్గొక్కడనే కా రాదు. నీయిలు తా మరతంపరకావలె— నీ లోగిలిలో కట్టిన ఉయ్యాలలో ఊ గా అన్న పసిపాప పేవ త్రిగు కోడలు కావలె.

కల్లా! —


అన్నా! కాను



★ కొమరయ్యా కోన ★

కళ్యాణ సన్నిధిలో కోరిన కోరికల్ల కాదన్నా! నీ మనసు నేను మార్చ లేను. నీ అక్కడకు నేను తీర్చలేను, నా

కొమరుడు కోడలూ మనసార ఒకచిన్ని మగవాని కనీ - ఆ బాలపాపడు తాత అనని - అప్పుడే కింకమూ హుంకరింపూ



ఏమానో.

ఆ చినదాని పెదవిదాటని చిరునవ్వు, అన్న కంటపడలేదు. వెనుతిరిగిన వాడు, మను తిరుగ లేదు. భావను పలుకరించ లేదు.

మాదలా! కొమరయ్యాకు నరబలి హితవు కాదని - తనుమాడక విడచినాను. నాకు కానివారు మాపీములో - ఉండరాదు: అని అడుగు ముందుకు వేసినాడు. అందుకు ఆ చిన్నవాడు చిన్నబోయినాడు. ఆచిన్నది చిరునవ్వు రూన లేదు తల్లి పసిపాపను లాలించిన తీరున మరీ మరీ ముద్దుగా ఏమన్నదని! అన్నా! నేను నిగూఢ మేలు కొనినవేళకు - గూడుకూసింది. నీ నెత్తురు కళ్ళ జూసినాను! నీకు కానిదాన ననిపించు కున్నాను! కాని, అడుగుముందుకు వేయకు. ఆయనొక్క అడుగుపడితే,- కావలసినవారు కలకాలం దూరమయ్యేరని, కులముస్వాములు చెప్పలేదా! - అన్నంతలో మనమంచి రాజు - ఆగి మెరుపల్లె అటుతిరిగి తిరుగుతునే, బాకులందుకుని ఒక్కుమ్మడిని విసిరినాడు! దూసుకువచ్చిన బాకులు ఆచిన్నది అలవోకగా ఒడిసిపట్టి అన్నా! ఇవి నీ అల్లునికి అరణమనుకు నేను :— అని సుతిమెత్తగా పలికి, ఆబాకులు, సరసనున్న వానికి అందించి-పిడికిళ్ళు అర విప్పింది. బాకులందుకొన్న, ఝడితలో, అంచులు గీపాడగా, మాదల చేతులు, గీరల నెత్తురులు కమ్మి, నీరెండసోకిన కెందామరలై, చిరుగాలికి, రవంతి కదలు తంగేడు గుబురులై,-నులివేడి లేగురు ముద్దలవవి: ఆ అరచేతులు పచ్చపట్టు మీద అద్ది-మాదల మననం చేసెనుగదా -

కొమరయ్యా-ఆడితప్పనివాడు మాతండ్రి -అంతవాడి కొడుకు, అన్నమాట తప్పని వాడు మా అన్న—కాని, ఆవేళాన పలికిన పలుకు ఫలించరాదు, అన్నకు తోబుట్టువు మీది ముక్కుల నేలపాలు కారాదు. నీకు నీసపట్టి, కొలుచుకునే లేమావి తీరున, మా అన్న మనసు, కలకాలం, చిగురువాడక, పూతిరాలక, కసటుదనం మారి, తీయగా, ఉండవలె. మా అన్న మాపులు, ఎత్తివచ్చిన నాడే వేడీరగులుమాని రసపాళిపుమందున తడిసిన మల్లెలు కావలె - ఆ కనులు మెల మెల్లన విప్పారి దల్లగా, చెల్లెలి నాదరించవలె-ఆయ్యా, నాతోడబుట్టినవాడు, నాకు దీవెన కావలె!—

—మామిడి చిగురు మెరమెరలాడింది: దూరాన కోయిల ఒక్క పలుకు పలికింది: కొమరయ్యా పాదాలచేరువను పారాడు బాలనాగు, బుల్లిపడగ విప్పి తొలిసారి బుస కొట్టింది: కొమరయ్యా మోమున, రవంతఎండ పొడకట్టింది:

మాదల వంచిన తల ఎత్తి చూసింది: మన మంచిరాజు కనుచాటయినాడు—

ఎండ కన్నెరుగనిదానా, ఏలినవాని గారాల చెల్లెలా - నమ్మినాదానికై నావు!

అన్నకు కలకోలము దూరమైనావు: చింత లేదుకద! చిగురువ్వ నూనవుకద! —అని ఆ చిన్నవాడు, గెక్కిలి గువ్వగా, కొన్నది, కనులార కలకలలాడింది: యిద్దరూ కలిసి కదలినారు:

అక్కడ, కోటలో, మనుమంచిరాజు, చేయి చెక్కిటనుంచి, తెప్పవాలని మగతిలో. మనసు ఎదురుతిరిగిన మైకంలో. కూలబడి ఉన్నాడు. మా తల్లీ నవ్వులేని కోటలో పట్టపగలే చీకటులు కమ్మెనే — అని పలవరించినాడు. ఎంతకొడికట్టినా వేకువ నాపకు రాలా! అని పలవరించినాడు: కోమరయ్యా నేను చేసిన పాపమేమి, నాకీ శాపమేమి- అని వాపోయినాడు:

కోమరయ్య కోనకు వేకువనే పైన మైన ఎక్కినాడు—కలనైన ఎన్నడూ, నడికిలో నడవసిలో దుమునుతనం సోకని మొనగాడు కొలువులు నిలువుబడటుల, ఎవరో వెన్నంటి తరిమినటుల, హుటాహుటి కోటకు తిరిగివచ్చినకేమో— పలుకరించిన సామంతులను కంటజూసెడాయె. లెంకలు బరాబరులు చేయగా, గమనింపు లేదాయె కోనలో, ఏమి వింత పుట్టెనో అని, మనుమంచిని ఎత్తిపెంచిన కొలువు కాదు కదకోటి, దుర్గనీరు కుక్కుతున్నాడు. తానూ ఓమూల కూలబడినాడు.

మనుమంచిరాజు, కలో మెలకువలో తెలియని అయోమయంలో పడి ఉన్నాడు అదిగో కొమరయ్య కోన, గుతువులు తిరిగిన నిగారింపులో ఉన్నది: ఆ నీడలో తన చెల్లెలు-అద్దాలలో, బాలపాపడు: వాడేనా, తను కాబోయే అల్లుడు— కాదు — ఎన్నటికీ కాదు: తన యిల్లాలు, గొల్లడాలు!—

ఉయ్యాలలో పసిపాప కవ్వుమన్నది- అదేనా - మాదలకు కోవలు! కారాదు: ఆ బాలుణ్ణి బ్రతుకనీయరాదు.

కోనలో నరసంచారం లేదు. తీవెల ఉయ్యాలలో బాలుడున్నాడు: తాను ఎత్తుకొనిపోయి, పులులు కాపురమున్న మాబిళ్లలోకి విసిరివేసినాడు: తన చెల్లెలిగర్భవాసము ఊడిచిపెట్టినాడు. తన కూతురు మాదల కోడలు కానక్కర లేదు.

ఉయ్యాలలో బాలుడేడీ - పులి కరచుకుపోయినదని - గగ్గోలు: కొండల పెట్టు గుండెల అంతలో శాంతి. తనకు కూతురూ లేదు. అల్లుడూ లేదు.

లేడా! - మరి వాడెవడు - పులి మీద కోనలో స్వారీచేసేవాడు మాదల నాతండ్రీ అని పలుకరించినవాడు — అమ్మా! మామామ కూతురు, నాకు కనుపండువుగా, సిగలో జాజులు మల్లెలు తురుముకున్నదా లేదా— తిన్నది తాను తెలియలేని అహంకారి. మీ అన్న కన్న కూతురు - ఆ అమాయకురాలు ఏమన్నా- అని అడుగుతున్న వాడు—వాడా తన అల్లుడు —పూవులలో తానొక పూవుగా తీవెలలో తానొక తీవగా, మలగిపోయిన

★ కొమరయ్యకోన ★

అచిన్నది—జాడు చేయందుకొనగ కను లప్ప గించి కలకలలాడిన చిన్నది—తన కన్న కూతురా? కాదు. కాదు: అనుమానం నిలువ రాదు.

కైజారందుకొని, కత్తిదూసి, ముందుకు దుమికినాడు: చందన వనంలో నాగులు తొక్కులు వచ్చినట్లు దూసుకువచ్చి, వసి గలతో కొట్టుకొని—కాపు కాచినవి: మాతండ్రి చేసిన మేలు తలచి తొలగిపొమ్మని చేయెత్తి మొక్కినాడు. నాగులు లేవు. యిక తెగ వేయవచ్చు. ఇంకొక్క దుముకు దుమికి నాడు: నేల యీనినట్లు పులులు వచ్చిపడి నవి. తన చేతివాలుకు జంకలేదు — తొను

ఒకడు: (ఫోన్‌లో) 'ప్రేయసీ-నన్ను గూర్చిన నీ అభిప్రాయం తెలియపరుస్తే'...

ఆమె: 'ఎబ్బే అది ఫోన్ ద్వారా సాధ్యపడదండీ—దగ్గర ఉన్నప్పుడు గట్టిగా తెలియచెబుతాను.'

హుంకరించగా...వాని వాలము లైన కదర లేదు. తనకు కాలుచేతులాడ లేదు. తన కూతురూ, మాచలకన్నవాడూ చిరునవ్వుతో ముందుకు అడుగువేసినాడు. తానేడీ-ఏమైనాడు-ఆచిన్నదాని పందిట బాలపాపడు-తానేనా-చిన్నా, ఆకోరచూపు చూడు, ఆమూతి బిగింపుచూడు, ముమ్మూర్తులా, మా, మామగారే-అని, మాచల కన్నవాడు, పలుకుల కికురించినది, తన్నేనా-

ఓరి గటువాయి-మా అన్న, నీ అద్దాల పాపడు కాగనే అంత లోకువాయెనటరా-కన్న నిచ్చినవాడురా, గారవించవలసిన వాడురాఅని, మాచల, వానిని చనవుగా ఆదరించి, అక్కున చేర్చుకొన్నది తన్నేనా-కీ అత్తా, నీఅన్నకు నీవన్న ఎంతఅపేక్షో మాకు తెలియదా, నీవు అందుకోగానే, పిడికిళ్ళు బిగించినాడు చూడు, కాళ్లా చేతులా నీతో యుద్ధమాడుతున్నాడు చూడు-అని తనకూతురే వా పలికింది. ఒసే నాపసానీ మా అన్నకు నేనన్న ప్రాణమే. చిన్నవాడు నన్నెత్తి ముద్దుచేసినాడు: తన అంతవానిని నేను బాలపాపను చేసి ముద్దులాడుటా అని అయ్యకు కోపము వచ్చినదే-అని హత్తుకొన్నది-తన్నేనా-అన్నా! అడుపడుచు ఎల్లకాలమూ తమ కనులముందరనే ఉండవలెనని కన్నయింటివారు కోరుట సహజమే. తల్లి మొగమెరుగనిదానిని; దాదులకు అప్పగించక తండ్రి పోషణ చేసినాడు. నీవు క్రిందదించక లాలనచేసినావు. నీవన్న ప్రాణముకాదా; నాకు, కాని అనువైన ఆశ్రయము కరవు చేసిన లతలు కర్రిల్లునా-అమాయకుడా, చెల్లెలిని విడిచి వుండలేక బావమీద హుంకరించినావా? అన్నా, నీకా వీరుడిమీద పగ-విలువిద్దెలో నిన్ను మించెనని కాదు-మరే అంగుకూ కాదు.

నన్నా వీరుడు చూడగనే నాకన్ను అతని పరమైనది. అదినీ కంటపడి, నా చెల్లెలు వాకు దూరమా నేమేఅని, మనసు రగిలినది. మ. కులాన ఎవరికీ ఏ నాడూ పుట్టని బుద్ధి నీకు పుట్టినది-కాని, మన యిలవేల్పు కామరయ్య కరుణించినాడు. నా కోరిన కోరిక సఫలము చేసినాడు. అన్నా నిన్నొక్కటి నుణమైన ఇక విడచి ఉండవెన్నా అని పలుకుతూన్నది మాచల.

కరడుకట్టుకొనిపోయిన మనుమంచిరాజా దద్దరిలి మెలకువలోకి వచ్చినాడు. అప్పటికి కారెకు ప్రొద్దుఎక్కలేదు. పచ్చని చిగుళ్ల మీది చిత్తడి ఆరలేదు. అమ్మ మాచలా అని బొబ్బరించినాడు. తానున్న చోటునుంచి ఉరికినాడు.

మాచలా, అవీరుడూ, పదికారలు సాగినారు. వళ్లి బిగినిపట్టి నిలిపిన దుఃఖము ఆగలేదు. అన్నా అని ఎలుగెత్తింది మాచల-రావాకువలె కంపించిపోయింది.

అమ్మా! అని బదులుపలికినాడు మనుమంచి,-మాచలను తనఅక్కున చేర్చుకుని మాతల్లి మా అల్లుడు ఏ చెట్టు నీడనో ఊయల లూగరాదు. కోటకువచ్చి-ఊయలకట్టవమ్మా!-నేను కోనవీలు మెనగాడినికానమ్మా దర్పాన పలుకుతుండలేనమ్మా-నేను మా చేన లునికి, లెంకను, పిలిచి పిల్లనిచ్చెనని చేతులు కట్టుకొన్నవాని మీద-అలుక ఎందుకమ్మా-బావా-నేనుపనికిమాలినవాడినే కాని, నా విద్దె, తివలెంకకోదు మనుమరాలేదు!-నినుబోలిన వీరునికి పరువైన కోడలేను-అని పలుకగా-మాచల సాగరమంత సంతోషంతో-కామరయ్యా!-అని కనుల ముత్యాలు జాలువారగా-తన సరసనున్నవాని చెయుందుకొని, అన్నకు సరి జోడుగా మ్రొక్కినది. ★

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

16-12-1959 బుధవారం మొదలు
22-12-1959 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

మీ బుద్ధిబలంతో అనేక క్రొత్త విషయాలు తెలుసుకోగలుగుతారు. మీ మిత్రులు మీకు అన్నివిధాలా సహాయం చేయటం వల్ల మొదట్లో భారంగా తోచిన పనులు కూడా సులభంగా నెరవేర్చగలుగుతారు. ఫలితం కూడా బాగుంటుంది కుటుంబంలో సుఖసంతోషాలు లభిస్తవి. బంధువుల వద్ద నుంచి సంతోషవార్తలు తెలుస్తవి. ఇతరులకు ఉపకారం చేయగలుగుతారు. అయితే అందువల్ల మనశ్శాంతి తగ్గుతుంది. మీ ఆరోగ్యం లోపించగల అవకాశాలున్నవి. ఆహార విహారాలలో జాగ్రత్తగా ఉండటం మంచిది. సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. ధనాదాయం పెరుగుతుంది ఉన్నతస్థితియందున్న వారితోను అధికారులతోను సమావేశం లభిస్తుంది. గ్రహస్థితి అనుకూలంగా ఉన్నటువంటి ఈ సమయంలో నూతనమార్గాలలో ధనాదాయం, లభించగల అవకాశాలున్నవి. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. 18,19లలో పండితులతో ప్రసంగం, పుణ్యకార్యాలు.

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఈవారం వ్యవహారరంగంలో మీఆలోచనాశక్తితోడు ఇతరుల ప్రోత్సాహం లభిస్తుంది. శ్రమకుతగినంత ఫలితమున్నట్లు కనుపించగలదు. వృత్తి ఉద్యోగాలలో దేహశ్రమమాత్రం అధికంగా వుంటుంది. ఉత్సాహంతో పని చేయగలుగుతారు. ఒకరిద్దరు మిత్రులు యీ సమయంలో మీతో వ్యతిరేకిస్తారు. అందువల్ల ఎలాంటిచిక్కులున్నూ రావు. ఉత్తర ఈశాన్యదిక్కులనుంచి లాభకరమైనవార్తలు వస్తవి. తరచు దైవిక కార్యకలాపాలలో పాల్గొంటారు. విలువగల వస్తువులుకొనే ప్రయత్నాలు నిదానంగా అనుకూలిస్తవి. ఒకానొక సందర్భంలో మీ మాటను ఇతరులు తప్పుగా భావించుకోవటంవల్ల కలహాలు రాగల అవకాశాలున్నవి. ఆదాయంతో పాటు ఖర్చులుకూడా అధికంగానే ఉంటవి. కుటుంబంలోనివారి ఆరోగ్యం సరిగా ఉండదు. మీ గౌరవప్రతిపత్తులు పెరుగుతవి. 21, 22 లలో మనస్సుకు అశాంతి ప్రయాణ సూచనలు, బంధుమిత్రుల మూలంగా ఖర్చులు.

మిథునం:

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ప్రస్తుతం ప్రతిపనిలోను మొదట ఆటంకాలు కనుపిస్తు ఉంటవి. ముఖ్యంగా ధనసంబంధమైన ఇబ్బందులవల్ల మీ కార్యక్రమాన్ని సమయానుకూలంగా మార్పు చేసుకుంటు మొత్తంమీద గౌరవం కాపాడుకోగలుగుతారు. మీ వృత్తిఉద్యోగాలలో సాటివారి ఆదరము, సలహా బాగా లభిస్తవి. సంచారము, శ్రమ అధికంగా ఉండటంవల్ల మీ ఉత్సాహం తగ్గుతుంది. ఇతరులతోకలిసి చేయుపనులు నిదానంగా అనుకూలిస్తవి. పిల్లల ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. మీ సహాయం నిమిత్తం అనేకమంది ఎదురు చూస్తూ ఉంటారు. మొత్తంమీద ఈ వారం మీ నిగ్రహశక్తి. పరీక్షా సమయం స్నేహితుల మాటను నమ్ముకుని కార్యభారం పైన పెట్టుకోవటంవల్ల చిక్కులను ఎదుర్కోవలసివస్తుంది. మనస్సులో ఆందోళన, నిరుత్సాహము కనుపిస్తవి. బంధువుల రాకపోకలు అధికంగా ఉంటవి. 18, 19, 20 శుభకార్య ప్రసంగాలు, వినోదాలకై ఖర్చులు.

గ్రహస్థితి

కన్యలో రాహువు, తులలో శుక్రుడు, వృశ్చికంలో బుధ గురువులు, ధనుస్సులో సూర్యకుజశనులు, మీనంలో కేతువు, మిథున కర్కాటక సింహ కన్యలలో చంద్రుడు.

కర్కాటకం

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ధైర్యంతో అన్నిపనులు సాధించుకోగలుగుతారు. మనస్సుకు ప్రశాంతమైన సమయం, అనేకమంది మీ సలహానుపాటించి మిమ్ములను గౌరవిస్తారు. ఆదాయమున్నూ బాగా పెరుగుతుంది. అయితే కార్యభారం వల్ల మనస్సుకు శ్రమ కలుగుతుంది. ముఖ్య సందర్భాలలో పొరపాట్లు చేస్తారు. అందువల్ల కష్టనష్టాలు కలుగకపోయినా శ్రమపడి సవరించుకోవలసి వస్తుంది. శుభకార్యప్రయత్నాలకు అనుకూలమైన సమయం. మీ ఆలోచనలకు ఇంతకుముందు కనుపిస్తున్నటువంటి ఆటంకాలు తొలగిపోయి కార్యరంగంలో ప్రవేశించగలుగుతారు సంతానసుఖం మనస్సంతోషం లభిస్తుంది. స్థిరాస్తులుగాని విశేషమైన విలువగల వస్తువులుగాని కొనే ప్రయత్నాలు సుఖంగా నెరవేరుతవి, వృత్తిలో మీ బాధ్యతను చక్కగా నిర్వహించ కలుగుతారు. ఇతరుల కార్యభారం అధికంగా ఉంటుంది. 16, 17 తేదిలలో దుబారాఖర్చులు, త్రిప్పట, అకస్మాత్తుగా దేహబాధలు.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం.)

ఈ వారం అన్నివిధాలా బాగుంటుంది. వృత్తిలో ఇంతకుముందు కంటె మీ అంతస్తు పెరుగుతుంది సందేహము భయముతొలగి పోతవి ఆదాయం మీరు అనుకున్నంత విశేషంగా పెరిగే అవకాశాలులేవు. మీ ఆరోగ్యం మాత్రం సరిగా ఉండదు మధ్య మధ్య కలహ ప్రసంగాలు వస్తూ ఉంటవి. వాటివల్ల మీ గౌరవానికిగాని, ఆదాయానికి గాని ఇబ్బంది కలుగదు. కుటుంబంలో సాధారణంగా అభిప్రాయభేదాలు వచ్చినా వెంటనే అనుకూల పరిస్థితులు ఏర్పడగలవు. తలవనితలంపుగా ఖర్చులు పెరగటంవల్ల ఆందోళన కలుగుతుంది. మీమిత్రులు మీతో నిష్కపటంగా ప్రవర్తించక పోవటంవల్ల మానసికంగా బాధకలుగుతుంది. మీరు తలపెట్టిన పుణ్యకార్యాలకు ఆటంకం వచ్చి నిదానంగా ప్రయత్నించవలసి వస్తుంది. న్యాయసమ్మతంగా తోచినా కొన్ని సందర్భాలలో మీ అభిప్రాయాన్ని మార్చుకోవలసి వస్తుంది. 16, 17 లలో ఆదాయంలో అభివృద్ధి, కలహప్రసంగాలు, శ్రమ

కన్య: (ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

గౌరవప్రదమైన సమయం. మీ ప్రవర్తన మొదట్లో ఇతరులకు కష్టంగా కనుపిస్తుంది. నిజానిజాలు తెలుసుకున్న తర్వాత మీ ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తారు. అయితే సమయంలో ఓర్పుతో ఉండటం అవసరం. మీపట్టుదలతో అనేక ముఖ్య వ్యవహారాలలో విజయం సాధించగలుగుతారు విలువగల వస్తువులు కొనగలుగుతారు. బంధువర్గం వల్ల అంతగా అనుకూలత కనుపించదు ఇతరుల సలహావల్ల మధ్య మధ్య మీ కార్యక్రమాలలో మార్పులు రావటం మాత్రమే కాక ఖర్చులుకూడా పెరిగే అవకాశాలున్నవి. మీ ఆరోగ్యం బాగుండకపోవటంవల్ల మీ ముఖ్య కార్యక్రమాలలో కొంత ఆలస్యం యేర్పడుతుంది. అధికారులవల్ల అనుకూలత ఉంటుంది. ఈ సమయంలో ప్రయాణాలు సుఖంగా జరుగవు. బంధుమిత్రుల వద్దనుంచి

నిష్ఠూరమైన వార్తలు వచ్చి మీ మనస్సును చికాకు పరుస్తవి. 20, 21 ల్లో దండిగ ఖర్చులు, సంచారం, పుణ్యకార్య ప్రసంగాలు, శుభవార్త.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారం ఒకప్రక్క మీ ఉద్రేకాన్ని తగ్గించుకుంటూ మీ కార్యక్రమాన్ని సాగించుకోవలసి వస్తుంది. మీ సేవా, మీ సహాయము కోరివచ్చే మనుష్యులు మీ పరిస్థితులను అర్థంచేసుకోకుండా ప్రవర్తిస్తారు. మీ వృత్తి ఉద్యోగాలలో మీరు అనుకున్నటువంటి చిక్కులు ఏమీ ఉండవు. కాని ఆదాయం తగ్గటంవల్ల శ్రమకరంగా తోస్తుంది. పుణ్యకార్యాలు మీరు అనుకున్న ప్రకారం సలక్షణంగా జరుగుతవి. కుటుంబంలో సుఖం లభిస్తుంది. గౌరవప్రదమైన కాలం. మీకు ప్రత్యక్షంగా ఏవిధమైన ప్రతిబంధకాలు, కష్టనష్టాలు కనుపించకపోయినా మనశ్శాంతి మాత్రం ఉండదు. బంధువులవద్దనుంచి మీరు ఎదురుచూస్తున్న వార్తలు ప్రోత్సాహకరంగా కనుపించవు. వారాంతంలో అకస్మాత్తుగా ధనాదాయం పెరిగే అవకాశాలున్నవి. కోర్టు కచేరీలలో అనుకూలత ఉంటుంది. కాని అందువల్ల పెద్దగా ధనలాభం ఉంటుందని అనుకోవద్దు. 16, 17 లలో ఆయుధాలు మొదలయిన వాటివల్ల బాధ. పెద్దలతో మైత్రి, పుణ్యకార్యాలోచన.

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ,)

ఈ సమయంలో మీ మనస్సుకు చిక్కు సమస్యలు ఎదురుపడటంవల్ల కొంతవరకు ఆందోళనపడి జాగ్రత్తగా సమర్థించుకోగలుగుతారు. ముందు మీరు వివరం తెలుసుకోకుండా ఇతరులకు వాగ్దానం ఇచ్చి నెరవేర్చుకోవటానికి శ్రమపడవలసి వస్తుంది. ఆత్మీయులకు చిక్కులు రావటంవల్ల మీ బాధ్యతలు పెరిగి మీ స్వంతవృత్తి వ్యాపారాదులలో శ్రద్ధగా పనిచేయలేకపోతారు. ఆదాయం ఎంత పెరిగినా మితిమీరిన ఖర్చులవల్ల ఎప్పటికప్పుడు ఎదురుచూస్తూ ఉండవలసివస్తుంది. మొత్తంమీద ఇతరులకు అపకారం కలుగకుండా న్యాయనిర్వహణ జరిపి గౌరవం కాపాడుకోగలుగుతారు. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుండకపోవటంవల్ల మనస్సుకు ఆందోళన కలుగుతుంది. ప్రయాణాలు చేయవలయునని అనుకుంటారు. మధ్యలో ఇతర కార్యక్రమాలవల్ల ఆటంకం కలుగుతుంది. 21, 22 లలో గౌరవలాభం, అనుకూలవార్తలు, విశేష ప్రయత్నంతో కార్యసిద్ధి

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

మీ మనస్సులో ఊహించే ప్రతివిషయము వెంటనే కార్యరూపంలోకి వస్తుందని అనుకోవద్దు. మధ్య మధ్య ఆటంకాలను ఎదుర్కొంటు బుద్ధిబలంతో సమయానుకూలంగా ప్రవర్తించవలసి వస్తుంది. స్వార్థపరులు మీతో మైత్రిగా ఉన్నట్లు కనుపిస్తు మీతో పోటీకి తయారుగా ఉంటారు. మీ వృత్తి వ్యాపారాలలో మీ ధర్మాన్ని సక్రమంగా నెరవేర్చుకుని ఇతరులవల్ల మాట రాకుండా చూచుకోగలుగుతారు. కుటుంబంలో అశాంతికరమైన పరిస్థితులు కనుపిస్తుంటవి. ఆదాయంలో పెరుగుదల వస్తుంది. ప్రతి పనిలోను ఇతరుల సందేహాలను తీర్చుకుంటూ అపవాదులు రాకుండా చూచుకోవలసిన అవసరం కనుపిస్తుంది. దూరమందున్నటువంటి స్నేహితులవద్దనుంచి బాధాకరమైన వార్తలు తెలియగలవు. సాధ్యమైనంతవరకు ముఖ్యకార్యకలాపాలు ఇతరుల చేతికిపోకుండా చూచుకోవటం అవసరం. 17, 18 లలో కారణంలేని ఆందోళన, అవకాశాన్ని ఉపయోగించుకోలేకపోతారు.

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ప్రస్తుతం స్నేహితులవలె కనుపించేవారినందరిని నమ్మవలసిన సమయంకాదు. మీ ఎదురుగా స్తోత్రం చేస్తూ తమ పని తీరిపోగానే కలహాలకుదిగేరకం మనుష్యులు తటస్థపడతారు. మీ స్వశక్తితో వృత్తి ఉద్యోగాలలో ఉన్నతస్థితిని పొందగలుగుతారు. ఆదాయం బాగుంటుంది. ఖర్చులు కూడా విశేషంగా పెరుగుతవి. శుభకార్యాలకు ఆటంకాలు రావటంవల్ల నిరుత్సాహం కలుగుతుంది. మీరు మనోనిగ్రహంతో ఉండి తోటివారి మనస్సును క్రమంగా మార్చుకోవటానికి ప్రయత్నిస్తారు. ఈ వారంలో సాహసమైన పనులకు దిగటం మంచిదికాదు. మీకు శ్రమ, ధనవ్యయం కనుపించినా వ్యవహారాలు ప్రశాంతంగా జరుపుకోవటానికి ప్రయత్నించటం మంచిది. సుబ్రహ్మణ్యస్తోత్రపారాయణం చేసుకోవటంవల్ల మనశ్శాంతి, నిగ్రహశక్తి కలుగుతుంది. కార్యసిద్ధి పొందగలుగుతారు. వాహనములు ఎక్కటం, యంత్రసంబంధమైన పనులలో నిర్లక్ష్యంగా ప్రవర్తించవద్దు. 16, 17 తేదీలలో దుర్వార్తలు, అనారోగ్యభయం, కలహ ప్రసంగాలు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా శతభిషం,
పూ. భాద్ర 1, 2, 3 పా)

మీరు చెప్పేధర్మము, న్యాయము కొంతమంది అభిప్రాయంలో తప్పుగా తోచవచ్చు. కాని మీరుకొంచెం ఓర్పువహించి ఉండటంవల్ల క్రమక్రమంగా అన్ని పనులు చక్కబడుతవి. ఈ వారంలో ఆదాయంమాత్రం సాధారణంగానే ఉంటుంది. కాని సంఘంలో గౌరవం, కీర్తిప్రతిష్ఠలు బాగుంటవి. వృత్తి వ్యాపారాలలో నేర్పుగా వ్యవహరించటంవల్ల అనేక విధాలుగా అవకాశాన్ని వినియోగించుకుని ఉన్నతస్థితిని పొందగలుగుతారు. మీ ఆరోగ్యం అనుకూలంగా లేకపోవటంవల్ల మీరు తలపెట్టిన నూతన కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడుతుంది. నిరుత్సాహపడవలసిన అవసరం లేదు. అది మీ మేలుకే అనేవిషయం నిదానంగా తెలుసుకోగలుగుతారు. కోర్టు కచేరీలలో అనుకూల పరిస్థితులు కనుపిస్తవి. ఇతరులతో కలిసి చేస్తున్నటువంటి పనులలో విఘ్నాలు, కలహసూచనలు రావచ్చు. పుణ్యక్షేత్రాలు దర్శించటం, సత్కథాకాలక్షేపాలు మొదలయినవి అనుకూలిస్తవి. 21, 22 లలో భార్యకు అనారోగ్యం, ధనవ్యయం.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ఈ వారం కొంతవరకు అనుకూలంగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాలలో మీ పలుకుబడి బాగా ఉపయోగపడుతుంది. ఆడంబరంతో కూడిన కార్యకలాపాలు విశేషం. చాటుమాత్రం మిమ్ములననుసరించి వ్యతిరేకంగా ప్రచారంచేసే మనుష్యులు మీ సమక్షంలో మీ మార్గాన్ని అనుసరించగలుగుతారు. మీ మాటకు చలామణీ బాగుంటుంది. అయితే ప్రస్తుతం ధనసంబంధమైన పేచీలు రాకుండా చూచుకోవలసి ఉంటుంది. అకస్మాత్తుగా వస్తునష్టం, దేహశ్రమ వీటిమూలంగా కోపము అశాంతి అధికం అవుతవి. సులభంగా కార్యసిద్ధి పొందగల అవకాశాలు కనుపించవు. ముందుముందు ఎప్పుడో ఉపయోగించగల పనులకై ధనవ్యయం చేయవలసి వస్తుంది. వారాంతంలో పట్టుదలలు పెరిగి తీవ్రమైన వివాదాలు రాగల అవకాశాలున్నవి. నిబ్బరంతో ఉండటం అవసరం, ప్రయాణాలు సుఖదాయకంగా ఉండవు. 16, 17, 18 లలో బంధువుల క్షేమ వార్తలు తెలుస్తవి. సంతృప్తిలేని పనులు, ఖర్చులు. ★



చాలాకాలం క్రితం—అనగా, అనగనగా రోజుల్లో,

తలదాచుకోను పైమీద చూరు, మొలదాచుకోను బట్టా, ఆకలి దాచుకోను పట్టెడన్నం, అది తినడానికి పుట్టెడ కలిమి ఉన్న ప్రతివాడూ హాయిగానూ నిశ్చింతగానూ ఉన్న రోజుల్లో—


ఆశనిబట్టిగాక, శక్తినిబట్టి గడించాలని చూసిన రోజుల్లో—

తెల్లనివన్నీ పాలూ, నల్లనివన్నీ నీళ్లూ అని మంచికేశప్ప వంచనకై ఎవరూ చెప్పని రోజుల్లో—

తెల్లనివన్నీ పాలని, నల్లనివన్నీ నీళ్ళని నమ్మిచెడని రోజుల్లో—

ఓ గ్రామంలో రతి మన్మధుల్లాంటి భార్యాభర్త లిద్దరు చిలకా గోరింకలల్లే అన్యోన్యంగా ఎదటివాళ్ళకి కన్నులపండువగా వుండేవారు; వారికి కన్నులపండువగా చక్కదనాల చుక్క—అపరంజి బొమ్మ—ఒక్కగా నొక్క కూతురు.

ఆ ముగ్గురికీ ఒకరంటే ఒకరికి వల్లమాలిన ప్రేమా, అనురాగమూనూ—తాహతుకి మించిన



ఆశల్ని ఊహ కందించకుండా, వున్నదే పదివేలనీ, అది చాలనీ భావించి, పరస్పరం వున్న అనురాగమూ, ఆపేక్ష అనే తరగని ఆస్తి గలవారై వాళ్లు నిండుగా కాలం వెళ్ళబుచ్చేవారు.

ఇలా వుండగా ఓ రోజున ఆ గేస్తు, పనిమీద పట్నానికి వెళ్ళవలసిన అవసరం వచ్చింది. ఆ రోజుల్లో పట్నం ప్రయాణమంటే ఈ రోజులా ఓ రోజులో అయేదికాదు. ప్రయాణానికి బోలెడు సన్నాహం వుండేది. కొన్నిరోజులే అయినా, భర్తకి దూరంగా వుండాల్సివస్తుందన్న ఆలోచన రాగానే భార్యకు ఒళ్లు ఝల్లుమంది. కళ్ళనీళ్లు నిండాయి. ఇల్లాలి కన్నీరు పైమీది బట్టతో ఒత్తి బుజ్జగించాడు భర్త. క్షేమాన వెళ్ళి క్షేమాన రండి అంది అర్ధాంగి.

జాగ్రత్తగా వెళ్ళి, వేళ తప్పక, మూడో నాటికి తిరిగివస్తానని చేతిలో చెయ్యివేసి ధైర్యం చెప్పాడు భర్త. ధైర్యంగావుంటే పట్నంనించి చక్కని బహుమతి తెస్తానన్నాడు. తడికళ్లతో నవ్విన భార్య ముఖం మళ్లీ ఓమారు చూచి, కూతుర్ని ముద్దాడి, బయలుదేరాడు.

పట్నంలో పని చక్కబెట్టుకున్నాక నాలుగు వీధులూ తిరిగి చూశాడు. పెద్దపెద్ద భవంతుల్నీ, దుకాణాల్నీ, జనాన్నీ చూసి విస్తుపోయాడు. ఇవన్నీ తను ఇంటికెళ్లాక వర్ణిస్తూంటే తన భార్య విశాలమైన కళ్లు ఇంకా ఎంత పెద్దవవుతాయో ఆలోచించుకుంటూ శ్రమ లేకుండా ఇల్లు చేరాడు.

అతను వస్తానన్న రోజున ఆ యిల్లాలు భర్త కిష్టమైన వంటా పిండివంటా చేసి, అతనికి ప్రీతిపాత్రమైన చీర సింగారించుకుని, ముద్దుల కూతుర్ని ముస్తాబుచేసి, మాలక్ష్మిలా గుమ్మంలో నుంచుంది. బుజాన పెద్దమూటతో వస్తున్న భర్త కంటికానగానే ఆమె ముఖం దీపంలా వెలిగింది. తండ్రిని, తండ్రి తెచ్చిన బొమ్మల్ని చూసుకుని కూతురు సంతోషంతో ఉప్పొంగిపోయింది.

పట్నం విశేషాలన్నీ చెప్పాక అతను ఓ చిన్న కర్ర పెట్టెతీసి భార్యకిస్తూ "ఇదుగో అమ్మీ-నీ బహుమతి. నీఅంత చక్కనిదీని. అద్దంఅంటారు" అన్నాడు.

ఆమె పెట్టె తెరిచి చూసింది. దానిలో చదునుగా నున్నగా గుండ్రంగా వున్న చుక్కలాటి రేకు వంటి వస్తువుంది. అందుమీద ఓ వంక వంకీపువ్వుల నగిషీ చెక్కివుంది. ఈ వంక నున్నగా, అందులోకి తొంగిచూస్తున్న ఇల్లాలి చెంపల్లా తేటగా, కాంతివంతంగా మెరిసిపోతోంది. దాన్నీ దాని అందాన్నీ చూసి ఆమె మురిసిపోయింది. అందులోకి తొంగిచూసే వరకూ ఆమె కనులు సంభ్రమాశ్చర్యాలతో వెలిగాయి. ఆ అద్దంలోంచి పదారువన్నెల పైడిబొమ్మ-ముద్దులగుమ్మ తనని చూసి నవ్వింది. "ఎవరో ఈ చిన్నది" అన్నట్లు ఓరకంట భర్తవంక చూసి అంతలోనే తిరిగి అద్దంలోకి తొంగిచూసి పొంగిపోతున్న ఇల్లాల్ని చూసుకొని మరింత ఉప్పొంగిపోయాడు భర్త.

'ఏం కనబడుతోం దేవిటి?" అన్నాడు విలాసంగా నవ్వుతూ.

'ఎంతో చక్కటి ఆవిడ నావేపే చూస్తోంది. నాతో ఏదో మాట్లాడుతున్నట్లు పెదిమలు కదులుతున్నాయి. నవ్వుతోంది. అరే! సరిగా నేను కట్టుకున్న చీరలాటిదే కట్టుకుంది నమ్మండి. ఇదిగో ఓ మారు మీరు చూడండి' అంటూ అందివ్వబోయింది.

'అందమైన వెర్రి మొహమా! అందులో నీకు కనిపించేది నీ మొహమే నే. పట్నంలో తామేలావుంటారో చూసుకోడానికి ప్రతివారికీ ఈలాటి అద్దం వుంటుంది. మనపల్లెటూళ్లోనే ఇంతవరకూ ఈ అద్దం అంటే ఏమిటో ఎరగరు' అన్నాడు.

భర్త తెచ్చిన కానుకకి భార్య ఎంతగానో సంతోషించింది. మొదట రోజుల్లో వుండుండి, ఉలికిపడి ఆ

కథలాటి కథ

మా బాబాయి చాలా హాస్యగాడు. ఆయనకు పాటలంటే మహాపిచ్చి. ఎంతసేపూ నాన్నగారి ఫిడేలు దగ్గర పెట్టుకుని వచ్చీరాని సంగీత సాధనచేస్తూ ఉండేవాడు. అన్నానికి పిలిచినా రాడు. నీళ్ళుపోసుకోడు. వేళకి ఏమీ చూసుకోడు.

ఒకరోజున రాత్రి పది అవుతోంది. బాబాయి వరండాలో ఫిడేలు పెట్టుకుని 'రఘుకులతిలక' అని ఏదో పాట సాధనచేస్తున్నాడు. మా బాబాయికి వద్దని మిదేర్పుంటాయిఅంతే — పాపం చిన్నప్పటినుంచీ సంగీతం పిచ్చి- ఆ పిచ్చికొద్దీ ఇలా వాయిస్తుండేసరికి నాన్నకు భలే కోపం వచ్చింది. ఆ కోపంతోనే వెళ్ళి మా బాబాయి పిలకగట్టిగా పట్టుకుని 'లే, ముందు ఇక్కడినించి, విధవమొహాతా నువ్వూను చావికింద' అని నాన్న గదమాయించాడు. (మా బాబాయికి తల నిండా కురుపులు లేస్తే గుండు చేయించుకుని పిలకకూడా పెట్టుకున్నాడు లెండి.) అప్పటికీ బాబాయికి లేవబుద్ధిపుట్టలేదు. ఇటు బుర్ర మంటెక్కుతోంది. ఆ పాడేపాట ఆపకుండానే, "రఘుకులతిలక ఓ రే వదలర పిలక" అని పాడటం మొదలు పెట్టాడు బాబాయి. ఆ పాటకు మా అందరితోపాటు నాన్నకూ నవ్వు వచ్చింది. 'మొండిఘటం' అని నాన్న చక్కాపోయారు. ఇదీకథ - కథలాటికథ.

వి.సదానందం.

గేయకథా మంజరి

★ స్నేహితులు ★

రామాపురమను గ్రామంలో
రామయ శివయ్యయనువారు
చిన్ననాటినుంచొక బళ్లో-
చదువుకున్న ప్రియస్నేహితులు

కాని ఇద్దరికి మతములలో
లేని పోని తగువొచ్చింది.
శివయ్య శివుడే గొప్పంటే
రామయ రాముడె గొప్పనెను.

అన్ని పనులలో మిత్రులు ఇద్దరు
అనుకూలంగా వుంటున్నా-
మతముదగ్గరే వచ్చేదీ
వతము తగాదా ఇద్దరికీ.

కొద్దిరోజులకు ఆ వూళ్లో
పెద్దఆలయం వెలిసింది!
శివయ్య ఆ గుడికట్టించీ
శివునికిచ్చె వదియకరాలు

రామయకూడా ఆ గుడిప్రక్కనె
రామాలయాన్ని కట్టించాలని
తలపోసెనుమది; కలలేకనెను.
కలిసిరాక మందిరమే కట్టెను.

ఒకరోజున శివభక్తుల గూడి
శివయ్య ఆలయమంటపమ్ములో
రామయ భజననువినకుండా-శివ
నామమువలుకగ మొదలిడెను.

"కైలాసేశుడు ఎద్దుమీదపై,
వైకుంఠేశుడు పక్షీంద్రముపై-,
కొంచేశారను పల్లవు లందుకు
ఇద్దరుభక్తులు పాడసాగిరి:"

కొంత సేపటికి కాలముజోరై
అంతాచరణం అనకుండ నే
కొందరు ఆదీ, అంత్యం అంటూ
హుందాగా కొనసాగెను భజన!

అల్లాగే శ్రీరామభక్తులూ
ఉల్లాసంగా భజనచేయగా
రెండుజట్లులూ పాడేపాటలో
'ఎద్దూ' 'పక్షి' మిగిలాయి!

ఇద్దరు ఈగతి పోటీపడుతూ
పెద్దగ భజనను చేస్తూవుంటే
విన్నవారు ఇది తగువేమోనని
తిన్నగ అందరుచేరి రక్కడికి.

ఇంతలోన ఆగుంపును చీల్చుకు
వింతగొల్ప నొక స్వాములవారు
వచ్చి అందరికి ప్రత్యక్షమై—
ఇచ్చిరి చక్కని ఉపన్యాసమును:

"అయ్యా! శివుడూ, సీతారాముడు
నెయ్యము నెరపుదురే కానీ-
కయ్యమ్మాడరు మీలాగా
చెయ్యరు ఒకరికి ఒకరెగ్గు!

వారికిలేనీ ఈ భేదాలను
ఊరికె మీరే కల్పించుకొనీ
వైరంపూనుట తగునా బాబూ
వారూ, వీరూ ఒకటే" యనెను.

అంతట శివయ్య, రామయ్యా
శాంతముతో శ్రీ స్వాములవారికి
సాష్టాంగంగా పడ్డారూ-
నేస్తం చక్కగ నెరపారూ.

తదుపరి ఇద్దరు స్నేహితులూ
తమతమ భేదములను మరచీ
శివకేశవులను పూజిస్తూ
శివరామయ్యగ కీర్తి గడించిరి!

'ఆచార్య శాండిల్య'

అమ్మ బొమ్మ

చేస్తున్నపని అక్కడే వదలిపెట్టి, పెట్టె తెరచి అద్దంలో తనను చూసుకొని నవ్వేది. అలా నవ్వుకుంటూ అద్దంలో చూసుకుంటూవుంటే ఎంతో హాయిగా వుండేది. కాని కొద్దిరోజుల తరువాత ఇలా రోజూ తనని చూసుకుంటూ కులకడం ఏమంత బాగా లేదనిపించింది. వెంటనే ఆ అద్దం పెట్టెలో పెట్టి, మూతవేసి, కావడి పెట్టెలో బట్టల అడుగున దాచివేసింది.

ఇలా కులాసాగా కొన్నాళ్ళలోనే కొన్నేళ్ళు గడిచిపోయాయి. వారి కుమార్తె పెరిగి పెద్దదయింది. ఆ యింటి పలికలిద్దరికీ వయసు వాటారి చిరుచీకట్లు కమ్మవచ్చాయనిపించేవరకూ, చిదిమి దీపం పెట్టినట్లు వారి కుమార్తె మరింత అందగించి ఆ యింటికి కొత్తదీపమై కాంతులతో నింపివేసింది. చక్కదనంలో నైతేనేమి, తీరూ, తీరూ, ఆ ఒద్దికా, ఆ వదనంలో నైతేనేమి, అన్నిటా ఆ బాల ముమ్మూర్తులా తనను కన్న తల్లి నే పోలి అద్దంలో ప్రతిబింబంలా వుండటంతో తల్లికి అద్దంమీద శ్రద్ధ పూర్తిగా నిండుకుని అమ్మాయినే చూసుకు పొంగిపోతూవచ్చింది. తలితండ్రులంటే ఆ పిల్లకి అమితమైనభయభక్తులుండేవి. ఆ గ్రామంలో పిల్లా పెద్దలందరికీ ఆమె అంటే ఇష్టమే.

అద్దం తీసి దానిలో పిల్లకి తన చక్కదనం చూపిద్దామని తల్లి ఎన్నోసార్లు ముచ్చటపడింది. కానీ ఆ అద్దం తన వయసులో పనికి ఎలా అడ్డొచ్చేదో గుర్తొచ్చేది. తన చక్కదనం తెలియగానే అమ్మాయికి గర్వం రావచ్చునని భయంవేసి ఆ ప్రయత్నం మానుకునేది.

ఆ అద్దాన్నిమాత్రం, ఆ రోజు

చప్పున చెప్పుకోండి

(1) రామాయణం తెలుగులో వ్రాసిన కవయిత్రి.

(2) భారతంలో సంజయుడిలా రామాయణంలో ప్రసిద్ధుడైన రాయబారి.

(3) మలబార్‌లో 'కాలడి' అనే గ్రామంఉంది. దాని ప్రత్యేకత ఏమిటి?

(4) ఆంధ్రుల మొట్టమొదటి రాజధాని.

(5) రాంట్‌జన్;—ఈయన ప్రపంచానికి ఒక గొప్ప ఉపకారం చేశాడు.

(జవాబులు 64-వ పేజీలో)

దాచిన చోటులోంచి తరువాత ఎవరూ కదపలేదు.

కొన్నాళ్ళకి తల్లికి జబ్బు చేసింది. రానాటికీ ఆమె చిక్కిపోసాగింది. ఆఖరి రోజులు దగ్గరకొచ్చాయని తెలుసుకుంది. తనలో భాగం అనుకొంటూన్న భర్తనూ కూతుర్నీ వదలి వెళ్ళిపోవాలన్న విషయం గుర్తుకురాగానే ఆవిడ గుండె చెరువైపోయింది.

ఆ దుఃఖం పిల్లకి ఎరుకపడితే బెంగపడుతుందని తనలోనే అణచిపెట్టుకుంది. ఆ తల్లికి మనసులో ఇంకో బెంగకూడా పట్టుకుంది. తన అనుపాజ్ఞలలో ఇంతవరకూ జాగ్రత్తగా పెరుగుతూవచ్చిన కూతురి బుద్ధులు తను లేకపోతే పెడదారిని పడతాయేమోనని దిగులు పట్టుకుంది. చాలా ఆలోచించి ఓ నిర్ణయాని కొచ్చింది. కావడిపెట్టెలోంచి అద్దంవున్న పెట్టెతీసి కూతురి చేతిలో పెట్టింది.

"తల్లీ, ఇహ నే నాట్టేకాలం వుండనని తెలుసుకదా. నేను పోయినా కూడా నువ్వు ఇన్నాళ్ళకిమల్లేనే వినయం వందనం కలదానివై వుండాలి. భయభక్తులతో మసులుకోవాలి నా ఆఖరి కోరికగా ఒక్కమాటు నా చేతిలో చెయ్యివేసి ఒక్కమాట ఇయ్యి. ప్రతిరోజూ వుదయం నువ్వు లేచినపుడు రాత్రి పడుకోబోయేముందూ ఈ అద్దంలోకి చూడు. దానిలో మీ అమ్మ కనిపిస్తుంది. ఎల్లప్పుడూ నీ దగ్గరే, నిన్ను కనిపెట్టివుంటుంది. ఎల్లప్పుడూ నువ్వు బుద్ధిమంతురాలిగా వుంటావు. నువ్వు ఏమిచేసినా అద్దంలో అమ్మకి చెప్పాలి సుమా! నా కోసం బెంగపెట్టుకోకు, నేను ఇక్కడేవుంటాను" అని చెప్పింది.

ఆ రోజు రాత్రి ఆమె ప్రాణం విడిచింది. ఆ రాత్రంతా ఆ పిల్ల వెక్కివెక్కి సొమ్మసిలి నిద్రపోయింది. ఉదయం లేవగానే కన్నీటిచారికలతో వున్న తన మొహం తల్లికి చూపడం ఇష్టంలేక, శుభ్రంగా మొహం కడుక్కుని నుదుట తిలకం దిద్దుకుని, దుఃఖం అణచుకుని, పెట్టెతీసి, తెచ్చిపెట్టుకున్న నవ్వుతో అద్దంలోకి చూసింది. విచిత్రం! అందులో అమ్మ నవ్వుతూ తనవంక ప్రేమతో చూస్తోంది. జబ్బుతో చిక్కిపోయిన అమ్మకాదు. చిన్నప్పుడు తనని ఒళ్ళో కూర్చోబెట్టుకుని కథలు చెప్పిన అందాల బొమ్మ. వెంటనే ఆ అమ్మాయికి విచారం పటాపంచలైపోయింది. చెప్పలేని ధైర్యం, అమ్మ తనదగ్గరే వుందన్న తృప్తీ, సంతోషంతో ఒడలంతా నిండిపోయింది. అద్దం మళ్ళీ కర్రపెట్టెలో పెట్టి మూసివేసింది.

తనుచేసిన ప్రతిపనీ, ఆడిన ప్రతిమాటా వచ్చిన ప్రతి ఆలోచనా గుర్తుంచుకుని ప్రతిఉదయమూ, ప్రతి రాత్రీ అద్దంలో అమ్మకు చెప్పేది. మంచిపని చేసినపుడు ఆవిషయం తన తల్లితో, సంతోషంతో, వివరిస్తూవుంటే అద్దంలోని అమ్మ తిరిగి తన వేపుచూసి గర్వంగా నవ్వుతూ పెదిమలు కదుపుతూంటే ఆ క్షణం ఆరోజూ ఆఅమ్మాయికి పెద్దపండగలా వుండేది. ఏదైనా తప్పు చేసినపుడు దిగులుగా ఆ సంగతి చెబుతూంటే అమ్మకూడా తనవేపు విచారంగా చూసి, ఏదో అన్నట్లుండేది అది చూసి. అమ్మకీ తన పని నచ్చలేదని తెలిసి ఆ అమ్మాయి సిగ్గుతో తల వంచుకునేది. అమ్మకూడా విచారంగా తలవంచుకోడం చూసి— బాధతో విలవిలలాడిపోయేది.

ఇలాగ ప్రతిరోజూ పొద్దున్న రాత్రీ అద్దంలో చూసి మాట్లాడుతూన్న కూతుర్ని తండ్రి ఏమిటి 'నీలో నువ్వాలా మాట్లాడుకుంటున్నావు' అనడిగాడు

"రోజూ మా అమ్మతో మాట్లాడడానికి అద్దంలో చూస్తున్నా నాన్నా" అందా అమ్మాయి.

(64-వ పేజీ చూడండి)

నిదురలో పాప నవ్వింది



రంగనాయకమ్మగారు స్కూళ్ల ఇన్‌స్పెక్ట్రెస్‌గా మా వూరు బదిలీఅయి వచ్చిందని తెలియగానే, మా ఇంటికి భోజనానికి పిలిచాము. భోజనాలు అయిపోయాక, తాంబూలాలు నములుతూ అందరం డ్రాయింగ్ రూంలో కూర్చున్నాం. నేనూ, మా ఆయనా, పాపా, రంగనాయకమ్మగారు.

"చంటిదానికి వక్కపొడి యివ్వకండి" అన్నారు రంగనాయకమ్మగారు.

రంగనాయకమ్మగారికి ఆహార పదార్థాల విషయంలో చాలా పట్టింపు. ఏ పదార్థంలో యేగుణ ముందో, ఏ పదార్థాన్ని, ఎవరు, ఎప్పుడు తినాలో, ఆమెకు యించుమించు కంఠతా వచ్చు. "చెబితే వినదండి" అన్నా.

పాప నన్ను అనుకరిస్తూ, వినదండీ అంది వెక్కిరింపుగా. అంతే. ఆతరువాత మరెవరూ మాట్లాడ్డానికయినా వీలులేకపోయింది. పాపే అందరి తరపునా మాట్లాడేసింది; పాటలుపాడింది. నాట్యం చేసింది; నవ్వింది ఏడ్చింది కూడా — వున్నట్టుండి చటుక్కున నా వొళ్లో నిదురపోయింది. వాన కురిసి వెలిసినట్లయింది. గదంతా నిశ్శబ్దం — సీలింగ్‌ఫాన్ చేస్తున్న గిరు శబ్దం తప్ప.

"ఎంత చక్కని పాప." అన్నారు రంగనాయకమ్మగారు.

పాప నిదురలో నవ్వుకొంది.

మళ్లీ రంగనాయకమ్మగారే అన్నారు "మునపటికీ ఇప్పటికీ యెంత మార్పు నీలో!"

DL/PAR.232 TG

* * *

రెండేళ్ల క్రిందటి మాట. అప్పుడు మేము కడపలో వుండేది. రంగనాయకమ్మగారు మా యింట్లోనే రెండో భాగంలో అద్దె కుండేవారు. ఆ రోజుల్లో ఆమె మిడిల్ స్కూలులో టీచరుగా పనిచేస్తుండేది.

ఎందుకనో ఇపుడు చెప్పలేనుగాని, చదువుకొని ఉద్యోగాలు చేసే ఆడవారంటే, ఆ రోజుల్లో నాకు గిట్టేదికాదు. ఇక రంగనాయకమ్మగారంటే ద్వేషమో ఈర్ష్యో చెప్పలేనుగాని, ఆమెను చూస్తే వికారంగా వుండేది. దానికితోడు ఆమెకు పాఠాలు చెప్పటం ఇష్టమో ఏమిటో ఆ నేర్పంతా నా మీద ప్రయోగిస్తుండేది.

ఒకనాడు స్కూలు నుంచి యింటికి వచ్చి, తన గది తలుపైనా తీయకుండా, నేరుగా నేనున్న గదిలోకి వచ్చి, "బంగాళా దుంపలు అలాగ గుమ్మం ముందు పారేశారేమండి" అంది.

"అంటే కావాలనే నేను అలా చేసేనని దెబ్బలాడడానికి వచ్చారన్న మాట"

"అబ్బే దెబ్బలాడ్డంకోసం రాలేదండి — ఈ బంగాళాదుంపల తొక్కలున్నాయి చూశారూ, అవి చాలా అమూల్యమయినవి. వాటిలో చాలా సత్తువ వుంది. అలా పారేయకండి" అన్నారు.

నాకు అరికాలిమంట నెత్తికంటింది. "తొక్కలూ తోళ్లూ తినేటందుకు మేమేం అడుక్కునే వాళ్లం కాదు" అనేశా.

ఇంత వినిపించినా రంగనాయకమ్మగారికి కోపం రాక పోయే సరికి నాకు ఆశ్చర్యం వేసింది. పైగా కొద్దిగా నవ్వుకొంది. "అరె: అసలు మాట చెప్పడమే మర్చిపోయాను. నాకు ట్రాన్స్ఫరు అయిపోతుంది వచ్చే వారమే క్రొత్తచోట చేరవలసి యుంటుందనుకోవాలి." అంది.

నా మనసు చివుక్కుమంది. ఆమె ట్రాన్స్ఫరు కావడానికి కారణం నేనే అనిపించింది, నాకెందుకో చెప్పలేనంత పశ్చాత్తాపం కలిగింది. ఇక ఆ వారం రోజులూ మేం అక్క చెల్లెళ్లలాగ గడిపాం. ఒక్క నిమిషం ఒకర్ని విడిచి మరొకరంలేము. అయినా వారం రోజులూ ఎన్ని నాళ్లు వుంటాయి — ఇట్టే అయిపోయాయి.

రంగనాయకమ్మ వెళ్లిపోయే రోజువచ్చింది. జట్కా వచ్చి గుమ్మం ముందు ఆగింది. రంగనాయకమ్మగారు నా గదిలోకి వచ్చింది.

"రాధా... నిన్ను వదిలిపెట్టడం ఇంత కష్టమని తెలిస్తే ఏదో విధంగా ఈ ట్రాన్స్ఫరు నుంచి తప్పించుకొందును. ఏం చేయను యిపుడు లాభం లేదు. మరొక విషయం నా గదిలో కొంత సామాను వుండిపోయింది. దానినంతా పట్టికెళ్లడానికి వీలు లేదు పారెయ్యడానికి మనస్సు ఒప్పడంలా. అదీకాక నీవు నాకు చెల్లెలితో సమానురాలివి. వాటిని స్వీకరిస్తావని ఆశిస్తున్నాను" అంది.

నిజానికి అదేం తక్కువ సామాను కాదు. ఇంచుమించు నెలకు సరిపడే వెచ్చాలన్నీ వున్నాయి, తనకు ట్రాన్స్ఫరు అవుతుందని తెలియకపోవడం మూలంగా, నెలకు సరిపడిన వన్నీ కొనుక్కొంది. ఉప్పు, చింతపండు, ఉల్లిపాయలూ, కాపు సామానులూ, కిరసనాయిలూ అన్నీ వున్నాయి. వాటి మధ్య ఖర్జూరపు చెట్టు గుర్తువున్న ఒక పెద్ద డబ్బా కూడా వుంది "ఇది 'డాల్డా' డబ్బా. అయిదు పౌనులది చూడూ అంటూ మూత తీసింది. నిజానికి డబ్బా ఇంచుమించు నిండుగా వుంది. "అవును నీలు నిప్పి నాలుగు రోజులుకూడా కాలేదు" అంది. దానిని తీసుకొనడానికి ఎందుకనో నాకు సంశయమేసింది.

"నీవు సంశయపడుతున్నట్టున్నావు — ఎందుక?" అంది రంగనాయకమ్మ.

"ఎప్పుడూ 'డాల్డా' వాడలేదు ఏమవుతుందో ఏమిటో?" అన్నా

"నీవు ఆ విధంగా భయపడనక్కర్లా. డాల్డాను పరిశుద్ధమయిన నూనెలతో, అతి పారిశుద్ధ్యంగా తయారుచేస్తారు. విటమిను 'ఎ', విటమిను 'డి' దానికి చేరుస్తారు" అంది.

"విటమినులు అంటే ఏమిటి?" అని నేను అడిగా.

"ఈ విటమినులు అంటే నీకు తెలియదా? అవి మన ఆరోగ్యానికి చాలా ముఖ్యం, 'ఎ' విటమిన్ మనకు జబ్బుల్ని ఎదుర్కొనే శక్తిని యిస్తుంది. అంతేకాక ఇది కళ్లకూ, చర్మానికీ మంచిది. 'డి' విటమిను పండ్లనూ, ఎముకలనూ దృఢం చేయడంలో సహాయపడుతుంది.

"'డాల్డా' నిజంగా అంత మంచిదా?" అన్నా ఆశ్చర్యంతో.

"ఎందుకుకాదు. అనేక సంవత్సరాలుగా నేను 'డాల్డా' ఉపయోగిస్తున్నాను. కావలిస్తే నన్ను చూడు. మరొక ముఖ్య విషయం ఏమిటంటే యిది నీ కెప్పుడూ పరిశుద్ధంగానే దొరుకుతుంది. దానికి కారణం ఏమిటంటే ఇదెప్పుడూ సీలు వేసిన డబ్బాలలోనే అమ్మబడుతుంది. అంచేత — కల్తీ మురికీ దీనిని తాకేందుకు అవకాశం లేదు."

బయట నుంచి జట్కావాడు కేకపెట్టాడు.

"ఖర్జూరపు చెట్టు గుర్తుగల ఈ డబ్బా, మన స్నేహానికి చిహ్నంగా నీతోనే వుండిపోతుందని ఆశిస్తున్నాను" అంటూ రంగనాయకమ్మగారు చిరునవ్వు ముఖంతో ఎంతో ఆప్యాయంగా నా నుంచి శలవుతీసుకొంది. ఆ నవ్వు నా జీవితంలో ఒక పెద్ద మార్పు తీసుకొచ్చింది.

* * *

"అవును రంగనాయకమ్మగారూ నేను మారిన మాట నిజమే. బహుశా మీకు గుర్తుందో లేదో — ఈ మార్పుకు కారణం మీరే" అన్నా.

"అదేంమాట" అన్నారు రంగనాయకమ్మగారు.

"మీరు బదిలీ అయి వెళ్లిపోతూ నాకు చెప్పిన విషయాలు గుర్తు లేదూ. సమగ్ర ఆహారం గురించి, విటమిను గురించిని ఆ తరువాత ఎందర్నో అడిగి ఎన్నో విషయాలు తెలుసుకొన్నాను. మీరు 'డాల్డా' డబ్బా వదలి వెళ్లారు గుర్తుందా. మళ్లీ నేను 'డాల్డా' వదల్లేదు. ఇప్పుడయినా తెలిసిందా నాలో కనబడుతున్న మార్పుకు మీరేవిధంగా కారణమో?"

అంతవరకూ కదలకుండా కూర్చున్న మా ఆయన అందుకొని "ఆనాడు మీ గుమ్మం ముందు పార వేసిన బంగాళాదుంపల తొక్కలు యివ్వాళ మీ ప్లేట్లో ప్రత్యక్షమయ్యాయి — గమనించారో లేదోకాని" అన్నారు.

అందరం విరగబడి నవ్వుకొన్నాం. నిదురలో పాప కూడా నవ్వింది.

(హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్, బొంబాయి)

DL/P.4B-X52 TL

★ జీవనరాగం ★

(23-వ పేజీ తరువాయి)

సుగాలీలు చెప్పిన ప్రకారం ఆ మరునాడు సాయంకాలం రఘూ సిద్ధంగా ఉన్నాడు. అతని మనస్సులో అప్పుడు రజని అందెలు సవ్వడిస్తున్నాయి. దేవుడు చెట్టు తొర్రలో దీపం మినుకుమినుకుమంటున్నది. రజని తెల్ల పావురం మిలమిలచూసి చేతి వేళ్లు రెక్క పట్టుకున్నది. కెంపువంటి లేతపళ్ల నగవు తీపి అనుభవంలోకి వచ్చినట్లున్నది. మళ్ళీ అతను చెట్టు మొదట పాటకచేరీ చేసినట్లున్నది. తన ఊహాలోకంలో నాగకన్యలా మళ్ళీ రజని దూరినట్లున్నది. సూర్యుడు మళ్ళీ మునుపంత అందంగాను పడమటి కొండపై నడుంవాలుస్తున్నాడు. తాను కూర్చున్న కుటీరం తన ఊహాగానంతో పాటు ఉత్తుంగవీధిలో విమానమై ఎగిరి పోతున్నట్లు చిత్రానుభూతులు పొందుతున్నాడు రఘూ.

కొంతసేపటికి సుగాలీవీరులు అయిదారుగురు వచ్చారు. 'వెంకన్నా' పిలచాడు రఘూ, 'మరి...బాబూ' అంటూ దొడ్లో నుంచి వెంకన్న వచ్చాడు. 'ఓహో వచ్చారా వీరులు' అన్నాడు నవ్వుతూ.

'ఏం సిద్ధంగా ఉన్నావా పెళ్లి దానికి' ఊహాతురంగంపై రాజులా కూర్చున్న రఘూ తో [illegible] అడిగాడు వెంకన్న.

'మీరు వాళ్లతో వెళుతూ ఉండండి. నేను పనిపాటలు చూసుకుని ఓ పొద్దు [illegible] చేరుకుంటా. నడిజాము దాటింతరవాతకదా పెళ్లి' అన్నాడు వెంకన్న.

'అదేమిటి వెంకన్నా నాకవన్నీ ఏం తెలీదు. ఆచారాలు కటించడమూ అవీని- నన్ను పురోహితుణ్ణి చేశావుకదా వీళ్లు- నువ్వు లేకపోతే నాకెంతో అయోమయం- ఎవ్వరెప్పుడో వస్తే కుదరదు' అన్నాడు రఘూ గారాంగా మారాంగా వెంకన్నవైపు చూసి.

'నేను ముందే వస్తానుగా, తెలియచెబుతాను. మీ వెనకాల రానూ!' అంటూ వీరులను తోడుగా యిచ్చి పంపేడు వెంకన్న. 'పదండోరా మనం పోదాం' అన్న వీరులతో సంకోచం లేకుండా అను సాగాడు రఘూ.

రఘూ గూడెంలో తిరిగి ప్రవేశించాడు. దేవుడు చెట్టుదగ్గర [illegible] వెనకాల పెద్దపెట్టున ఏడుపులు వినిపించాయి. ఎవరో ఇద్దరు సుగాలీ పాపిడీలు ముసుగులతో మొఖాలు కప్పుకొని హృదయ విదారకంగా ఏడుస్తున్నారు. రఘూ మనస్సు వికలమైంది. ఆలోచన వెగటైంది. ప్రక్కన వీరుడు చెప్పాడు. చాలా కాలం తర్వాత పెళ్లికి వస్తున్న ఆడపడుచును కలుసుకున్నందున అలా ఏడుస్తున్నారని. వియోగానికి విలాపం సరే. కాని ఇది విపరీతమనిపించింది. సుగాలీల ఆచారాలు కొన్ని విలక్షణంగా ఉంటాయి. చాలా కాలం తర్వాత కలుసుకుంటే ఆనంద సూచకంగా ఏడుస్తారు సుగాలీలు. అది వాళ్ళకు శుభసూచకం-తనకు కాదు అనుకున్నాడు.

తనకై ఏర్పరచిన కుటీరంవద్దకు పోగానే నాయకుడు ఎదురువచ్చి కుశలప్రశ్న వేశాడు. 'రాజులు ఏమంటున్నారని' అడిగాడు. రఘూ. 'ఏమంటడు దొరా. ఈ పెళ్లి చేయిస్తున్నందుకు సంబరపడుతుండు. నిన్ను మా మెచ్చుకుంటుండు' అన్నాడు. అలా అనడంలో తనకు తనూ సమాధానం చెప్పుకున్నాడు. రఘూకు చెప్పాడు నాయకుడు. తనకు వచ్చిన జవాబుకు నవ్వాడు రఘు. 'ఇంతకూ పెళ్లికూతురు ఎవరు' అన్నాడు రఘూ. వాళ్ళ మామకూతురనీ, ఈడూ జోడైనదనీ కూనపులివంటి పౌరుషం గలదనీ, చిన్నవాడే కలసిన మనువని చెప్పాడు నాయకుడు. అంతకుమించి నాయకుడు చెప్పిందల్లా పెళ్ళిజరిగే పద్ధతి. వాళ్ల ఆచారంప్రకారం రాత్రులందు పెళ్లిళ్లు చేసుకుంటారని నాయకుడు చెప్పాడు. కృష్ణపక్షపు రాత్రుల్లో సామాన్యంగా వాళ్ల పెళ్లిళ్లు జరుగుతాయి. వధూవరులను ఎదురుబదురుగా నిలబెట్టి వరుడి ఎడమచేయికి, వధువు కుడిచేయి కలిపి సూత్రం కట్టేస్తారని, అందుకు అదృష్టవంతుడూ పెద్దవాడు అయిన కులంలో పెద్దమనిషిని పిలచి పౌరోహిత్యం జరిపిస్తారని చెప్పాడు నాయకుడు. అలా సూత్రం కట్టే పురోహితుడికి పన్ను ఒక్కటి ఊడకుండా ఉండాలి. తల నెరవకూడదు. సూత్రం కట్టిన తరువాత వధూవరుల మధ్య తెర తొలగిస్తారని — ఇలా ఆచారాలు ఏకరువుపెట్టాడు నాయకుడు. కులంలో పెద్దకాకపోయినా గొప్పమనసుల దొర కావున అయ్యవారుగా పిలిచినట్లు రఘూకు నాయకుడు వెల్లడించాడు. తన కది విశేష గౌరవంగా భావించాడు రఘూ.

చీకటి ముసిరిపోయి. అక్కడక్కడ దివిటీలు వెలిగాయి. నాడు తాను పాటపాడిన చోట పెళ్లిసంబరాల ఏర్పాట్లు జరుగుతున్నాయి. రఘూ పెళ్లయ్యేవరకూ భోజనం చేయకూడదు! పళ్లూ ఫలాలు తిన్నాడు కాలక్షేపంగా తనకు తోడుగా కూర్చున్న సుగాలీవీరులతో కులాసాగా కబుర్లు చెబుతూ.

(సశేషం)

★ ఎండమావులు ★

(28-వ పేజీ తరువాయి)

ఇక ఆ నెలలో చలమయ్య రథాంగపాణి గారివద్ద. తీసిన అప్పుకి కోర్టు రోజులు దగ్గర బడ్డాయి.

చెరువులు తవ్వించే ధర్మాత్ముల చెయ్యి ఖాళీగా పోతూంది. ఒక సత్రంకూడా కట్టించారు. అక్కడక్కడా కొట్లుకూడా పెట్టారు. ఇప్పుడు రథాంగపాణి గారిని చాటోటంగానే తిట్టడం మొదలెట్టారు. జనం [illegible] గంగ తెప్పిస్తానంటే ఈపాపిదగ్గర మంచినీళ్లు ఎవ్వరు కొంటారయ్యా, అతని అవసరం మనకేమిటి అని మురిసిపోయారు.

చలమయ్య యావత్తు ఆస్తి వేలంవేయడానికి కోర్టు నిశ్చయించింది. వేలంరోజులు దగ్గరబడ్డాయి.

"చీమా గామా పిల్లలతో, ఎవ్వరిపంచన ఉంటాడు పాపం ఈ రత్తయ్య నవిషేనా అంట?" అన్నారు ఇరుగు పొరుగు వాళ్లంత.

"ఉన్న కొస్త కొంపనీ ఇవ్వమిదట రెండు పంటలు పండించుకు బ్రతుకుదామని ఆశపడ్డాను. పిల్లలనోటికొస కూడు తీసి వేలంవేస్తున్నారు. ఉండడానికి నీడే లేపోతే, ఇంకేం పండిస్తాను," అన్నారు ఉసూరుమంటూ ఊరువాళ్లతో.

"పుట్టేవాళ్ల పుడతారు, పెరిగేవాళ్ల పెళ్లిళ్లకి అందుకేగా కొడుకూ కొమ్మా లేకుండాపోయారు." అన్నారు అమ్మలక్కలు.

"నా అనేవాళ్లు లేరుగదా, తనదేనంతరం ఎల్లా దివాలార్పని గణించినది ఎవ్వరికి తెలిసేదూ అంట" అన్నారు మునసబు గారు

"ఆఁ! ఎవ్వరికి పెట్టేదేముంది. గవాపెట్టు.. డబ్బుచేదా!" అన్నారు కర్ణంగారు.

"ఆఁ! ఏం కట్టుకుపోతాడు లెండి" అన్నాడు ఊరుపెట్టి.

అరెరే, ఎక్కిగిచ్చుబోయి ఎల్లకిలా బడ్డాడురా కర్రసామూ, కత్తిసామూ నేర్పిన చలమయ్యగారు చివరికి మొండాడి చేతుల్లో ఇరుక్కుపోయాడే" అని ఎగతాళి చేశారు, తాలింఖానాలో చేరలేని కుర్రాళ్ళంత.

"ఇక వీడు ఉంటే ఏం, చస్తే ఏం. ఇక

మీసాల తీసి పెట్టుబట్టా వద్దు అపావపు నీళ్ళ వద్దు గందా. దేశం అంతా వద్దగా ఉంటాది గదా. ఈ డిదా చ్చిన్నాం ఎందుకురా మనకి" అన్నారు తాలింఖానాలో జనాభా.

"మాతా రెంటి. తెప్పు పొద్దున్న ఎవ్వరి గాలైనా అంతే గందా!" అన్నారు కాకి ఉన్న వాళ్ళంతా.

ఊళ్ళో పార్టీలు పడ్డాయి. గుంపులు గుంపులుగా చేరి ఆలోచించారు. ద్వేషాలు ప్రబలిమించాయి.

తాలింఖానాలో యువకులందరూ ఉత్తర ప్రగల్భాలు కొట్టారు. పేలంగోజాలు మరీ దగ్గర పావచ్చేశాయి. ద్వేషాలు విషమించాయి.

కేవమ్మగారి ఆవరణలో వున్న వెర్రిగంగి కనిపించినప్పుడల్లా పిల్లలు రాళ్లువేశారు.

అబ్బాయిలూ, అప్పుడే ఆలోచిస్తూంటాను ఒక్కొక్కప్పుడు. భూదేవికి సమీపంలో ప్రతికివాళ్లకి రాగద్వేషాలు అవరిమితమేమో అనిపిస్తుంది.

సరి, ఆలా చవలకేం గాని. ఉప్పర మంగన్నమూలా, ప్రత్యేకం పనులు ముగింపుకొచ్చాయి గుడి కలా సంపూర్తి అయిపోతాయి. రథాంగపాణిగారి దలివింద్రలూ, వడ్డీవ్యాపారం కూడా పడిపోయినట్టే, నిశ్చయం.

ఆనాడు నిండు అమావాస్య. మంచి ఉగ్రతంలో వుంది తాలింఖానా అంతా. చేతిలో కర్రలూ మెలితిరిగిన దండలూ, కొంచం మైకంగా కూడా వున్నారు. ఆవేశాలకి అంతులేకపోయింది.

రథాంగపాణిగారిని ఇవాళ చంపెయ్యడానికి నిశ్చయించారు, ఆవేళ. నిదానంమీద గాళ్ళ, ఆయన ఇంటికి నిప్పెడదామని తోచింది. సరి, చలమయ్య నాయకత్వం వహించాడు. రథాంగపాణి రాక్షసుడి ఇల్లు కాలిపోతే తద్వారా, ఆ ఒక్క ప్రాణి విరగడైతే ఎంత మంది సుఖపడతారు! ఎంత మంది ఇళ్ళూ వాకిళ్ళూ చల్లగుంటాయి!

అతియపాత్రకి వెళ్ళి వర్లెనించీ, తాలింఖానా ప్రక్కగా వస్తున్న వెర్రి గంగి ఈ ఏర్పాట్లన్నీ అప్రయత్నంగా వింది. ఇక అది గోడల ప్రక్కగా క్రీనీడల్ని ప్రాకి ప్రాకి తిరువాత, అడ్డత్రోవని చెవి కలకడ్డంబడి. ఒక్క పరుగున బస్తీలోకొచ్చి పడ్డది.

ఆనాటి దృశ్యాలన్నీ ఈనాడు, నాకు కళ్ళకి కట్టినట్టే ఉన్నాయి, ఇంకాను. ఆ వేళ రథాంగపాణిగారితో, నేనూవున్నాను వారి ఇంట్లో. పద్దులు చూస్తున్నాను. రాత్రి భోజనాలయిపోయినాయి.

అసలు వాళ్ళనుకున్న దేమిటంటే కొంత మంది కిరసనాయిలు బుడ్డీ, అగ్గిపెట్టీ పట్టుకుని, రథాంగపాణిగారి లోగిలి వెనక వేపు కాచుకుని ఉండేటట్టూ, చలమయ్య ముందరి వీధితలుపు గొళ్ళెం పెట్టేటట్టూ—తలుపులు తీసుకుని లోపలినించీ ఆయన పారిపోకుండాను, ఆ తరవాత కొంపకి నిప్పెట్టేట్టూను.

అబ్బాయిలూ, ఇవాళేం చెప్పమంటారు, ఆ ఘట్టం వినండి. లోపలవున్న మాకు ఒక బండరాతితో తలుపు ఎవ్వరో గుద్దుతున్నట్టూ చప్పుడు వినిపించిందండి. ఎవ్వరై ఉంటారా అని అందరం తటపటాయించాము. ఊరు నిండా విరోధులు. తలుపు తియ్యవద్దని నిశ్చయించాం.

మేమింకా నిద్రలో ఉన్నాం. లేవాలి అని గంగి ఉద్దేశం. గొంతెత్తి మమ్మల్ని పిలిస్తే, వెనక వస్తున్న తాగినమూక. దాని తలకాయ బద్దలు కొడతారాయె. ఇంకేమి చెబుతుంది మూకది. దానికా చేతులు లేవాయె. అందుకని తలకాయతో, తలా తలుపులా బద్దలయేలా కొడుతూంది. మాకా సంగతి తెలియదుగా. దాని తలకాయ చిల్లుపడుతూందిగాని, మేముమాత్రం పలేమి పలకంగా. లోపల కుక్కపిల్లా గప్ చిప్. అదల్లా కొడుతూనే ఉంది.

ఆఖరుకి, "భగవంతుడున్నాడు. ఒకళ్లకి కలుపుకరం ఉన్నాం మనం. తలుపులుతీద్దాం" అన్నారు రథాంగపాణిగారు.

నేనూ, నా వెనక ఇంట్లో అందరూ. తలుపు తీశాంగదా, గంగి! మొదలు నరికేసిన చెట్టల్లే మా కాళ్ళముందర లోపలికి పడిపోయింది—గాఢరాగా. అందరమూ ఆశ్చర్యంతో గుమ్మంలోకి మూగాం.

మా ముందర, గొళ్ళెం వెయ్యడానికి అప్పుడే వచ్చిన చలమయ్య, కంటబడకుండ పారిపోలేక పోయాడు. అల్లాగే గుమ్మంలో విగ్రహంలా నిలబడిపోయాడు.

ఒక్క క్షణంలో తెప్పరిల్లి "నువ్వెందుకున్నావు, ఈ వేళప్పుడిక్కడ?" అని మా ప్రక్కనున్న మంగన్న నడిగాడు చలమయ్య ఆశ్చర్యంగా.

"డబ్బుకోసం వచ్చాను, ఇంకెందుకు" అన్నాడతను.

"నీకేం పోయేకాలం వీడిదగ్గర అప్పు చెయ్యడానికి? ఆ కాంట్రాక్టులో ఏమీ మిగల్లేదా? అంతా చేతిచమురు భాగోతమేనా?" అన్నాడు తిరిగి చలమయ్య.

"అదేం లేదులే. లేపో మాపో మావాడంతీరిపోతాయి. కాంట్రాక్టు డబ్బు అంతా, వాళ్ళు మొదటే ఇవ్వరే. ఈవేళ పైసలుగా ఇచ్చేశామన్నారు, అందుకొచ్చా. లెక్కలు చూసుకుంటున్నాం" అన్నాడు మంగన్న.

చలమయ్య అల్లాగే నిశ్చేష్టుడై పోయాడు. మాట గొంతులోనించి పెకల్చుకొచ్చింది ఈసారి. "అయితే. నిన్ను తన్నే చెరువులు, నూతులూ గట్రా ఎవ్వరి ధర్మం?" అన్నాడు.

"ఇంకెవ్వరియ్య. రథాంగపాణయ్యగారి ధర్మాగా ఇయ్యన్నీ. నాతో ఎన్నో ఏళ్ళనించీ రహస్యంగా చెప్తానే ఉంటాడు. ఈ రోజు గానివనిపాగలే." అన్నాడు మంగన్న.

చలమయ్య నోటమాట రాలేదు. "నైగా, పరువు నేల కొక నిలువు దెత్తు రాయిపోస్య పాతమన్నాడు, గొడ్డూ గట్రా ఈళ్ళుంటాయి గోక్కోటానికి. అనుకున్న దానికంటే ఎక్కువే అయింది నాకు కూడా. ఏమిటో కైనా అనుక్కున్న మాటకి ఎవకంట వేళ మనిషి కాదుగనక సరిపోయింది," అని అన్నాడు మళ్లా మంగన్న.

అమ్మవారి గుళ్లు చూసే దూరంగా తల్పం చుకి తిరిగే చలమయ్య చేతులు జోడించాడు —అట్టే చూస్తూ నిదానంగా. గుమ్మందీపం వెలుగులో, అతని కళ్ళల్లో నీళ్ళు నిండాయి...

* * *

మన్నా నా కుటుంబాన్ని కూడా, రథాంగపాణిగారు ఉయ్యాలవాడలో ఒక్కొ పాలె దక్కించేడు. ఈ వ్రతం అయాక కట్టించిండే. ఆఖరుకి గంగినికూడా మర్చిపోలేదు ఆయన.

అదిగో పాపం, గంగి కనబడుతోంది, అమ్మాయిలూ, ఇక దాన్ని లేపెయ్యండి. ఒక్క పాట పాడుతుంది, అబ్బాయిలు వింటారు.

* * *

చేతిలో వని. ఉలి సుత్తి ఉన్నాయి—ఈ కొయ్యవిగ్రహం చలమయ్య చేసిందే—రథాంగపాణి గారిది. ★

వనితాలోకం



ఊహాగానం :

జీవితం ఎలా సుఖమయంచేసుకోవాలి?

(లేనిసుఖాలకోసం అంగలారుస్తూ అంగలేస్తూ పరుగుపెట్టడంకన్న, ఉన్నంతలో జీవితం ఎలా సుఖమయంచేసుకోవాలో ఆలోచించడం అవసరం. అందుకు జీవితాన్ని గూర్చిన సమ్యక్ దృక్పథం కావాలి. అనుదినం మన జీవితంలో దొరలే నెరసులను తప్పించుకుంటూ కొంత సహనంతో, సంయమంతో మెలగడం నేర్చుకోవాలి. అప్పుడే శాంతి నెలకొంటుంది. 'శాంతములేక సౌఖ్యము లేదు' అన్నారు త్యాగరాజు. రచయిత్రి అనుభవంతో నాలుగుమాటలు ఇక్కడ చెబుతున్నారు.)

జీవితం ఎలా సుఖమయం చేసుకోవాలి? ఇది సృష్ట్యాదినుంచి తరతరాలుగా మానవకోటికి సంక్రమిస్తూ వస్తూన్న అపరిష్కృతసమస్య. ఈ ప్రయత్నంలో మానవుడు ఏర్పరచుకున్న సంస్థలలోకల్లా పునాదివంటిది కుటుంబం. కుటుంబంలోని ప్రధాన వ్యక్తులు యజమాని, అతని భార్య. ఎంత పెద్ద కుటుంబమైనా వీరిద్దరిచుట్టూ అల్లుకొని వుంటుంది. అత్తమామలు, వదినలు, మరుదులు ఒకరివైపున మరొకరికి అనేకులుంటారు. ఇద్దరికీ సంబంధించినవారు బిడ్డలు. కుటుంబం మొత్తానికి సన్నిహితులుగా అనేకు లితరు లుంటారు.

ఈ సందర్భంలో కుటుంబానికి కేంద్రభూతులైన వీరిద్దరి పరస్పర సామరస్యంమీదనే కుటుంబ సమైక్యత, దాని సౌభాగ్యం, ఆధారపడి ఉంటాయి. అందులోనూ, కుటుంబం


చిలుకూరు శ్యామలాంబ

మీద సూటిగా ప్రతిఫలించేది స్త్రీహృదయం. అందుకే ఆమెను 'గృహలక్ష్మి' అన్నారు. ఆమెను తృప్తిపరచగల గృహస్థు జీవితం పూలబాటగా సాగిపోతుంది.

స్త్రీని సంతోషపరచట మొక్కటే పురుషుని ఏకైక కర్తవ్యం అని కాదు. స్త్రీ కూడా పురుషుని బాధ్యతలను గుర్తించి అనువర్తనగా ఉన్నప్పుడే గృహం శాంతినిలయ మౌతుంది. జీవితం సుఖమయం కావడానికి ఇద్దరి సహకారం అవసరమే. అయితే, ఈ సహకారం ఎంతవరకు అమలులో ఉంది? అంటే అరుదుగా అని చెప్పవలసివస్తుంది. కారణమేమంటే మనలో ఈనాడు స్త్రీపురుషుల పరస్పర బాధ్యతలను గురించి సిద్ధమైన అభిప్రాయాలు లేవు. పురాణయుగంలో చెప్పిన పాతివ్రత్యం, ఏకపత్నీవ్రతం లాంటివి ఈనాడు మక్కికి మక్కిగా అనుసరించడానికి సాధ్యంకానివి. ఆధునికయుగంలోని భార్యాభర్తలకు ఆచరణీయమైన సూత్రాలు కొన్ని మనం ఏర్పరించుకోవాలి.

జీవితం సుఖమయంచేసుకోడానికి స్త్రీపురుషు లనుసరించవలసిన విధానాల్లో కొంత తేడా వుంది, అది ప్రకృతిసిద్ధం కూడాను. ప్రకృతిని త్రోసిరాజనలేముకదా. కాని

ఎప్పుడూ ఇంతే—12



పూర్తిగా వేరుచేయడానికి అవకాశం లేదు.

మానవప్రకృతి భిన్నభిన్నంగా వుంటుంది. కొందరు చాలా నీతిసూత్రాలకు కట్టుబడి వుంటారు. మరికొందరు ఆలోచనతో ఏ పనైనా చేస్తారు. కొందరు శారీరకంగా అతి సుకుమారులుగా వుంటారు. వీళ్లు కష్టపడి పని చేయలేరు. మరికొందరు గోడలాంటి ధక్కా మొక్కీలకూ చలించరు. వయస్సును బట్టికూడా మానవప్రకృతి మారుతూ వుంటుంది. ఒకప్పుడు జీవితలక్ష్యంగా భావించుకొన్న ఆదర్శమే ఏడాది తిరిగి వచ్చేసరికి చాలా తెలివితక్కువగా తోస్తుంది.

ఇంతటి విభిన్నప్రవృత్తు లుంటాయి కనుకనే ప్రతివ్యక్తి ముందు తన హృదయాన్ని విశాలం చేసుకోడానికి ప్రయత్నించాలి. చదువుకొన్నందుకు ఫలితం ఎదటి వ్యక్తి హృదయాన్ని అర్థం చేసుకోగలగడమే.

ఇది అంత తేలిక పనికాదు. ప్రతివ్యక్తి యందూ కొన్నిలోపాలు సహజంగా ఉంటవి. గుణమున్నప్పుడు దోషముండి తీరుతుంది. సద్గుణాల్ని ప్రశంసించడమెంత తేలికో, దోషాలను అర్థంచేసుకోట మంత కష్టం.

భార్యాభర్తలకు వివాహపు తొలిదినాలెంత తీయనివో జీవితమంతా అంతతీయగా గడిచిపోవాలంటే ప్రణయజీవితపు సౌధాగ్రం నుంచి వాస్తవికత లోనికి దిగేలోపునే వారు పరస్పరం అర్థం చేసుకొని ఉండాలి. పాశ్చాత్యులు వివాహమైనాక కొద్దిరోజులు 'హనీమూన్'లో గడుపుతారు. ఎవరిపోరూ పొక్కూ లేకుండా ఎవరికి సంకోచించకుండా స్వేచ్ఛగా ఒకరిలోనొకరు సమన్వయం పొందాలనేదే ఈ 'హనీమూన్'లో అంతరార్థం. మనలో అలాకాకుండా అత్తమామలు ఆడపడుచులు మరుదులు వీరందరి మధ్యా కొత్తకోడలు కాపురంచేయాలి. తర్వాత ఉద్యోగపూళ్ళకు వెళ్ళిపోయినా మొదటి కొన్నాళ్లయినా తప్పదు. ఎం. ఏ. చదివిన అమ్మాయి అయినా కొన్నాళ్ళు అత్తగారి 'ట్రైనింగు' పొందవలసిందే.

ఈ సమయంలోనే స్త్రీ తనజీవితాన్ని తీర్చిదిద్దుకోవడం జరగాలి. 'ఫస్టుఇంప్రెషన్ ఈజ్ ది బెస్ట్ ఇంప్రెషన్' అంటారు పెద్దలు.

క్రొత్తగా పెండ్లైనవారికి వచ్చే మొదటి పేచీ ఒకరి అలవాట్లు ఒకరికి నచ్చక పోవటం. ఒకరికి ఇష్టమైనకూర మరొకరి కిష్టంలే, ఒకరికి తెలుపిష్టమైతే మరొకరికి ఎరుపురంగిష్టమై. ఇలాటి చిన్న విషయాల్లోనే అసలు ఘర్షణకునాంది. 'నాభార్య నేను చెప్పినమాట వినదు.' అని ఆరోపించే పురుషులు కొంత ఆత్మపరీక్ష చేసుకోవాలి. పురుషుడు తన అధికృతను చాటుకోడానికి తనభార్యకు పుట్టినప్పటినుండి ఉన్న అలవాట్లను తన కనుగుణంగా మార్పు చేస్తాడు. స్త్రీ గొంతులేనిది కనుక భర్త అలవాట్లను సన్నసన్నగా దిద్దిపొడుస్తూ వినుక్కుంటూ ఉంటుంది. కుటుంబంలో అపార్థాలు బయలుదేరతాయి. అలాలేకుండా ఒకరి అలవాట్ల నొకరు మన్నిస్తూ సానుభూతిలో నచ్చచెప్పుకుంటే కుటుంబంలో కలతలురావు. పాశ్చాత్యుల్లో ఒకరిఅలవాట్లు ఒకరు గౌరవించకపోతే విడాకులకు పోయిన కేసులుకూడా ఉన్నాయి.

ఇక ఆర్థిక విషయాల్లో భార్యాభర్తలకు పేచీలువచ్చే అవకాశాలుఉంటూఉంటాయి. చెమటోడ్చి తెచ్చినడబ్బు భార్య దూబరాగా వాడితే సహించలేని పురుషులుంటారు. పొదుపరియైన భార్య తనభర్త చీట్లపేకలకు డబ్బు తగలెయ్యడం సహించలేదు. ఒకరి కొకరు నచ్చచెప్పుకోలేక కీచులాడుకుంటూ ఉంటారు. పొదుపు అనే సద్గుణం అందరూ నేర్చుకోవలసినదే. ఒకరుచెప్పిన సలహాను ఒకరు సహృదయంతో విని లోపాలోపము లుంటే దిద్దుకోవాలిగాని లేకుంటే కుటుంబంలోనికి శాంతి ఎక్కడనుంచి వస్తుంది!

మరికొందరు భర్తలునీపుట్టింటివారికి పెడుతున్నావనీ, భార్యలు 'నీవాళ్ళకే పెడుతున్నావనీ మనస్పర్థలు పెంచుకుంటారు. ఈ ఆరోపణలు చాలావరకూ సత్యదూరంగా

సరళ సలహా!

భార్యాభర్తలు గృహజీవితానికి సారథులు. భర్త సర్వాధికారి, దాదాపు మన రాజ్యాంగంలో ప్రెసిడెంటు స్థానం అతనిది. కాగా భార్య హోం మంత్రి. ఆమె క్రిందనే ఇంటికి సంబంధించిన అన్ని శాఖలూ వుంటాయి. ఆర్థిక శాఖ— అంటె వచ్చే డబ్బును ఎంతెంత, ఎందుకు, ఎలా, వాడాలో, మొదలైన వ్యవహారాలు. విద్య—పిల్లల చదువులూ, సంస్కృతులూ ... ఆహారం, ఆరోగ్యం - ఇవన్నీ ఆమె అజమాయిషీలోనే ఉంటాయి.

కాని విదేశాంగశాఖ వంటి బయటి వ్యవహారాలశాఖ ఆమెది కాదు. వాటితో ఆమెకు సూటి సంబంధం లేదు. అధికారం లేదు. అది భర్త నిర్వహిస్తాడు. అయితే ఆమె భర్తకు సలహాదారుగా వర్తించవచ్చు. అందుకు భార్యా, భర్తల మధ్య అన్యోన్యత, అభిమానమూ, ఆంతర్యమూ ఎంత అవసరమో వేరే చెప్పనక్కరలేదు.

ఇలా ఎవరి హద్దులు వారు దాటకుండా సంసార సామ్రాజ్యం చల్లగా పాలించుకోవచ్చు. మీరుమాత్రం యిది కాదంటారా!

శంకర్



★ జీవితం ఎలా సుఖమయం చేసుకోవాలి? ★

దంపతుల్లో ఒకరి శీలమునందు రెండోవారికి విశాలహృదయం అలవరచుకోవాలి. విశ్వాసముండాలి. అనుమానాల్తో వేగిపోయే స్త్రీకి పరదా తొలగిపోయిన ఈ రోజుల్లో వారికి సౌఖ్యము లేని ఉండదు. అందుకే పరాయి పురుషులతో మాట్లాడవలసిన అవసర ఉన్నా, ఒకరియందొకరికి విశ్వాసం లేదన్న దానికివన్నీ నిదర్శనాలు. 'నీ'. 'నా' అనే భేదం సమసిపోతేనే భార్యాభర్తల మధ్య సమైక్యం కుదురుతుంది. పరస్పరాంగీకారంతో ఏపనైనా చేయాలిగాని ఒకరి కన్నుగప్పి ఒకరు ఏపని చేసినా కాలక్రమేణ బయటపడకపోదు. పడ్డప్పుడు ఘర్షణ రాక తప్పదు. పైపెచ్చు, మోసానికి గురైనవారు చాలా బాధపడతారు. అదే మొదటనే ఒకరితో ఒకరు సంప్రదించుకొని చేస్తే, పర్యవసానం మంచిగానీ చెడుగానీ, ఇద్దరిబాధ్యతా ఉంటుంది కనక, ఒకరి నొకరు మోసం చేసినట్లుగా ఉండదు. ఈ సంబంధం నిష్కల్మషంగా ఉన్నంతకాలం జీవితం శాంతియుతంగా నడుస్తుంది. కాపట్యం ప్రవేశించగానే శాంతి ఆవలకు తప్పుకుంటుంది. ఎంత ప్రేమచూపే భర్తయినా సరే, తనకు తెలియకుండా అనేక పనులు చేస్తున్నాడని కనుగొన్నప్పుడు భార్యపడే వేదన ఇంతా అంతా కాదు. ఈ ప్రేమంతా నటనే అనిపిస్తుంది. మరి మృదుహృదయంగల స్త్రీ అయితే ఆత్మహత్యకూ వెనుదీయదు. ఇది వినడానికి అతిశయోక్తిలాగా ఉంటుందికాని వాస్తవంలో అనేక కేసులిలా జరిగివున్నాయి. కనుక ఒకరియందొకరు కపటంగా వర్తించారంటే సంసార సుఖాన్ని కూలదోసుకున్నట్లే.

భార్యాభర్తలమధ్య పేచీలు వచ్చే కారణ మింకొకటేమంటే 'పుట్టిననాటినుంచీ పెంచినదాన్ని నేను. నామీదకన్న, నిన్నగాక మొన్న వచ్చినదానిమీద వీడికింత ప్రేమ ఎందుకుండాలి' అని ప్రతి అత్తగారికీ ఉంటుంది. దానికి తగ్గట్టు వివాహమైన కొత్తల్లో తల్లిమీద కుమారుని శ్రద్ధ చాలావరకు తగ్గుతుంది. పర్యవసానం అత్తాకోడళ్ళమధ్య మనస్పర్థ లేర్పడటమే. అలా కాకుండా కోడలూ, కొడుకూ ఆమెయందు గౌరవం కనపరుస్తూ ఉంటే, కుటుంబంలో ఈ కలతలు రావు ఇది చాలా ముఖ్యవిషయం. ఆడపడుచు కూడా అంతే. అన్న, లేక తమ్మునిమీద తన అధికారం రుజువుచేసుకో యత్నిస్తుంది. ఆమెకుకూడా తగినంత గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఉన్నంతలోనే కలతలు రాకుండా శాంతి సామరస్యాలతో జీవితం గడపటం నేర్చుకోవాలి. నే నెరుగున్నామె ఒకావిడ ఉంది. ఆమె కైదుగురు కొడుకులూ, ఆరుగురు కూతుళ్ళూను. ఆమె కోడళ్లెంత జాగ్రత్తగా ప్రవర్తిస్తారంటే ఆమె కొడుకులకన్నా కోడళ్ళనుగురించే ఎక్కువగా చెప్పుకుంటుంది. వినడానికి వాళ్ళ కుటుంబం సంగతి ఎంతో ముచ్చటగా ఉంటుంది.

★ జీవితం ఎలా సుఖమయం చేసుకోవాలి? ★

రాలు తప్పనిసరిగా ఏర్పడుతూ ఉంటాయి. పార్టీల్లాంటి వాటిల్లోనూ, ఇంటికెవరైనా వస్తేనూ, గృహిణి మాట్లాడకపోతే మర్యాదగా ఉండదు. ఇలాటి సందర్భాల్లో విశాలహృదయంతో పరిసరాల్ని అర్థం చేసుకుని ఒకరికొకరు సహకరించుకుంటే జీవితం సాఫీగా సాగిపోతుంది. అలాకాక, వానివంక చూచి నవ్విందనీ, మాట్లాడిందనీ భర్తా భార్యా అనుమానాలు పడుతూఉంటే వేరే నరకం అనుభవించవలసిన పనిఉండదు.

సౌందర్యంమీద ఆధారపడిన ప్రేమ ఎన్నాళ్లో నిలవదు! చక్కదనంలో ఫలానా వ్యక్తి అసమానురాలు అని అనుకోడానికి వీలులేదు. తాడి తన్నేవాడుంటే తలదన్నేవాడుంటారన్నట్లు ఒకరికన్నా ఒకరు చక్కనివారుండవచ్చు లోకంలో. సౌందర్యం శాశ్వతమూ, ఏ వాసు కొంచెం గంకరవస్తే ఆ వాడు తృణీకరించేట్లుండరాదు దాంపత్యప్రేమ. హృదయ సౌందర్యాన్ని ఆరాధించాలిగాని శారీరక సౌందర్యారాధన చంచలమే అవుతుంది.

కొందరు అసూయ ఉండటమే ప్రేమకు నిదర్శనం అనుకుంటారు. అది ఎంత పొరపాటో వేరే చెప్పనక్కర్లేదు. నిజమైన ప్రేమ క్షమాశీలము. ఎలాంటి లోపాలనూ సహిస్తుంది. సహించలేని పరిస్థితి వచ్చినప్పుడు ఆత్మార్పణం చేస్తుంది. అంతేకాని ఎదుటివ్యక్తిని హింసించదు. నిసలైన ప్రేమకూ హింసకూ నూరామడ దూరం ఉంది.

భార్యాభర్తలు ఒకరికి తెలియకుండా ఒకరు 'ప్రైవేటు' జీవితాలు గడపటం వాంఛనీయం కాదు. భర్తకు తన కుటుంబమందుండే బాధ్యతలను భార్య గుర్తిస్తే అతను ఆమెనుంచి దాచవలసిన విషయాలంటూ ఉండవు. అలాగే భర్తకూడా, త్రికరణశుద్ధిగా తన్ను నమ్మి, తన వాళ్లందరినీ వదలి తనతో వచ్చిన భార్యను సుఖపెట్టాలనే ప్రయత్నం చేయాలి. ఆమెను మోసం చేయడంవల్ల తన్ను మోసం చేసుకున్నట్లే అని గ్రహించాలి. జీవితంలో తన ప్రవర్తనయొక్క ఫలితమనుభవించేది తానూ ఆమే, కాని పరాయివాళ్లు కారుగదా.

ఒకరి బంధువులనొకరు గౌరవించుకుంటూ, ఒకరిసలహా నొకరు పాటిస్తూ ఒకరినొకరు విశ్వసిస్తూ సహకారంతో బ్రతికే కుటుంబం కనులపండువుగా ఉంటుంది. ఎడమొగం పెడమొగంగా ఉండే ఇంట్లో ఎవరైనా బంధువులువచ్చినా ఎప్పుడెప్పుడు పోదామా అనిపిస్తుంది. వెనకటికి ఒకాయన ఎవరో బంధువు వస్తుండటం చూసి భార్యమీద విరుచుకుపడ్డాడట! అతను వాడిలి పోయి వాకిట్లోవాడు వాకిట్లోనే తిరుగుమొగం పట్టగానే 'ఉత్తుత్తినే కేకలేశాను లేవే, ఏమీ అనుకోకు' అన్నాడట. ఆ ఇల్లాలు 'నేనూ ఉత్తుత్తినే ఏడ్చానండీ నాకుమాత్రం తెలీదా?' అన్నదిట. ఈ మాటలు విన్నాడు కాబోలు, చుట్టంకూడా తిరిగివచ్చి, 'నేనూ ఉత్తుత్తినే వెళ్లానుగాని తిరిగి రానా' అన్నాడట. ఇలా ఉంటుంది. మనం వుండటం ఇష్టంలేక ఇలా నటిస్తున్నారా అనిపిస్తుంది కూడాను ఒక్కొక్కప్పుడు.

ప్రతి వ్యక్తిలోనూ కొన్ని లోపాలుంటాయి. ఒకాయన ఉన్నాడు. భార్య ఏది తెమ్మని చెప్పినా మరిచిపోయివస్తాడు. ఆమె విసుక్కుంటూ ఉంటుంది. ఇంకొకాయన సినిమాకు వెళ్ళనిదే బ్రతకలేడు. ఎవరు చెప్పినా వినడు. డబ్బు లేకపోతే అప్పుచేసైనా వెళ్తాడు. ఒకామెకు రోజూ రాత్రి భోజనానంతరం ఫలహారం లేనిదే నిద్ర పట్టదు. ఇలాంటి విషయాలు అనుభవం మీద కాలక్రమేణా నచ్చజెప్పాల్సినవేగాని ఒక్కసారిగా వ్యక్తులు మారరు. ఓపిక పట్టాలి. ఓర్పు ఉండాలి.

అయితే, అవతలి వ్యక్తి ఓర్పున్నది గదా అని చేసిన తప్పే చేస్తూఉంటే చివరకు పశ్చాత్తాపపడవలసివస్తుంది. ఓర్పు ఎక్కువ ఉన్నవాళ్ళకి సాహసంకూడా ఎక్కువగానే ఉంటుంది. వీరి ఓర్పు ఇగిరిపోగానే, ఏదో ఒక సాహసంచేసి ఊరుకుంటారు. అందులోనూ పురుషులకన్నా స్త్రీలకు సాహసం జాస్తి.

జీవితం సుఖమయం చేసుకోవాలంటే నేర్చుకోవలసిన ప్రధాన లక్షణం ఒకరినొకరు అర్థంచేసుకోటం. పరస్పర సహకారంతో తీరని సమస్యలు లేవు. జీవితం సుఖమయమూ అవుతుంది. ★

న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

ఇటు సిబ్బంది తగ్గింపు పనికిరాదంటాయి; అటు జీతాలు 'బాగుండా' లంటాయి... ప్రభుత్వం పనిమాలిన వాళ్లందరికీ (పనికిమాలినవాళ్లు సహా) ఉద్యోగాలు చూపిస్తానని మాట ఇచ్చింది. అది నెరవేరాలంటే జీతభత్యాలను ఒక పద్ధతిలో ఏర్పాటు చేసుకురావాలి. ఆ చేయబోయినది కాస్తా ఉద్యోగులను సంతోషపెట్టలేకపోయింది. అసంతృప్తి కలిగించింది.

కాగా, ఈ సమస్యలో మరొక ముఖ్యాంశం 'పని'. ఎంతపని జరగాలి, ఏపాటి జరుగుతోందీ అన్నది. వేతన పరిశీలక సంఘం తబ్సీళ్లెరిగినవారు కాబట్టి ఒకప్పుడు డిప్యూటీ సెక్రటరీలు వ్రాస్తూ వచ్చిన ముసాయిదాలను ఈనాడు సాక్షాత్తు సెక్రటరీలే స్వయంగా వ్రాసుకోవలసి వస్తోందీ అని చెప్పవచ్చు...ఏమైతేనేమి, మొత్తానికి ఏవిధాన చూచినా ప్రమాణాలు పడిపోయాయనే అనిపిస్తుంది. దానితోపాటు పరిమాణాలూను. అంటే ఒకొక్క ఉద్యోగిచేస్తూ వచ్చిన పనుల బరువూ తగ్గిందన్నమాట.

గృహవసతులు మరో సమస్య. లోకంమీద ఏ దేశానా బస చూపించే పూచీ నెత్తిన వేసుకున్న ప్రభుత్వం లేదు— ఒక్క భారతప్రభుత్వం తప్ప. మన ప్రభుత్వం న్యూఢిల్లీకి పట్టం కట్టింది కాబట్టి, ఆ వూళ్ళో ఇళ్ళు కట్టించి దాన్ని నిలబెట్టాలని అందుకు పూనుకొంది. అందుకోసం కోట్లకు కోట్లు ఖర్చు అవుతోంది. ప్రభుత్వోద్యోగులలో ఎక్కువమంది పంజాబీలు. ఆ పంజాబీలలో ఎక్కువమంది కాందిశీకులు— అంటే నిర్వాసితులు. కాబట్టి ఒకొక్క కుటుంబంలో తండ్రికి పునరావాస పథకం క్రింద ఇల్లు కట్టిస్తారు. ఆయన కుమారుడు ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తూ ఉంటాడు. కొన్ని సందర్భాలలో ఈ ప్రభుత్వోద్యోగులు, తమకు లభించిన ఈ యిళ్ళను వాటాలుగా గాని, మొత్తంగా గాని అద్దెల కిచ్చి డబ్బు చేసుకుంటున్నారు. ఇలా చేస్తున్న వారిలో చప్రాసీలు చాలమంది ఉన్నారు. దానాదీనా, ఉద్యోగుల వేతనాలను లెక్కకట్టి నిర్ణయించడంలో ఈ విషయాలుకూడా 'లెక్క'లోకి తీసుకోవడం అవసరమని తోస్తున్నది.

ఉద్యోగస్థులు రిటైర్ అయేందుకు నిర్ణయించిన వయస్సు పరిమితి పెంచాలని కమిషన్ సూచించింది. ప్రభుత్వం ఈ సిఫార్సును త్రోసిరాజన్నది. అయితే ఈ అనడంలో ఒక చిన్న ఫార్సు ఉంది. "రిటైరయే వయసును ౫౫ను మించి పెంచినట్లయితే, ఆ మేరకు అసమర్థుల నందరినీ ౫౫ ఏళ్ళ తరువాత కూడా అలాగే ఉంచి పోషించవలసి వస్తుంది" అని ప్రభుత్వం ఈ సిఫార్సును నిరాకరిస్తూ వివరించింది. నిజానికిది అప్రస్తుత ముచ్చట. తాను జీతమిచ్చి పనిలో వేసుకున్న వాళ్ళలో పనికిమాలినవాళ్లు ఉన్నారని ప్రభుత్వమే ఒప్పుకొంటున్నట్లు విశదం అవుతోందిగదా. ఈవిధంగా ప్రభుత్వమే అసమర్థులని పిలుచుకుంటున్న జనాభాలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ద్వారా జమపడ్డ ఉద్యోగులు ఎంతమంది అన్నది ఆరాతీస్తే ఎక్స్చేంజి ఉద్యోగుల సామర్థ్యం గురించికూడా చూచాయగా ఊహించుకోవచ్చు. ★

రాజధాని కబుర్లు

(4 వ పేజీ తరువాయి)

ముందు నిలబడ్డ వామనమూర్తిలా పెరిగిపోయిందని, అందువల్ల ఫలానా పథకాలు వచ్చే దశాబ్దంలో ఎప్పుడో అప్పుడు అమలు జరిపేస్తామని అంటూ ఉంటుంది వాటర్ వర్క్స్ శాఖ. ఈలోగా వీధిపంపులకు ఉన్న, లేని విదులు మూర్చిలు తీసేసి, నొక్కితే గాని నీరుపడని పంపులు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది కాదూ?

ఏమంటావ్, మిత్రమా!, నపాలక సంఘం?

వాకోసం చేసుకోవా, సరదాగా, నీ నిద్రకు భంగం?

గురజాడ వర్ధంతులు:

గురజాడ అప్పారావుగారిపై విచారణ ఈ వారం రాజధానిలో పతాక స్థాయికి వచ్చింది. ఆయన 'అకవి' అని ప్రాసెక్యూషన్ పక్షాన కొందరు ఇదివరకే ఆరోపించారు. ఈ వారం డిఫెన్సు న్యాయవాదులు రాయప్రోలు, దాశరథి, కుందుర్తి, కృష్ణకుమారి, కృష్ణశాస్త్రి, శ్రీ శ్రీ, ఆరుద్ర, ధర్మారావు, నాగభూషణ్ ప్రభృతులు తమ వాదన పూర్తి చేశారు.

న్యాయశాస్త్రాల తరణలో కోర్టు కూచున్నప్పుడు ప్రధాన న్యాయవాది రాయప్రోలు గంటకుపైగా ప్రసంగించారు. ముత్యాలసరాల ఛందస్సు క్రొత్తదికాదు; ద్విపదరగడ ఛందస్సులో కొద్దిగా మార్పులు చేసి అవి ముత్యాలసరాలు చేశాడు గురజాడ అన్నారు దాశరథి. ఉద్యమం తాత్కాలికమైనా, ఉద్యమ సందర్భంలో పుట్టిన కవిత్వం శాశ్వతం కావచ్చునన్నారు అభ్యుదయ కళాసమితి వేదికపైనుంచి. అగ్గిపుల్ల గియ్యడం క్షణికం కావచ్చు; భగ్గున మండిన మంటవల్ల కలిగిన అనుభూతి శాశ్వతం అన్నారు.

న్యాయవాదిని వాయని కృష్ణకుమారి 'కన్యాశుల్కం'లోని పాత్రోచితమైన భాషకు సాక్ష్యాలు చూపించారు. శ్రీ గురజాడ మాటాడే భాషకి, రాసేభాషకి మధ్య భేదాలు తొలగించ యత్నించారని, ఆయన హాస్యం సంఘటనల పూసలమధ్యనుంచి ప్రసరించే దారంవంటిదని అన్నారు. బుచ్చమ్మను గిరీశం లేవతీసుకుపోడంవంటి సన్నివేశాల్లో బరువును హాస్యం ఎలా తగ్గించిందో తమ వాదనలో నిరూపించారు. గురజాడ వాడిన 'అరసున్న' ప్రాముఖ్యతని వివరించారు.

శ్రీ కుందుర్తి ప్రగతిశీలుడు గురజాడకి నివాళు లర్పించారు.

తెనుగుదనంలో కవిశక్తి నిరూపించిన తిక్కన, తాను చెప్పింది వేదం చేసిన వేమన, గురజాడ ముగ్గురే మహాకవులన్నారు, శ్రీ శ్రీ.

నల్లకోటు తొడుక్కుని ఆరుద్ర వచ్చారు ముందుకి. గురజాడ చేశారన్న 'తప్పులు' ప్రాసెక్యూషన్ పక్షం వారి కవులుకూడా చేశారని వివరాలు ఇచ్చారు. 1895 లో కన్యాశుల్కం రచించబడిందని, తరువాత కొన్ని సంవత్సరాలకి మరో సంపుటి వచ్చిందని, ఈ రెండు సంపుటుల మధ్య గురజాడ రాసుకున్న దరూరీమాసే మధురవాణి, రామప్పంతులు, సౌజన్యరావు పంతులువంటి పాత్రల శిలచిత్రణంలో వారు చేసిన మార్పులు కనుపిస్తాయ్ అన్నారు. పాత సంప్రదాయాలను వదలుకొమ్మని గురజాడ చెప్పలేదని, కొత్తదారులు తొక్కమని మాత్రం ఆయన అన్నాడని శ్రీ తాపీ ధర్మారావు చెప్పారు.

దేశోద్ధారక గ్రంథమాల ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి 'రెస్ జూడికేటా' సిద్ధాంతం అమలు జరిపారు. "కోర్టు ఎన్నడో ఈ విషయంపై తీర్పు ఇచ్చింది. గురజాడ చనిపోయి ఏభై సంవత్సరాలు ఐంది. ఆయన మహాకవి అని ప్రజలంగీకరించారు. మన సంగతి వచ్చే కాలం నిర్ణయిస్తుంది."

ఆంధ్ర శ్రీ తులాభారం:

లైసెన్సు పొందడం భారతీయుల ప్రాథమిక హక్కు కాదు. కాని ఒకసారి లైసెన్సు ఇస్తే అది హక్కు అవుతుంది. రద్దుచేయ దలచుకొన్న అధికారి కారణాలు నమోదు చేయాలి. తుపాకీ లైసెన్సు రద్దుచేస్తే, ఆ కారణాలు లైసెన్సుదారుకు తెలపాలా లేదా అన్నది వేరే విషయం. లైసెన్సుదారు ఆ కారణాలు తెలపమని అడగాలి; అడగనప్పుడు కారణం తెలపలేదని ప్రశ్నించడం సమంజసం కాదు — అని న్యాయమూర్తి శ్రీ యమ్. శేషాచలపతి, ఒక తీర్పు ఇచ్చారు ఈ వారం.

హైదరాబాదు సివిల్ రూల్స్ ప్రకారం ఒక ఉద్యోగి 25 సం॥లు కాని 30 సం॥లు కాని పనిచేసిన అనంతరం, అతన్ని ప్రభుత్వం బలవంతంగా పదవీ విరమణ చేయించవచ్చు. అది ఒక శిక్షగా పరిగణింపతగదు. ఇటువంటివారి నే మిగిలినవారిని పదవిలో నిలిపారన్న విషయం ప్రశ్నింపతగదు. ఇదే విధంగా—ఒక సాధారణ నిబంధనక్రింద పదవీ విరమణ చేయించినప్పుడు కూడా, శిక్షగా పరిగణించడానికి వీలులేదు. ఈ సందర్భంలో రిట్ పిటీషన్ చెల్లదు—అని న్యాయమూర్తులు సత్యనారాయణ రాజా, అనంతనారాయణ అయ్యర్ మరో తీర్పు ఇచ్చారు.

[అభిప్రాయాలు స్థూలంగా తీర్పుల్లోనివి. వాక్యాలు న్యాయమూర్తులవి కావు.] ★

ఉత్తరాలు

(2-వ పేజీ తరువాయి)

చదరంగం

వారపత్రిక (2-12 59) లో "ప్రజ్ఞాశాలి శ్రీ దీక్షిత్" అనే వ్యాసంలో గ్రాండ్ మాస్టర్ల శ్రేణిలో ఉన్న విదేశవ్యక్తులను పేర్కొంటూ "శ్రీ దీక్షిత్ ఈ శ్రేణికి చెందినవారు" అన్నారు. ఇది ఆ వ్యాసకారుని యొక్క వ్యక్తిగతాభిప్రాయమై యుండవచ్చును. స్వదేశాభిమానం మంచిదేగాని, దానిని అడ్డుపెట్టుకొని నిజాన్ని కప్పిపుచ్చడం మంచిదికాదు. ఈనాడు ఇండియా, పాకిస్తాన్ రెండు దేశములలోను ఉన్నవారు ఒకేఒక్క గ్రాండ్ మాస్టర్. ఆయన పాకిస్తాన్ వాసియైన సులాన్ ఖాన్, కాని ఉభయ దేశాలలోను బోట్వినిక్, స్మిస్లావ్, కెరస్, ఫిషర్, బ్రోన్‌స్టీన్ మొదలయినవారి శ్రేణికి చెందిన ఆటగాడు ఒక్కడుకూడా లేడంటే అతిశయోక్తి కాదు. గతంలో అహమ్మదాబాదులో జరిగిన పోటీలలో స్విస్ దేశవాసియగు ఫొంటవాన్స్ నెగ్గడమే ఇందుకు నిదర్శనం. ఐరోపాలోగల చదరంగపు ఆటగాండ్ర జాబితా తయారుచేస్తే దానిలో ఫొంటవాన్స్ ఎక్కడ ఉంటాడో అని నా అనుమానం. పైగా గ్రాండ్ మాస్టర్ అనేది మనం తెచ్చిపెట్టుకునే బిరుదు కాదు. ఈ సంవత్సరం ఛాలెంజి రౌండుపోటీలలో పాల్గొనడానికి అర్హత సంపాదించి ఫిషర్ గ్రాండ్‌మాస్టర్ అయాడు. మనకు వారికి మధ్య నేను కొన్ని యోజనాల దూరం ఉంది. దీక్షిత్ గారిని అవమానించడంగాని, ఆయన సామర్థ్యాన్ని శంకించడంగాని ఈ ఉత్తరము యొక్క ఉద్దేశ్యం కాదు.

1960 మార్చిలో ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీకి బోట్వినిక్‌తో పోటీచేయబోవుచున్న యువకుడు మిఖైల్ టాల్ వయస్సు 23 సంవత్సరములు. పత్రికలో ప్రచురించినట్లు 20 సంవత్సరములు కాదు.

* * వి. వి. రమణమూర్తి, పూరీ.

మొన్న జరిగిన రంజీ ట్రోఫీ క్రికెట్ మాచ్‌లలో ఆంధ్ర, హైదరాబాదు టీములు వేర్వేరుగా పాల్గొని అపజయము పొందుట అందరికీ తెలిసినదే. ఆంధ్ర, హైదరాబాదులు ఐక్యమై ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన ఇంతకాలము తరువాతకూడ ఇంకా రెండు టీములు వచ్చి వేర్వేరుగా ఓడిపోవుట మిక్కిలి శోచనీయము. ఈ రెండు టీములను కలిపి ఒకే టీముగా రూపొందించి విజయానికి ఎక్కువ అవకాశములను ఎందుకు కల్పించరు? ఇంకనైనా దీనిని గురించి రెండు టీములను పోనివ్వక ఒకే సెలెక్షను చేసి, మంచి ఆటగాండ్రనుపంపి ఆంధ్రప్రదేశ్ కీర్తి నిలబెడతారని ఆశిస్తున్నాము.

ఇట్లు,

కె. మోహనరావు, (కోయంబత్తూరు) ★

చిత్ర సమీక్ష: ఆలుమగలు

రామనొకటి తలిస్తే దైవమొకటి తలచాడని ఆదాయనకి బాగా అలవాటైపోయిందనీ అంటూ ఉంటారు; దేవుడితో అభిప్రాయ భేదం వచ్చినవాళ్లు చాలమంది. అలాగే తెలుగు సినిమాలలో కథ ఒకటి తలిస్తే దర్శకుడు మరొకటి అనుకోవడం పరిపాటి అవుతోంది. కొన్నిటిలో పాత్రలొకటి, నటులొకటి, రచయిత మరొకటి దర్శకుడు ఇంకొకటి, ప్రేక్షకులు తలొకటి తలచి నానార్థాలూ చెప్పుకోవడం జరుగుతోంది.

ఆలుమగలు (ఎం ఎ వి) చిత్రంలో మెచ్చతగ్గ గొప్పసంగతి ఏమిటంటే, ఇలా తలొకరు తలొకటి తలవకపోవడం. ఒక్క జానకి, జగ్గయ్య మినహా మరెవరూ దీన్ని గురించి ఏమంత తెంగపెట్టుకు సతమతమయినట్టు తోచదు.

అపోహల హాలాహలంలో తోధ పడిన సినీదంపతుల మూసకథలో, (గుండె లు పిండి వేసే) ముఖ్యాంశర్మ మార్కు బొంబాయి వాళ్ల 'మా - బేటా' కథను బాగా చోటుచేసి ఈ చిత్రానికి కథ విర్చాచారు. గిట్టనివాళ్లు వంక పెట్టకుండా, రచయిత ఆత్రేయ దీనిని "తెలుగు సినిమా కథ" అని ఒక ఘట్టంలో వర్ణింపచేశారు. ఇది సినిమాకథ అని లోకం ముక్తకంఠంతో ఘోషిస్తుంది గాని, తెలుగు సినిమాకథ అంటే పూర్తిగా ఒప్పుకోక పోవచ్చు. ఈ నాటి కథన్ని ఇలాగే ఇదీ 'తెలుగు జీవితపు నుడికారాన్ని' తనజోలికి రానియ్యకుండా ఎప్పరాంటో భావ పద్ధతిలో జాతీయుల కతీతమై భాసించింది. కొండమీద బయలేరిన బండిలా — మంగళాయిలో ఆరంభమైన కథ మహావేగంగా 15 వ రీలులోని ప్రభాతాతో సినిలోకి దొర్లిపోయింది. ఆత్రేయ, దర్శకుడు కృష్ణారావు దానివెనకే పరుగెత్తి కొంచెం కంచన లేకుండా సమర్థించుకుంటూ వచ్చారు. అందువల్ల ఈ కథకు బలం కూర్చే భారం నటులమీద పడింది. ఇంచుమించు అందరూ మెచ్చతగ్గ కృషిచేసి కథను, పాత్రలను కొంత అదుపులో పెట్టగలిగారు. ముఖ్యంగా జానకి, జగ్గయ్య, గిరిజ ప్రశంసనీయంగా నటించారు.

నా అన్నవారు లేని గౌరీ శంకరం తెగిన గాలిపటాలా ఎగిరెగిరి ఒకచోట కలసి, నీ అంటే నీ అనుకుని యుగళ గీతాలతో సహజీవనం ఆరంభిస్తారు. శంకరం రాకపంతో ఆరంభమైన ఈ చిత్రంలో పూర్తిగా ఆహ్లాదకరంగా ఉన్న భాగం అదొకటే. పది నిమిషాల స్వగతానికి జగ్గయ్య చేసిన చలనచిత్రానువాదం, మరో నాలుగు నిమిషాలపాటు మూగపిల్లగా జానకి, అతిథిగా జగ్గయ్య చేసిన నటన మనోహరంగా ఉన్నాయి. ఇవి ఇంత బాగా ఉన్నందుకు పరిహారంగా మిగతా చిత్రాన్ని అసంబద్ధంగా తీర్చిదిద్దారు. అలాగే రెండో భాగంలో, నచ్చిపోయిందనుకుంటున్న పిల్లవాడిని తల్లే సముదాయించే పన్ని వేశాన్ని హృదయంగమంగా కల్పించి రచించినందుకు పరిహారంగా మిగతా భాగంలో రచయిత నానా మాటలూ పాటలూ—ఇటీవలి చిత్రాలలో పొంగుపరచని అంబచందాలన్నీ—పేర్చేశారు. కథారంభంలో మనల్ని సంభ్రమచకితులను చేసి వేయగల శిల్పంతో సమన్వయం కల్పించి ముడి వేసినందుకు పరిహారంగా కథ చివర ఆచిక్కు విప్పడానికి బద్దకించి చాకుతో తెగకోశారు. అందువల్ల సౌలభ్యం వృష్టాంగులో మంచి సంగతు విరిపోగేసి చూసు



శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యంలో రామారావు

ఉంటే, ఎప్పటిమల్లేనే హాయిగా హుషారుగా హాస్యంచేసినరమణారెడ్డి, సూర్యకాంతం ధాటికి దాదాపు దీటుగా నిలచిన ఛాయాదేవి, అల్లూరి సీతారామరాజు నాటకం, శాస్త్రమైనంతమేరకు చక్కగా బాధ్యతాయుతంగా నటించిన జానకి జగ్గయ్య, నిండుగా కొత్తగా నటించిన గిరిజ....

టూకీగా కథ అలుమగలు కాపురం ఆరంభించిన కొద్ది రోజుల్లోనే ఇరుగు పొరుగులు గౌరికి "తాళిలేదని ఎగతాళి" చేసేసరికి వారి సమాజాన్ని మొహంవాచేలా చివాట్లేసి మళ్ళీ మనం ఏమీ అనుకోకుండా తాళి కట్టించుకొని మంగళసూత్రం మహాపవిత్రమైనదని మనకి నీతిచెప్పి ఫ్యాక్టరీలులోకి వెళ్తారు. అంతలో హీరో శంకరం "కోట జేవితాన్ని తెలియం అద్దంలా చూపించేసే నాటకాలు కావాలని" పాతకాలపు వాళ్ళకి నీతిచెప్పి, తాను అల్లూరి సీతారామరాజు నాటకం ఆడడానికి పొరుగూరు వెళ్తాడు; భార్యకి అవసరమైతే కొంతడబ్బు యిమ్మని తన నేస్తం భద్రయ్యకి చెప్పి. అంతట దర్శకుడు భద్రయ్యను నటించిన రమణారెడ్డి కలిసి కథకి హీరోకి తెలీకుండా కుట్రచేసి అర్ధరాత్రివేళ ఆయిల్లాలికి 10రు అప్పపట్టి కెళ్తారు ఇందుకు భద్రయ్యపాత్ర ఒప్పుకుందోలేదో మాకు తెలీదుగాని, బహుశా బాగుండదన్నా "ఫరవాలేదు నీ పెళ్ళాం గయ్యాళికదా" అని దర్శక రచయితలు బుకాయించి ఉంటారు భర్తని అర్ధరాత్రివేళ పరాయిల్లాలితో చూసి నలుగురికీ చూపించిన భద్రయ్యభార్య గౌరిని తిట్టడం సబబేనా గౌరి హీరోయిను కాబట్టి ఈ మెలిలన్ కావలసి ఉంది కాబట్టి ఆమెమాటలూ అభాండాలూ, అక్కడి లోకులు కాకులూ కాకతప్పదు. పొరుగూరిలో గౌరి భర్త తిరిగివచ్చి ఆమెను వెతుక్కుంటూ వెళ్ళేసరికి అతనికీ-లాజ్వంతి వగైరా హిందీసినిమాలలోను ఇటీవలి తెలుగు చిత్రాలలోను ఏర్పాటుచేసిన అపోహనే చూపించి బొమ్మన్నారు. భార్యమీద ఎంతో ప్రేమ,నమ్మకం ఉన్న శంకరం ఇంకో నిముషంఆగి నిజం కనుక్కునే వాడేగాని, దర్శకరచయిత లేమనుకుంటారోనని మిగతా పాత్రలలాగే మొహమాటపడి వెళ్ళిపోయి, అప్రేయ తాలుకు పత్రికాకార్యాలయంలో ఉద్యోగం అభినయించి తద్వారా గిరిజ ఇంటి సైట్ మీదకు చేరుతాడు 'గిరిజ' చదువుకున్నపిల్ల ధైర్యశాలిని అందువల్ల శంకరాన్ని పెళ్ళాడాలని మనసున్నా తొందరపడదు (యుగళగీతాలవేళ పిక్చరైజేషన్ బాగుండదని చెంపపట్టుకు లాగి విసిరేయడం వేరేసంగతి). ఫ్లాష్ బాక్ మళ్ళీ జరిగిన కథంతా ఊహిస్తుంది

"(తెలుగు)సినిమా కథలో ఇంతకన్నా ఇంకేముంటుంది మీరు నిష్కారణం మీ ఆవిడను అనుమానించి ఉంటారు..." అంటుంది.

అటు గౌరి పిల్లడిని కన్న వేళను, మంత్రసానిని పిలవబోయిన కన్నతల్లిలాటి అన్నను కూడా, కాలవదాటుతుండగా కాలుజారిపడి పోవడం అయిపోడంతో గౌరి వికారి జీవితానికి అలవాటు పడుతుంది. ఆతరవాత ఒక నాగినిస్ పాటతో నాగుపామును సముదాయించి పంపేయడం, జబ్బు, ఆదిక్ దానా లాటి పాట, కారుప్రమాదం, రక్తదానం, క్లయిమాక్సునూ డైలాగులూ-సినిమాకథలో ఉండేవన్నీ ఉన్నాయి ఇవన్నీ తెలిసిపోయినా, శంకరానికి గౌరిమీద అపోహ తీరదు. కథ ఆగదు; ఇక సాగదు. చివరకి గిరిజ చొరవచేసి ఫ్లాష్ బాక్ ప్రతిభతో ఆరాలుతీసి అందర్నీ పోగేస్తుంది. తను కళ్ళారా చూసినదాన్ని బట్టే గౌరిని నిందించి వీధినపెట్టినా, కథకోసమని నలుగురి బలవంతంమీదా ఛాయాదేవి విలన్ బాధ్యత నెత్తిన వేసుకుని తను నిష్కారణం అపోహ పడ్డదని ఒప్పుకుంటుంది,

ఆవిడకి ఇష్టమైన నేరం నెత్తిన వేసుకుంటే మనమేంచేస్తాం! పోనీ అయితే కథ ఆగదానికని ఆమె అంతత్యాగంచేసి, చివాట్లు తిన్నందుకు అభినందిస్తాం.

'ది వైకింగ్స్'

కవ్యోళ్ళ నాడు ఇంగ్లాండ్‌లోని చిన్న రాజ్యాలను అల్లకల్లోలంచేసి విహరించిన వైకింగ్స్ జాతీయుల జీవన విధానాలను చూపుతూ, కథ కూడా అల్లి, కర్క్ డగ్లస్ తీసిన టెక్నికలర్ టెక్నిరామా చిత్రం 'ది వైకింగ్స్' మద్రాసు ఓడియన్‌లో రెండోవారం ఆడుతోంది వైకింగులు కత్తి పట్టుకోవడం చేతనైన నాటనుంటి విడవడం తప్పని సరి అయ్యే చివరి క్షణం వరకూ యుద్ధంచేస్తూనే వీరభోజ్యమైన జీవితం అనుభవించినవారు. ముగసిరిగల మనుషులు, క్రౌర్యం, మొరటుదనం వాళ్ళని ఆశ్రయించుకు బతికాయిట ఆ కాలంలో. అయితే ఇందులో వాళ్ళ వేషాలు కట్టిన కర్క్ డగ్లస్, ఎర్నెస్ట్ బోర్గ్నైన్, టోని కర్టిస్ పళ్ళు గట్టిగా గిట్టకరుచుకుని క్రూరంగా చూసి అమెరికన్ ఇంగ్లీషులో అరిచి చాలా సమర్థంగా కృషిచేశారు. చేసి, ఎం. జి. ఎం సింహాన్ని అనుకరించి బాబ్ హోప్ గర్జించి నప్పటిగాంభీర్యాన్ని, బజకిలల నాటకంలో రావణుడి వేషం వేసిన మీసాల బాలుడి క్రౌర్యాన్ని సాధించడమేకాక, అంతకన్నా ఇంకోమెట్టు పైస్థాయిలోనే నటించారు ఓడలూ, సముద్రం, రాజుగారి కోట, కొన్ని యుద్ధాలూ భారీ ఎత్తున ఉన్నాయి. కాని ఒకటే తెంగ. వీళ్ళంతా యుద్ధాలు చేయడం, టోని కర్టిస్, తనను కన్నతండ్రి 'బోర్గ్నైన్'ను, అన్నదమ్ముడు 'కర్క్ డగ్లస్'ను వధించడం - హీరోయిన్ జానెట్ లీకోసం అన్నదే ఆశ్చర్యంకలిగిస్తుంది.



అలంకార్ పిక్చర్సువారి
'స్త్రీశపథం'లో రాజసులోచన



జర్మన్ చలనచిత్రోత్సవంలో చూపిస్తున్న 'స్టార్స్' చిత్రంలో యూదువనిత, ఆమెను ప్రేమించిన నాజీ సైనికాధికారి.

జర్మన్ చలన చిత్రోత్సవం

సమకాలీన జర్మన్ చలనచిత్రకళ స్థితిగతులను పరిచయం చేసే సత్సంకల్పంతో 'అకాడమీ సినిమా' అనే సంస్థ (బొంబాయి) ముఖ్య నగరాలలో (తూర్పు) జర్మన్ చలనచిత్రోత్సవం ఏర్పాటు చేస్తోంది. గతవారం (4 నుండి 10 వరకు) మద్రాస్ మిడ్‌లాండ్ సినిమాలో 4 కథాచిత్రాలూ ఐదారు చిన్న చిత్రాలూ ప్రదర్శించారు.

చలనచిత్రాన్ని కళగా మన్నించి ఉచితంగా గౌరవించి చిత్రాలు తీసేవారు కొత్త పద్ధతుల కోసం తాపత్రయపడి కొత్త కొత్త ప్రయోగాలు చేసేవారు ప్రధానంగా యూరప్‌లోనే ఉన్నారు.

భీకర సంగ్రామాలతో నలిగిపోయిన యూరప్‌లో సమకాలీన జీవితం గురించి మాట్లాడేందుకు చాలా విషయం ఉంది. పరస్పరం ధైర్యం చెప్పుకొని, భవిష్యత్తు పట్ల ఆశాభావం పెంపొందించుకోవాలని ప్రబోధించుకోవలసిన అగత్యం ఉంది. ఇప్పుడు వచ్చిన జర్మన్ చిత్రాలలో 'స్టార్స్' అనేది ఇందుకే ఉద్యమించింది. ఒక నాజీ సైనికాధికారికీ, నాజీల అకృత్యాలకు వేలాదిగా బలిఅయి నానాకష్టాలూ పడిన యూదులలో ఒక అమ్మాయికీ ఏర్పడ్డ "స్నేహం" ఇందులో వస్తువు. ఆ నాజీలో నాజీపదార్థం ఏమీ లేదు. ఉద్యోగం క్రౌర్యానికి నిలయమైనా, వ్యక్తిగతంగా అతడు సహృదయుడు. యుద్ధం వల్ల సాగుతున్న మారణహోమం చూసి బాధపడి, అదం లేదని, మానవుడు రాతి మనిషైపోయాడనీ దీనికి తిరుగులేదని సమాధాన పరచుకుని మనసు రాయి చేసుకుని హింసను నిర్వికార మనస్కుడై చూస్తూ వుంటాడు. కాని మాపో నాజీల హింసకు బలికాబోతున్న యూదు కుటుంబాలలో ఒక అమ్మాయితో అతనికి పరిచయం కలుగుతుంది. హింసావేదిక ముందున్న మృత్యుముఖంలో నిలచిన ఆపిల్ల ధైర్యంతో ఆశాభావంతో మాట్లాడటం చూసి అర్థంకాక సతమతమవుతాడు నాజీ.

"మనిషి బుద్ధి ఈనాడు విధ్వంసానికి కారణమైనా కలమారవచ్చు; మళ్ళీ ఇంకో దారిన పడవచ్చు, ఎన్ని ఎలామరినా జీవితం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది" అన్న తాత్పర్యాన్ని ఆ అమ్మాయి అతనికి బోధపరుస్తుంది. నిర్వేదంలోంచి కోలుకుని, అతడు ధైర్యంగా ఆలోచించి ఆమెను ఖైదు తప్పించడానికి ఉపాయంగా పెళ్ళాడాలని తీర్మానించుకునే లోగానే నాజీలు ఆమెను మిగతా యూదు కుటుంబాలను వధ్యస్థలానికి తీసుకుపోతారు. ఈ చిత్రాన్ని, ఇందులోని ఉద్రేకభావాలను చలనచిత్రాలలో నిలిపి చూపడంలో దర్శకుడు ఏ ఆర్భాటమూ డొంక తిరుగుడు పద్ధతీ లేకుండా సహజంగా బొమ్మలు పేర్చారు, ఎంతచూసినా తనివితీరని తైలవర్ణ చిత్రాలవంటి చిత్రాలను శాశ్వత కావ్యాలను ఎన్నో సృష్టించారు.

భావనా నిమిత్తం లేకుండా కెమెరా ఎంత పెద్ద గొప్పభావాలను ఎంత గొప్పగా చెప్పగలదో చూపించారు. దీనికి సంభాషణలు అనవసరం అనిపించేటంత సమగ్రంగా బొమ్మలలో కథ చెప్పారు. అయినా సంభాషణలు ఉన్నాయి. నాజీ, నాయికా జీవితం గురించి పుస్తకాలలో కొటేషన్ల లాంటి వాక్యాలలో మాట్లాడుకోవడం అనేది—ఎంత ఉదాత్తమైన కథకైనా—అద్భుతంగా ఉండదు. అలాటివన్నీ నోట అనేస్తూ ఉంటే ఒకొక్కసారి వినేవారికి కూడా విసుగేస్తుంది. అయినా కళాఖండాలలో ఇలాటి కొన్ని ఖండాలవంటి వాక్యాలు లేకపోతే



"హీరోయినుకు మీసాలూ, హీరోకి బొట్టు మాత్రమే నేను కలిపినవి. చెప్పుకో చూదాం. ఏ బొమ్మ హీరోనో, ఏది హీరోయినో—"

ఇస్రేలీ నటి

హియాహరే-యా-రీత్

ఎం జి ఎం వారి భారీ పౌరాణిక చిత్రం 'బెన్‌హూర్' గత వారం న్యూయార్క్‌లో విడుదల అయింది. ఆ చిత్రం ప్రకటనలు చూచినవారు అది చాలా పెద్ద (31 రీళ్లు) చిత్రమనీ, 60 కోట్ల ఖర్చనీ, ప్రసిద్ధ దర్శకుడు విలియం వైలర్ తీశాడనీ చెప్పుకుంటున్నారు. హీరో పేరు చార్ల్‌టన్ హెస్టన్‌తోపాటు, బెన్‌హూర్ భార్య ఎస్తర్ వేషం వేసిన అమ్మాయి పేరు ఉచ్చరించడందగ్గర చిక్కు వస్తోంది. ఇంగ్లీషులో అచ్చువేసిన వర్ణక్రమం ఉన్నదున్నట్టు చదివితే హాయాహార రీత్ అవాలి. అసలది సులువుగా కుదరదు. కానీ ఇస్రేలీల దగ్గర వాకబుచేస్తే వాళ్లు చెప్పారు హాయా కాదు హియా అనీ; ఆమె పూర్తి పేరు హియాహరే-యా రీత్ అనీ; అంటే కొండ జంతువని అర్థమనీను.

ఎం జి ఎం. పబ్లిసిటీ పెద్దలు ఈ కాంచానం ఏమి పేరు పెట్టాలి అని కొందరు ఇది పలకడానికి లొంగదన్నారు. వెటి పేటే బాక్సాఫీస్ పేర్లు జీనా లోల్లోబ్రిజిడా, సోఫియాలోరన్, బ్రిగిట్ బార్డట్, అన్నా మగ్నానీ ఇలాన్నీ తేలికగా అన్నారు. కాని ఆ అమ్మాయి ఇదంతా విన్నాక "నా పేరు మార్చవద్దు నటన బాగుంటే అదే గుర్తుంటుంది లేదా పోతుంది పేరులో ఏముంది" అంది.

షేక్స్పియర్ సుకవకన్నా ఈమాటే అంటాడు పేరులో ఏముంది ఏ పేరిట పిలిచినా

ప్రపంచ సినీచిత్రచరిత్రలో ఇంత పెద్ద ఖర్చుతో (6 కోట్ల రూపాయల పైన) తీసిన చిత్రం ఇదే 14 మిలియన్ డాలర్లు 'టెన్ కమాండ్ మెంట్స్' కన్నా దీనిఖర్చు సుమారు 60 లక్షలు హెచ్చు ఉడేం, దాని కన్నా రెండునిముషాలు తక్కువ (మొత్తం 3 గంటల 37 నిముషా. గాన్‌విత్ దివిండ్ అన్నిటికన్నా ఎక్కువ - 3 గంటల 42 నిముషా.

బెన్‌హూర్‌లో మాట్లాడేపాత్రలు 400 ఉన్నాయి చిన్న వేషాలు 10 వేలు మూడు వందల సెట్లమీద ఈ చిత్రం తీశారు వాటిలో రథాల పోటీ తీసిన సెట్ 18 ఎకరాల మేరవేశారు. నిర్మాణానికి 365 రోజులూ, 0 లక్షల రూపాయలూ ఖర్చయ్యాయి.



స్పెయిల్యాలాయడ్‌లో 9 నిముషాల సీపు గుర్రాలు పరుగెత్తించడానికని సెట్ మీద మూగుపాలు పరిగెత్తించి పైరాగా పెట్టి పడ్డారు. చాలామంది సొమ్మసిల్లిపోయారు; నిర్మాత శామ్ జింబాలిస్ట్ పోయారు.

ఈ చిత్రంలో బెన్‌హూర్ పాత్రను టెన్ కమాండ్ మెంట్స్‌లో మోసెస్‌గా నటించిన చార్ల్‌టన్ హెస్టన్ నిర్వహించారు.

అతనికి శత్రువైన మిత్రుడు మెసాలాగా స్టీఫెన్ బాయిడ్ నటించాడు. మార్తా స్కాట్, కాతీ ఓడానెల్, హ్యూ గ్రిఫిత్, జాక్ హాకిన్స్ మొదలగువారు పాల్గొన్నారు.

స్క్రిప్టు వ్రాసినవారు కార్ల్ టన్‌బర్గ్, మెరుగులు దిద్దినవారు ఎస్. ఎన్. బెర్మన్, గోర్ విడాల్, క్రిస్ ఫర్ ఫ్రై, దర్శకుడు విలియం వైలర్. ★


బాపుండదు కాబోలు. మొదటిసారి 'స్టార్స్' అనేది చాలా గొప్పచిత్రం. మనసుకు ధైర్యాన్ని, ఆరోగ్యాన్ని, మానవతపట్ల విశ్వాసానికి ప్రేరణ కలిగించిన చిత్రం ఈ చిత్రం దర్శకుడిపేరు కొన్రాడ్ వూల్ఫ్.

ఛాయాగ్రహణ దర్శకుడు వెర్నెర్ ముప్ యూదు వనితగా శాషా రే పాట్. నాజీగా జర్మన్ ఫ్రాంక్రాక్స్, అతని మిత్రుడుగా ఎరిక్ కీన్ నటించారు.

* * *

ఉత్సవంలో చూపిన ఇతర చిత్రాలలో ఒకటి ఆండర్సన్ ఫెయిరీటేల్ కు మనోహరమైన చలనచిత్రానువాదం 'టిండర్ బాక్స్' మరొకటి 'డోంట్ ఫర్గెట్ ట్రైటాడేర' హాస్యప్రధానమైనది. నాలు గురిది గ్రామీణ వాతావరణంలో దుష్పరాజయం గమ్యంగా తీసిన డెవిల్ 'ఆఫ్ మ్యూలెన్‌బర్గ్' అనేది.

చిన్న త్రాలు ఫర్దా బెన్ డాల్, (పప్పెట్ బొమ్మలచిత్రం), పిట్ బెయర్, టిప్‌హాంటో పెస్ కథాంశాల చిత్రాలలో తీసిన మరో చిత్రం దక్కువి పిట్ట ఫనిాద కట్టి తీశారు. ★


కాల్గేట్‌తో దంతక్షయం
కాకుండా కాపాడుకోండి
రోజంతా
నోటినించి దుర్వాసన
రాకుండాకూడా చేసుకోండి!
ఎందు చేతననగా: ఒకసారి తోముకుంటేనే
కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 వంతుల
వరకు దంతక్షయము లేకుండా చేసి, దుర్వాసన
పోగొడుతుంది.
భోజనం చెయ్యగానే కాల్గేటును ఉపయోగించి బ్రష్‌తో పళ్ళు తోముకొన్నట్లయితే అనేకమందికి దంతక్షయం కావడం ఆగిపోతుందని, దంత వ్యాధుల చరిత్రలో ఇది అపూర్వ విషయమని, శాస్త్రీయ పరిశోధన వల్ల ఋజువైంది. అంతేకాదు. నోటినుంచి దుర్వాసన వచ్చేవారు దీనిని వాడినట్లయితే 10 మందిలో 7 మందికైనా వెంటనే గుణమిస్తుందనికూడా ఋజువైంది. ఒక్క కాల్గేట్ విషయంలోనే ఇవి ఋజువైనవి.
కాల్గేట్‌నుంచి నురనురమంటూ వచ్చేనురగ పళ్ళ సందుల్లోకి లోపలికంటా చొచ్చుకువెళ్ళి, అక్కడ కుళ్ళి పోయి ఉండే ఆహార పదార్థాల నలుసులను బయటికి గిలా వేస్తుంది. పళ్ళు చాలా చెడిపోడానికి, దుర్వాసన రావడానికి కారణం ఆ నలుసులే.
కాల్గేట్‌తో పళ్ళు తోముకోవడమంటే పిల్లలకు చాలా సరదా. ఎందుకంటే దానినుంచి వచ్చే చాలా సేపు ఉండే పిప్పరమెంటు వాసనంటే వారు చెవి కోసుకుంటారు.
మీకు పళ్ళపొడి అలవాటైతే, కాల్గేట్ పళ్ళపొడివల్లకూడా ఇన్ని లాభాలూ ఉన్నాయి ....ఒక డబ్బా కొన్ని నెలలు వస్తుంది!
COLGATE
TOOTH POWDER
కాల్గేట్‌తో నిత్యమూ పళ్ళు తోముకొంటే.
✓ దంతక్షయం కాదు
✓ దుర్వాసన ఉండదు
✓ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి
COLGATE
DENTAL CREAM
తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం....ప్రపంచంలో మరే
టూత్ పేస్టుకంటె కాల్గేట్‌నే హెచ్చుమంది కొంటారు.

వార్తావరణం

ఈ డిసెంబరు, జనవరి నెలలలో వచ్చే ఏడు పుంజీలవారాలకీ రెండు పుంజీల చిత్రాలు వస్తున్నాయి. ప్రకటన వారానికొకటి. వీటిలో అనువాద చిత్రాలు మూడు.

ఈనెల తొలివారం 'అలుమగలు' విడుదలఅయింది. డిసెంబరు 10 న 'హనుమాన్ పాతాళ విజయం' (తర్జుమా), 11 న 'భక్త అంబరీష,' 17 న స్త్రీశపథం (తర్జుమా), విడుదల అవుతున్నాయి. సంక్రాంతి పేరు చెప్పి జనవరి 1 న 'మహాలక్ష్మి మహిమ' (తర్జుమా), 7 న నమ్మినబంటు, 9 న శ్రీ వేంకటేశ్వరమాహాత్మ్యం, 12 న రేణుకా మాహాత్మ్యం, 14 న శాంతినివాసం వస్తాయి. జనవరి చివరగాని ఫిబ్రవరి తొలివారంలోగాని రాజమకుటం, నాగమోహిని అనే అనువాదచిత్రం విడుదలకావచ్చు.

ఫిబ్రవరినెలలో మరి మూడు చిత్రాలు కూడా రావచ్చునని తెలుస్తుంది

*　　*　　*

'మాయింటి మహాలక్ష్మి' నిర్మించిన యువబృందంలో ఒకరైన గంగాధరరావు హైదరాబాద్ మువీస్ అనే కంపెనీ నెలకొల్పి కొత్తచిత్రం ఆరంభించారు. పేరు: జల్సారాయుడు. నవంబరు 28 న హైదరాబాద్ శ్రీ సారథీ స్టూడియోలో డిస్ట్రిబ్యూటర్ బి. బి లల్లా కెమెరా స్విచ్ ఆన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పూర్ణా పిక్చర్స్ అధిపతి మంగరాజుగారి కుమారుడు కామరాజు క్లాప్ కొట్టారు. తొలి సన్నివేశంలో జగ్గయ్య నటించారు. ఈ చిత్రానికి మాటలు కొండేపూడి, పాటలు ఆరుద్ర వ్రాస్తున్నారు. సంగీతం వేణు జమున, జగ్గయ్య నాయకానాయకులు దర్శకుడు తాపీ చాణక్య.

*　　*　　*

రోనా ఫిలింస్ వారి తొలిచిత్రం నిర్మాణానికి డిసెంబర్ 8న పారమౌంట్ స్టుడియోలో ప్రారంభోత్సవం జరిగింది. గుంటూరు హరిహరమహల్ అధిపతి రాజా వాసిరెడ్డి భూపాల్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. హేమలత, లింగమూర్తి తొలి సన్నివేశంలో పాల్గొన్నారు. వారిద్దరూ ఇందులో భార్యాభర్తలు.

తరువాత వి. నాగయ్య యీ చిత్రం నిర్మాత, రచయితలను, నటులను, షేక్స్పియర్‌నూ పరిచయంచేసి పూలమాలలు వేశారు. చిత్రానికి 'తల్లి - బిడ్డ' అని నామకరణం చేసినట్లు చెప్పారు. దీనికి రచయిత యడవల్లి లక్ష్మీనారాయణ. దర్శకుడు శ్రీనివాసరావు. నాగయ్య, లింగమూర్తి,



రాజశ్రీ వారి 'శాంతినివాసం'లో సురభి బాలసరస్వతి, సూర్యకాంతం, రేలంగి.

హేమలత, ఆమెకన్న బిడ్డగా హరనాథ్, పెంపుడుబిడ్డగా బాలయ్య నటిస్తున్నారు ★

★ హరివంశం ★

(20-వ పేజీ తరువాయి)

దంతో మోదలాయి. దిశలు ప్రకాశవంతమైనాయి. అంతట గగనచరులైన ఆదిత్యులు ఆమోద కుసుమవర్షాలు కురిపారు. సర్వభువనాలూ సంప్రమోదసంకులాలై పోయినాయి.

వసుదేవుడు పుత్రుణ్ణి చూచుకున్నాడు. దేవకి చూచుకున్నది. వారికళ్లు విభ్రమం పొందాయి ఆ పుట్టిన బిడ్డను చూడగా, అర్ధరాత్రివేళ సూర్యుడు ఉదయించాడా అన్నట్లు వున్నాడు. అతడు శ్రీవత్స లాంఛనుడు. వినీలకేశుడు. నూత్నాంబుద తుల్యకాంతి చతుర్బాహువు. దివ్యప్రభావం అంతా మూర్తి దాల్చినట్లు వుంది ఆ మూర్తి. "ప్రభూ! ఈ రూపాన్ని ఉపసంహరించు. కంసునిచేతకు నేను పరమ భీతున్నయిపోయినాను. వాడు నా పుత్రులను ఇంతవరకు చంపుతూ వచ్చాడు.

నాయనా! ఈ రూపం ఉపసంహరించు" అని వసుదేవుడు దేవదేవుణ్ణి అర్థించాడు.

భగవంతుడు రూపాన్ని ఉపసంహరించాడు. "నందగోపునికి ఒక కూతురు పుట్టింది. ఇప్పుడు నన్ను అతనియింటికి తీసుకొనివెళ్ళి, యశోదపక్కలో వుంచి, ఆ బాలికను ఇక్కడకు తీసుకురా. ఇది శీఘ్రం జరిగిపోవాలి." అని భగవంతుడు తండ్రిని ఆజ్ఞాపించాడు.

నందగోపుడు మందనుండి మధురకు వచ్చి కొంతకాలమైంది. ఒకటి, యశోద మూలం; రెండు, రాజుకు పన్నులు కట్టవలసియుండుట - కారణములుగా ఆయన మందనుండి మధురకు వచ్చివున్నాడు. సపుత్ర స్త్రీకంగా వచ్చివున్నాడు. ఇప్పుడు భగవంతుడు ఇట్లా ఆజ్ఞాపించాడు. ఆ ఆజ్ఞ ఇచ్చిన భగవంతుడు ఇప్పుడు దేవకీదేవి తొడలపై, కల్పాంతతోయధిని వటపత్రంపై శయనించిన శిశువులాగా వున్నాడు. ఈ శిశువు పుట్టినట్లు తెలిస్తే కంసుడు ఎగ్గు చేస్తాడు. అది తాను సహించలేననుకున్నాడు వసుదేవుడు.

ఈ శిశు జనన సంగతి ఏ దాపీలన్నా చూచారా! వసుదేవుడు బయటికిపోయి చూచినాడు. ఎక్కడా సడిలేదు. చప్పుడు లేదు. కావలివారిదగ్గరనుంచి అంతా గాఢనిద్రలో మునిగిపోయి వున్నారు. వసుదేవుడు తిరిగి ప్రసూతి గృహంలోకి వచ్చి దేవకితో మాట్లాడినాడు. ఆ విడ శిశువును ఇవ్వలేక ఇవ్వలేక ఇచ్చింది. వసుదేవుడు నందగోపుని యింటికి ఆ పిల్లవానిని చేతులలో పొత్తిళ్ళ గుడ్డలలో పట్టుకొని బయలుదేరినాడు. దారి అంతా నిశ్శబ్దంగా వుంది. అసలు నగరమే నిశ్శబ్దంగా వుంది. ఏ ఒక్కరూ మేల్కొని వున్నట్లు లేదు. నందగోపుని యింటివద్దకూడా అంతా నిశ్శబ్దము. తలుపులు తీసి వున్నాయి. ఆయన సరాసరి లోపలకు వెళ్ళినాడు. ఇంటిలో అంతా విష్ణు మాయా విమూఢులై జోగి నిద్రపోతున్నారు. యశోద నిద్రపోతున్నది. ఆమెకు తాను ఆ ఆడకూతురును ప్రసవించినట్లే తెలిసినట్లు లేదు. ఆ యింటిలో యెవరికి తెలిసినట్లు లేదు. వసుదేవుడు ఆ పిల్లవానిని, ఆ ఆడశిశువుస్థానంలో వుంచాడు. ఆ ఆడశిశువును చేతుల్లోకి తీసుకున్నాడు. మగిడి తన మందిరానకు వచ్చి, ఆ శిశువును దేవకి చేతులకు ఇచ్చాడు. తర్వాత ఆ తల్లియూ, ఆ తండ్రియూ ఒకరిముఖం ఒకరు చూచుకొనలేకపోయినారు. వసుదేవుడు కంసుని మందిరాలకు బయలుదేరి వెళ్ళినాడు.

శివశివ పేమునన్ విదుయసీధువు త్రాగిన యట్టివాడవై
శవమగు యోచనా పథము చెందని డెందమునందు ఉండెదన్
తవిలి యదూద్వహున్ హృదయ తామరసంబున యందు నిల్పుకొ
నవు అనువున్ రచించి కరుణన్ తిలకించిన వాడురా, శివా!

ఇది అవతార పర్వము.

'కుక్కల సేన'

కాన్పూర్ లో ఇటీవల చాలా హంగామా చేస్తున్న మాయాహంతకుని పట్టు కనిపెట్టి పట్టుకొడానికి పోలీసు శాఖవారు 'కుక్కల సేనను' పంపుతున్నారు. ఈ హంతకుడు యిప్పటికి పదకొండు మందిని ఎదుర్కొని ఆరుగురిని చంపివేశాడు.

చల్లగాలికోసం ఆరుబైట పడుకున్న వారిని రాత్రిపూట ఈ నరహంతకుడు చెవర కణతలమీద బలంగా కొట్టి గుట్టుగా పీక నులిమేస్తున్నాడు. దీంతో కాన్పూర్ కు వీడు 'గుండెదిగులూ, ప్రాణతల్లడం' గా మారి ప్రజలు ఏమారిపోకుండా ఉన్నారు.

కాన్పూరు పోలీసులు మాత్రం నిఘాపట్టి ...గా వీడికోసం వెతుకుతున్నారు.

'ధరసింహాసనమై—'

అందరూ పేరోలగం నిండి ఉన్నారు. పైన భగవంతుడూ ప్రేక్షకుడే. జరుగుతున్న కోరువానకూడా సాక్షి. ఇంకొంగట్టి బుజాపు పోలీసులూ ఉన్నారు.

ఒక వ్యక్తి ధరసింహాసనమై, సభంబు గొడుగుకాగా, 'ఆసియా సామ్రాజ్య రమాపతి పట్టాభిషేకం' జరుపుకున్నాడు. ఇప్పటికి మహారాజు క్రింద 66 దేశాలు, కొద్దిఖండాలు ఉన్నాయట. 1966 క్రిస్టమస్ నాటికి 'సర్వ ప్రపంచ సార్వభౌముడౌ' (జగన్నాథుడు!) కాగలడట!

ఇంతకూ పేరోలగం లండన్ లోని ట్రఫాల్గర్ స్క్వేర్. సభాసదులు పావురాలు, ...తులూ. ఆమహానుభావుడు న్యూయార్కుకు చెందిన బిషప్ హోమర్ టామ్లిన్ సన్.

జలగండం

డాల్టన్ గంజ్ లో ఒక పాలవర్తకుడు పాలలో 52.9% నీరు కలిపి విక్రయిస్తున్నందున స్థానిక మేజిస్ట్రేటు మూడు నెలలు కఠిన శిక్ష విధించారు. ఆ సందర్భంలో మేజిస్ట్రేటు ఇలా అన్నారు.

"పాలలో ఇంత నీరుకలిపి విక్రయించే వాడు సాటివారికి గొప్పశత్రువు. ఇటువంటి సంఘ విద్రోహకర చర్యలవల్ల ప్రజలెంత బాధపడుతున్నా ఈ కేసులు న్యాయస్థానానికి సామాన్యంగారావు. కనుక శిక్ష కఠినంగానే విధించాలి." ★

మిత్రత్రయం

(10 వ పేజీ తరువాయి)

గదిలో నిశ్శబ్దం అట్టహాసం చేస్తోంది....

ఉన్నట్లుండి మళ్ళీ మేడమెట్లమీద చప్పుడయింది...గుండెలు నిలిచిపోయేటంత పరిమళంతో క్షణంలో గది నిండిపోయింది. అందరూ తలెత్తి చూశారు. కలగాదని నిశ్చయించుకొని "గుడీవినింగ్! రండి" అని ముగ్గురూ ఆహ్వానించారు ఏకకంఠంతో.

శ్రీమాన్ పురందరి తేలుకుట్టినట్లుగా ఎగిరిపడ్డాడు.

"ఎవరీవిడ?" గర్జించాడు పురందర్ భ్రమనుండి తేరుకొన్న తరువాత.

"నా 'హైహీల్డుయూనస్'" అన్నాడు సత్యం.

"నా కప్పురగంధి" అన్నాడు శివం.

"నా కలకంఠకంఠి" అన్నాడు సుందరం.

పురంధర్ గారికి తల తిరిగిపోయింది. "అవునండీ! మరెందుకొచ్చారు?" అన్నాడు శ్రీమాన్ పురందరి ప్రతిధ్వనిస్తున్నట్లుగా.

"బుద్ధి చెప్పడానికి" అందామూడుపేర్ల యువతి.

మిత్రత్రయం తాలూకు గుండెలు నిలిచినంత పనిచేశాయి.


"క్షమించండి" అన్నాడు మళ్ళీ పురందర్.

"ఎస్! కానీ యికమీదనైనా వత్తి వేషాలుమానమనండి" నిష్క్రమించిందావిడ.

"నేను లేకుంటే మా గతేమయ్యేది" అన్నట్లు గంభీరమైంది శ్రీమాన్ పురందర్ గారి వదనారవిందం.

"మేము అంటే మిత్రత్రయ నామప్రసిద్ధులైన సత్యం, శివం. సుందరములం, జీవితాంతం అవివాహితులుగావుంటూ స్త్రీలజాలంలో పడకుండా మా జీవితాలను దేశసేవకు, అంకితం చేస్తాం!" మిత్రత్రయం మళ్ళీ ఒకసారి ప్రతిజ్ఞ చేశారు. ★

ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 9



ఆధారాలు


అడ్డం

3. కంచులో చేసినట్టు కనిపిస్తుందిగాని, ఎటు తిప్పినా తోడు కుక్కే.
5. చెవులి ఇంటిముందు పేడనీళ్లు చల్లటం.
7. కృష్ణుడు రాధతో టక్కరి మాటలాడిన ఉద్యానవనం.
8. పదరు వృత్తిరం చూస్తూ శోకం వేయవచ్చు.
9. రుచి రంగు వాసనల్లో పాతబడి?
10. ఎటుతిప్పి కొట్టినా ఎగిరడి
12. తికమక లైన చిలుక.
14. ఎటుతిప్పినా కసాయివాడే.
16 సాకేతపతి కిరీటంలో పువ్వు
18 రెండుగోడలు కలిసేచోట నక్షత్రం మెరుస్తుంది.
19. మడతపడి చెల్లాచెదరైంది.
20. పద్యలక్షణం ఒక సంఖ్యమీద ఆధారపడి ఉంది.
21. అంగుచేత ఎటుచూసినా ఒకటే.
23. వినయము. ఉండడంలో మంచిది.

నిలువు

1. పంకజం ఎంత అందమైనదైనా చుట్టూ ఇదే ఉంటుంది
2. దళైలామాలో సుందరి
3. జాగ్రత్త! ఎటుచూసినా కాళ్లలో గుచ్చుకోగలదు.
4. కోటచుట్టూ ఎటుచూసినా ఉంటుంది
5. పద్యాలు రాసేవాళ్లు ముక్కా పుచ్చుకోవటం.
6. ఇళ్ళలో ఉండి అద్దె చెల్లించని పక్షి
11. చలికాలంలో ఎప్పటివలె బయటకు వచ్చేది.
13. చిన్నదిగాని పులి
14 అటైనా ఇటైనా కళ్ళకు కలిగేది
15 పోకడ కనిపించనందున ప్రయత్నం తప్పదు.
16 శాంతినికేతనములో ఉన్న కవి
17. గిన్నెలు పంకిలము కాగా కడుగవలసినది.
22. మాట
23. మొనటుగా ఉంటే దెబ్బ

8-వ నుడిగట్టుకు జవాబులు



చదరంగం

14 వ సమస్యకు పరిష్కారం

1. రా—ఏ 4, రా—మ 4;
2. ఏ × బ.

చప్పున చెప్పుకోండి

43-వ పేజీలో ప్రశ్నలకు

జవాబులు

1. కుమ్మరి మొల్ల. 2. అంగదుడు 3. శంకరాచార్యుని జన్మస్థలం. 4. శ్రీకాకుళం. 5. ఎక్సరే యంత్రం కనుగొన్నాడు.

అమ్మ బొమ్మ

(43-వ పేజీ తరువాయి)

అదే తన తల్లి తుదికోర్కె అని చెప్పింది.

తల్లి అంటే తన కూతురికున్న అభిమానాన్ని చూసి తండ్రి కళ్ళల్లో నీళ్ళు నిండాయి. వాత్సల్యంతో ప్రేమతో కూతుర్ని కౌగలించుకుని 'నా బంగారుతల్లే' అని తల నిమిరాడు.

అద్దం సంగతి మాత్రం చెప్పలేదు.

మరి కొన్నాళ్ళ తరువాత అసలు సంగతి తెలియగానే ఆ అమ్మాయి ఇదివరకెన్నడూ నవ్వనంత అందంగా తృప్తిగా నవ్వి, 'మా అమ్మ ఎప్పుడూ నాతోనేవుంది. కానీ అలాగ రోజూ అద్దంలో ఆ ముఖం చూడకుండా వున్నట్లయితే ఆవిడకి నేనంటే ఎంత ప్రేమో మరిచిపోయి వుండేదాన్నేమో' అంది. ★

(జపనీస్ కథ ఆధారంగా)

తండ్రి కొడుకుతో: ఏరా బాబీ ఎందుకేడుస్తావ్. కానీ పారేసుకుంటే మళ్లీ యింకో కానీ యిచ్చానుగా—

కొడుకు: (ఏడుపు మాని) 'అది పోకుండా ఉంటే మొత్తం రెండుకాన్లు అయ్యేవి గదా అని.'

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.



ప్రణయలీల

—చిత్రం : శంకర్.

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.